ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-5-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 100 పేజీలు: 16 వెల: 6.50

ఉక్రెయిన్‌తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధం: పుతిన్ 5లో

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: ట్రంప్

# పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం




ఆదివారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న త్రివిధ దళాధిల డిజిఎంఒలు ఎకె భార్తి,రాజీవ్‌ఘయ్, ప్రమోద్

## దాయాది ప్రాధేయపడిందనే కాల్పుల విరమణకు అంగీకరించాం

### పహల్గాం ఘటనకు ప్రతీకారంగానే ఆపరేషన్ సిందూర్

### 9 ఉగ్ర స్థావరాలు ధ్వంసం చేశాం

### సీజ్‌ఫైర్ తర్వాత జరిగిన దాడులపై పాక్ డిజిఎంఒ వివరణ అడిగాం

### 40 మంది పాక్ జవాన్లు మృతి, ఐదుగురు భారత్ సైనికుల ప్రాణత్యాగం

### మీడియాతో మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ ఘయ్

**న్యూఢిల్లీ, మే 11:** ఉగ్రవాదం అంతంకోసమే ఆపరేషన్ సింధూర్‌చేపట్టామని త్రివిధ దళాల డైరెక్టర్ జనరల్స్ స్పష్టంచేసారు. సరిహద్దుల్లో కాల్పులకు తెగబడుతున్న పాక్‌సైన్యాన్ని కట్టడి చేసేందుకు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించామని, పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది అమాయక పౌరులను చంపేసారని, దేశం మొత్తం ఆ కుటుంబాల శోకంచూసిందని మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్‌జనరల్ రాజీవ్‌ఘాయ్ చెప్పారు. కేవలం ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతోనే మొత్తం 21 స్థావరాలను గుర్తించామని, ఏకకాలంలో 9 స్థావరాలను ధ్వంసంచేసామన్నారు. వైమానిక దాడులో ప్రత్యేకంగా భారత వైమానిక దళంలోని ఎయిర్‌లైన్స్ ఐసి 814 హైజాకర్లు, పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు హతమయ్యారని ఎయిర్ డిజి భార్తి చెప్పారు. వీరిలోయూసుఫ్ అజహర్, అబ్దుల్‌మాలిక్ రవూఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులున్నట్లు ఆర్మీ డిజిఎంఒ రాజీవ్‌ఘాయ్ చెప్పారు. ముందుగా సరి హద్దుకు సమీపంలో ఉన్న మురిద్కేలోని నాలుగు టార్గెట్లను ధ్వంసంచేసామన్నారు. దాడికి ముందే శిక్షణా కేంద్రాలను ఖాళీచేసారని, మురిద్కే కేంద్రంలో అజ్మల్‌కసబ్, డేవిడ్ హెడ్లీ వంటి వారికి శిక్షణ ఇచ్చారని, మొత్తం తొమ్మిది ఉగ్రశిబిరాలపై జరిపిన దాడుల్లో 100 మందివరకూ ఉగ్రవాదులు హతమయ్యారని, మా వాయుసేన దాడుల్లో నిర్దిష్టమైన వ్యవధిలో కేవలం 25నిమిషాల్లోనే లక్ష్యాలను పూర్తిచేసామని డైరెక్టర్ జనరల్ ఎయిర్ ఫోర్స్ ఆపరేషన్స్ ఎకె భార్తి తెలిపారు. భారత్ వైమానికి దాడులుచేసిన తర్వాతనే పాకిస్తాన్ పివోకే వద్దకాల్పులకు తెగబడిందని, ముందు ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులుచేస్తే పాకిస్తాన్ గీత దాటి వచ్చి కాల్పులకు తెగబడిందని ఇకపై ఉపేక్షించ కూడదని పాకిస్తాన్ కీలక స్థావరాలను ఎంపిక చేసామన్నారు. లాహోర్‌నుంచి డ్రోన్, యుఎవిలతో భారత ఎయిర్బస్‌లను, ఆర్మీ >>2



## బుల్లెట్‌కు జవాబు క్షిపణి ప్రయోగమే

### భారత్‌కు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు..

### ఆపరేషన్ సిందూర్ ఇంకా ఉంది: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 11:** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. కాశ్మీర్‌పరంగా తమ వైఖరిని మార్చుకునేదిలేదని ఆయన వెల్లడించారు. పివోకేను మాకు అప్పగించడం తప్ప పాక్‌కు వేరే మార్గం లేదనిఅన్నారు. ఆపరేషన్ సిందూర్‌ఇంకా ముగియ లేదని, పాక్ కాల్పులు జరిపితే భారత్ దాడులు చేస్తుందన్నారు. పాక్ ఒక్క తూటా పేలిస్తే మీరు క్షిపణితో దాడిచేయండి అంటూ త్రివిధ దళాలకు మోడీ స్వేఛ్ఛ ఇచ్చారు.సోమవారం పాకిస్తాన్‌తో చర్చలవేళ భారత్ వైఖరి ఏమిటో ప్రధానిమోడీ ఒక్కరోజు ముందుగానే ప్రపంచానికి తేల్చిచెప్పారు. పివోకే పరంగా అవసరమైతే తాను మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో మోడీ వ్యాఖ్యలు ప్రాధా న్యత సంతరించుకున్నాయి. అసలు పివోకేపరంగా తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదని, దానిని పాకిస్తాన్ మాకు అప్పగించడం మినహా మరో మార్గంలేదన్నారు. మోడీ వ్యాఖ్య లను బట్టిచూస్తే ట్రంప్ మధ్యవర్తిత్వం >>2

నేడు భారత్, పాక్ డిజిఎంఒల హాట్‌లైన్ చర్చలు 2లో


## సరిహద్దుల్లో సద్దుమణిగిన కాల్పులు

### అయినా కేంద్రం రెడ్ అలర్ట్

**శ్రీనగర్; మే 11 :** ముందురోజు రాత్రి వరకూ కాల్పుల మోత మోగిన సరిహద్దు ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంతత కొనసాగుతోంది. రాత్రి డ్రోన్లు, పేలుళ్లు, సైరన్ల మోతతో దద్దరిల్లిన జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో బ్లాక్ అవుట్ ఎత్తివేశారు. జమ్మూ నగరంలోనూ పరిస్థితి సాధారణంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి తర్వాత పాక్ నుంచి డ్రోన్లు, కాల్పులు, బాంబు దాడులు నమోదు కాలేదు. అఖ్నూర్, రాజౌరి, పూంచ్ జిల్లాల్లోనూ పరిస్థితి సాధారణంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి తర్వాత డ్రోన్లు, కాల్పులు, బాంబు దాడులు జరగలేదు. జనజీవనం రోజువారీ కార్యకలాపాల్లో నిమగ్న మైంది. నియంత్రణ రేఖ, వాస్తవాధీన రేఖ వెంబడి కూడా ప్రస్తుతం ఎలాంటి కాల్పులు జరగడంలేదు. భద్రతా బలగాలు మాత్రం పూర్తి స్థాయి అప్రమత్తతో ఉన్నాయి. సున్నిత ప్రాంతాల్లో పహారాను పటిష్టం చేశాయి. అనుమానం వచ్చిన వ్యక్తులను, వాహనాలను తనిఖీ చేస్తున్నాయి. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న పంజాబ్‌లోని పఠాన్‌కోట్, ఫిరోజ్‌పూర్, అమృత్‌సర్‌లోనూ పరిస్థితి సాధారణంగానే ఉన్నట్లు తెలుస్తోంది.
అర్ధరాత్రి తర్వాత నుంచి డ్రోన్లు, కాల్పులు, బాంబు దాడులు జరగలేదు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది. కాల్పుల విరమణకు అంగీరించిన పాక్ గంటల్లోనే డ్రోన్లు పంపడం వల్ల రాత్రి అమృత్‌సర్‌లో బ్లాక్‌అవుట్ అమలు చేశారు. ఆ బ్లాక్ అవుట్‌ను ఉదయం ఎత్తివేశారు.

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

### • వచ్చే జనవరి 1న ప్రారంభం • 2028 కల్లా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఇ పార్కులు • దేశంలో క్వాంటం విప్లవానికి నాయకత్వం వహిస్తానన్న సిఎం చంద్రబాబు



**విజయవాడ.మే11,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ నగరంగా అమరావతిని తీర్చిదిద్దే క్రమంలో పెట్టుబడులుకు అవకాశం కల్పిస్తున్నామని సిఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. ఐటి, ఎఐతో పాటు ఆధునీక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అమరావతికి రూ.వేల కోట్లులో పెట్టు బడులు వస్తున్నాయన్నారు. మనం తీసుకుంటున్న కీలక నిర్ణయాల్లో క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్ర ప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సంబంధిత అధికారులతో ఆయన వర్చు వల్‌గా పలు అంశాలు మాట్లాడారు.వివిధ అంశా లపై వారికి మార్గదర్శనం చేసారు.అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానున్నదని వివరిం చారు.. దేశంలోనే తొలిసారి ఐబిఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన క్వాంటం సిస్టం2ని అమరావతిలో నెలకొల్పనున్నట్లు తెలిపారు.
ఇటీవలే ఈ అంశంపై కీలక ఒప్పందం చేసుకున్నా మన్నారు.గత శతాబ్దం 90దశకలలో దేశంలో ఐటి విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని, ఇప్పుడు దేశంలో క్వాంటమ్ విప్లవానికికూడా నాయ కత్వం వహిస్తుందని అన్నారు. ఐబిఎం, టిసిఎస్, ఎల్ అండ్ టితో జరిగినఒప్పందం ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకం అని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటమ్ కంప్యూ టింగ్ భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు పునాది అవుతుందని చెప్పారు. సాంకేతికరంగంలో ఆర్టిఫి షియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవడం ముఖ్యమని సిఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలను కున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిది ద్దాలని ఐబిఎం, టిసిఎస్ సంస్థల ప్రతినిధులకు మనం సూచించామన్నారు. అందుకు వారు అంగీ కరించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చన్నారు. ఇప్పటికే ఎల్ అండ్ టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.
ఒక కమిటీ నిర్మాణం పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారిస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేస్తామన్నారు. భారతదేశంలో ఐబిఎం క్వాంటం సిస్టం 2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు కానుం దని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిసిఎస్‌తో కలిసి పని చేయడం వల్ల క్వాంటం >>2



## ఎపి నుంచి అబుదాబికి విమాన సర్వీసులు

**విజయవాడ మే11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు గుడ్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ నుంచి అబుదాబి, బెంగుళూరు, భువనేశ్వర్ ప్రాంతాలకు కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. విమానయాన సర్వీసుల విస్తరణతో రాష్ట్రమంతటా కనెక్టివిటీని పెంచేందుకు కొత్త విమానాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం- అబు దాబి మధ్య జూన్ 13 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని మంత్రి వెల్లడించారు. ఈ విమాన సర్వీసులు వారానికి నాలుగు రోజుల పాటు నడుస్తాయని పేర్కొన్నారు. >>2



ఆదివారం వీరజవాన్ పార్థివ కాయానికి నివాళులర్పిస్తున్న డి.సిఎం పవన్, మంత్రులు లోకేష్ తదితరులు

## వీర జవాన్ కుటుంబానికి అండగా ప్రభుత్వం

### రూ.50 లక్షలు, 5 ఎకరాల స్థలం, ఓ ప్రభుత్వ ఉద్యోగం

### తల్లిదండ్రులను హత్తుకొని ఓదార్చిన పవన్

### పార్థివ దేహాన్ని మోసిన లోకేష్

### అమరజవాన్‌కు ఘనంగా నివాళులర్పించిన నేతలు

**శ్రీసత్యసాయి జిల్లా, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి:** వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండదండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు భరోసా ఇచ్చారు. ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం కల్లితండాలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో అసువులు బాసిన అమర జవాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో వారితో పాటు హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎంపి బి.కె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు, పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్.రాజు, జె.సి.అస్మిత్ రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, అనంతపురం ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్‌పి వి.రత్న, కళాకారులు మంగ్లి తదితరులు అమర జవాన్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. కాగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ 100 వాహనాల్లో తరలివచ్చి ఘనంగా నివాళులర్పిం చారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని వారుపేర్కొన్నారు. చిన్నప్పటి నుండే సైని >>2

## శ్రీలంకలో ఘోర ప్రమాదం

## బస్సు లోయలో పడి 21 మంది దుర్మరణం

### 30 మందికి పైగా తీవ్ర గాయాలు



**కొలంబో, మే 11:** శ్రీలంకలో పెనువిషాదం చోటుచేసుకుంది. కోట్మాలేలోని కరండీ ఎల్లా ప్రాంతంనుంచి 78 మందిప్రయాణీకులతో వెళు తున్న బస్సు లోయలో పడిపోయింది. ఈ రోడ్డు ప్రమాతంలో 21 మంది ప్రయాణీకులు మరణించగా 30 మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు రక్షణ బృందాలు ఆప్రాంతానికిచేరుకుని గాయపడిన క్షతగాత్రులను అత్యవసరచికిత్స నిమిత్తం ఆసు పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలిం చారు. మరోవైపు పరిమితికి మించి ప్రయాణీ కులతో వెళ్లడంవల్లనే ప్రమాదంచోటుచేసుకుం దని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ప్రమాదంజరిగే సమయంలో బస్సులో >>2

## పలు నామినేటెడ్ పోస్టుల భర్తీ



ఆలపాటి సురేష్



గన్ని వీరాంజనేయులు



రాయపాటి శైలజ

### ప్రెస్ అకాడెమీ ఛైర్మన్‌గా ఆలపాటి సురేష్

### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా రాయపాటి శైలజ

### ఆప్కాబ్ ఛైర్మన్‌గా గన్ని వీరాంజనేయులు

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఆలపాటి సురేశ్ (అమరావతి జెఎసి)ని నియమించింది. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా రాయపాటి శైలజ (అమరావతి జెఎసి)ని ఎంపిక చేసింది..రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కొనసాగుతోంది. ఇప్పటికే పలు స్థానాలను భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం ఇవాళ తాజాగా మరికొన్ని పదవులను భర్తీ చేసింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు (టిడిపి) నియ మితులయ్యారు. దీంతో పాటు పలు డిసిసిబి ఛైర్మన్ లను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు జిల్లా డిసిసిబి (డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్) ఛైర్మన్‌గానూ ఆయన బాధ్యతలు నిర్వర్తించ నున్నారు. ఈ క్రమంలోనే మరికొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. ఎపి ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఆలపాటి సురేశ్ (అమరావతి జెఎసి)ని నియమించింది. ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా రాయపాటి శైలజ (అమరావతి జేఏసీ)ని ఎంపిక చేసింది.
తాజాగా భర్తీ చేసిన నామినేటెడ్ ఛైర్మన్‌ల పోస్టులు ఇవే ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు డా. జెడ్. శివప్రసాద్ (నెల్లూరు సిటీ) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ఎస్. రాజశేఖర్ (కుప్పం) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ సుగుణమ్మ (తిరుపతి) (టిడిపి), ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వాణి వెంకట శివ ప్రసాద్ పెన్నుబోయిన (ఏలూరు) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ ఎన్‌ఆర్టీ సొసైటీ రవి వేమూరు (తెనాలి) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మలేపాటి సుబ్బానాయుడు (కావలి) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కె.ఎస్.జవహర్ (కొవ్వూరు)(టిడిపి), ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు వెంకట శివుడు యాదవ్ (గుంతకల్)(టిడిపి), ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల బోర్డు వలవల బాబ్జీ (తాడేపల్లిగూడెం) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ బురుగుపల్లి శేషారావు (నిడదవోలు) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ పీతల సుజాత (భీమవరం) (టిడిపి), తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ దివాకర్ రెడ్డి (తిరుపతి) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ >>2

## సిబిఐ వలలో ఆదాయపన్ను శాఖ కమిషనర్

### నిందితుడు మాజీ ఎమ్మెల్యే కుమారుడు

### రూ.70 లక్షలు లంచం కేసులో మొత్తం ఐదుగురి అరెస్ట్

### సోదాల్లో మరో రూ.69 లక్షలు స్వాధీనం

**విజయవాడ,మే 11,ప్రభాతవార్త ప్రతినిధి:** సిబిఐ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఆదాయపన్ను శాఖాధికారి లంచం కేసులో ఏకంగా ఆదాయపన్ను శాఖ కమీషనర్ అరెస్ట్ అయ్యారు. ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా వ్యవహరించేందుకు రూ.70లక్షల లంచం తీసుకున్న కేసులో హైదరాబాద్ ఆదాయపన్ను శాఖ కమీషనర్ (మినహాయింపుల విభాగం), మాజీ ఎంఎల్ఎ రాములు నాయక్ కుమారుడు జీవన్‌లాల్ లావుద్యాతో పాటు శ్రీకాకుళానికి చెందిన సాయిరాం పాలిశెట్టి,విశాఖకు చెందిన నట్ట వీరనాగా శ్రీరాం గోపాల్,ముంబయి షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్ డిజిఎం (టాక్సే షన్) విరాల్ కాంతిలాల్ మెహతా, ముంబయి చెంబూరుకు చెందిన సాజిదా మజహర్ హుస్సేన్‌షా కటకటాల పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే...జీవన్‌లాల్ లావుణ్యా హైదరాబాద్ ఆదాయపన్ను శాఖ కమీషనర్‌గానే కాకుండా హైదరాబాద్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ కార్యాలయంలో అప్పీల్స్ యూనిట్-7, 8లకు కమిషనర్‌గానూ పనిచేస్తున్నారు. ప్రైవేటు సంస్థలకు సంబంధించిన అప్పీళ్లు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో వారికి అనుకూలంగా వ్యవహరించేందుకు >>2

12-5pg2exHMNWJQE.qxd:12-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1



# అమరావతిలో క్వాంటం వ్యాలీ

>> అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబిఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని ఇది ఒక కీలక ఘట్టమని టిసిఎస్ సిటిఒ డాక్టర్ హారిక్ విన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టిసిఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టిసిఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఇవి బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబిఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం. సూక్ష్మ,మధ్య తరగతి పరిశ్రమలను మన ప్రోత్సహిస్తున్నారు.మరో 14 ఎఫ్ఎఫ్‌సీ (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్)లు, 25 కొత్త ఎంఎస్ఎంఈ పార్కులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసామన్నారు. మొత్తం 546 ఎకరాల్లో ఏర్పాటు చేసే 14 ఎఫ్ఎఫ్‌సిలకు రూ.359 కోట్లు వ్యయం కానుంది. అలాగే 1,455 ఎకరాల్లో ఏర్పాటు చేసే 25 కొత్త ఎంఎస్ఎంఇ పార్కులకు రూ.559 కోట్లు ఖర్చు అవుతుంది. మొత్తం 40 నియోజకవర్గాల్లో మొదటి దశలో ఎంఎస్ఎంఇ పార్కులు అభివృద్ధి చేయాలనేది టార్గెట్. ఇటీవలే ఒకే రోజు రూ.49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేసుకున్నా వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అలాగే, రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ఈ రోజు ప్రారంభించారు.మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. వరల్డ్ క్లాస్ క్యాపిటల్ : బ్లూ అండ్ గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుంది. 30 శాతం ప్రాంతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. నవ నగరాలను రాజధానిలో భాగంగా ఉంటాయి. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోడీ పలు సూచనలు చేశారు. వాటిని అమలుచేస్తాం.

ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, భవిష్యత్ నగరంగా అమరావతి ఉంటుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుతో అన్ని ప్రపంచ దేశాలకు కనెక్టివిటీ పెంచుతాం.ప్రపంచ స్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా ఉండబోతోంది.మోడీ సూచించిన జపాన్ మియావాకీ తరహా పచ్చదనం పెంచే విధానాన్ని అమలు చేస్తాం.అన్నీ వయాడక్ట్ పద్దతిలో అందిస్తాం. గ్రీన్ ఎనర్జీతో పర్యావరణ అనుకూలంగా రాజధానిఇన్ లాండ్ వాటర్ వేస్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తీసుకువస్తాం. బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చ వికేంద్రీకరణ మన సిద్ధాంతం. రాజధాని మాత్రమే కాదు26 జిల్లాల్లో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతాం. 2014-19 మధ్య కేంద్ర ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. కేంద్ర సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు.ఈ వేసవిలో మంచినీటి ఎద్దతి సమస్య తలెత్తదన్నారు.

# పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

>> శిబిరాలను పాక్ టార్గెట్‌చేసిందని డిజిఎఓ భార్తి తెలిపారు. అయితే గైడెడ్ మిసైల్స్‌తో ఉగ్రవాదుల శిబిరాలన్నీ ధ్వంసంచేసామన్నారు. లాహోర్‌లోని పాక్ వైమానిక రక్షణ వ్యవస్థను మొత్తం నాశనంచేసామని భార్తి తెలిపారు. అదేవిధంగా మన నావల్‌బేస్, వైమానికబేస్‌లపై ఫోకస్ పెట్టడంతో తక్షణమే స్పందించి దాడులుచేయడంతోపాక్ వెనుకంజవేసిందని డైరెక్టర్‌జనరల్ నావల్ ఆపరేషన్స్ ఎఎన్‌ప్రమోద్ తెలిపారు. లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసంచేసామని, దాడులుచేసేందుకు పాకిస్థాన్ తన పౌరవిమానాలను కవచంగా వాడుకుని దాడులకు తెగబడిందని చెప్పారు. భారత్ తన దాడులను ముమ్మరంచేసిన వేళ ముందుగా పాక్ డిజిఎంఒ కాల్పుల విరమణకు ప్రతిపాదించారని, శనివారం మధ్యాహ్నం 3.15 గంటలకు పాక్ డిజిఎంఒ మాకు ఫోన్ చేసారనిచెప్పారు. కాల్పుల విరమణకు అంగీకరించాలని పాక్‌ప్రాధేయపడిందని అందుకే విరమణకు అంగీకరించామని, అయితే మేం అంగీకరించినా ఆ తర్వాత మూడు గంటలకే సరిహద్దుల్లో పాక్ కాల్పులకు తెగబడిందని రాజీవ్‌ఘాయ్ తెలిపారు. శ్రీనగర్‌నుంచి నాలియా వరకూ పాకిస్తాన్ మానవరహిత డ్రోన్లతో దాడులుచేసిందని, వెంటనే పాక్ డిజిఎంఒను వివరణ కోరామని ఆయన తెలిపారు. మరోసారి ఇలా జరిగిందంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టంచేసామన్నారు. మా దాడుల్లో పాక్ యుద్ధవిమానాలను అధికసంఖ్యలోనే కూల్చివేసామని, అయితే మావద్ద స్పష్టమైన సమాచారం ఉన్నప్పటికీ ఇపుడు చెప్పలేమని నావల్ డిజి ప్రమోద్ చెప్పారు. పాకిస్తాన్‌చేసిన ప్రతిపాదనలతోనే మేం చర్చలకు అంగీకరించామని, సోమవారం డిజిఎంఒల స్థాయిలో హాటల్‌లైన్‌లోనే చర్చలు జరుగుతాయని ముగ్గురు డిజిలు వెల్లడించారు. మొత్తం తాము దాడులు ప్రారంభించిన తర్వాత ఏడవ తేదీ నుంచి పదవ తేదీలోపు 40మందికిపైగా పాక్ జవాన్లు చనిపోయారని 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారని నావల్ డిజి ప్రమోద్ వెల్లడించారు. పాకిస్తాన్ మన నావల్, ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకుంటున్నదన్న సమాచారంతో కరాచి పోర్టుపై దాడికి సిద్ధం అయ్యామని ఈలోపే పాక్ డిజిఎంఒనుంచి ప్రతిపాదన వచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌ప్రారంభించిన తర్వాత దేశసేవలో మన ఐదుగురు సైనికులు ప్రాణత్యాగం చేసారన్నారు. డ్రోన్లు, మానవరహిత వాహికలతో పాక్ దాడులకు పాల్పడిందని, వాటన్నింటినీ మన రక్షణ వ్యవస్థలు నేలకూల్చాయన్నారు. కేవలం ఉగ్రస్థావరాలను మాత్రమే మనం లక్ష్యంగా దాడులుచేస్తే పాకిస్థాన్ మాత్రం సామాన్య పౌరులు, ప్రార్థనామందిరాలు, విద్యాసంస్థలపైనా దాడులుచేసిందని ప్రపంచం మొత్తం ఈ దాడులనుచూసిందన్నారు. ఉగ్రశిబిరాలను ధ్వంసంచేసిన తర్వాత ఆ విడియోలు కూడా విడుదలచేసామని ముగ్గురు డిజిలు స్పష్టంచేసారు. మళ్లీ కాల్పుల విరమణ ఉల్లంఘించిన పక్షంలో ప్రతిఘటించే కఠిన కార్యాచరణ అమలుకు తమకు పూర్తి స్వేచ్ఛ ఉందని వారుస్పష్టంచేసారు. మళ్లీ కాల్పులకు తెగబడితే పాకిస్తాన్ అంతుచూస్తామని వారు హెచ్చరించారు. భారత సైనికుల త్యాగాలు వృధాకానీయబోమని వారన్నారు. ఆదివారం రాత్రిపరిస్థితిని కూడా నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. సరిహద్దు రాష్ట్రాలు గుజరాత్; రాజస్థాన్, జమ్ముకాశ్మీర్, పంజాబ్‌లలోని మన స్థావరాలన్నీ పటిష్టంగా ఉన్నాయని మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్‌జనరల్ రాజీవ్‌ఘాయ్ తెలిపారు. సరిహద్దు రాష్ట్రాలన్నింటికంటే జమ్ముకాశ్మీర్ సరిహద్దులను మరింత భద్రతను పెంచామన్నారు. ఇప్పటివరకూ అవాంఛనీయ సంఘటనలు జరగకపోయినా ఆదివారం కూడా కట్టుదిట్టమైన భద్రత గస్తీకొనసాగుతుందని ముగ్గురు డిజిలు వెల్లడించారు.



వీరమరణం పొందిన బిఎస్ఎఫ్ సబ్ ఇన్స్‌పెక్టర్ మహమ్మద్ ఇంతియాజ్ భౌతిక కాయంవద్ద ఆదివారం జమ్ములో నివాళులర్పిస్తున్న కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా

## పోస్టుల భర్తీ

>> మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య పెదిరాజు కొల్లు (నరసాపురం) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ పేరేపి ఈశ్వర్ (విజయవాడ తూర్పు) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ మల్లెల ఈశ్వరరావు (గుంటూరు పశ్చిమ)(టిడిపి), ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య ఆకాసపు స్వామి (తాడే పల్లిగూడెం) (టిడిపి), ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ రియాజ్ (ఒంగోలు), (జన సేన), ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ పసుపులేటి హరి ప్రసాద్ (తిరుపతి) (జనసేన), ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ లీలకృష్ణ (మండపేట) (జనసేన), ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సోల్ల బోజ్జి రెడ్డి (రంపచోడవరం) (బిజెపి)కి దక్కింది.

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

## ఇంజనీరింగ్‌లో టాపర్‌గా ఎపికి చెందిన భరత్ చంద్ర

## అగ్రి, ఫార్మాలో టాపర్‌గా మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి

**హైదరాబాద్,మే11:** తెలంగాణలో ఎప్‌సెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2025 ఫలితాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదివారం బటన్ నొక్కి విడుదల చేశారు. ఎప్‌సెట్ ఫలితాలు నేరుగా విద్యార్థుల రిజిస్టర్ మొబైల్ (సెల్‌ఫోన్) నంబర్‌కే వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇంజనీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీకి ఈ పరీక్షను జెఎన్‌టియు నిర్వహించింది. ఏప్రిల్ 29,30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షలు పూర్తవ్వగా, మే నెల 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశారు. పరీక్షలు జరిగిన వారం రోజుల్లోనే ఫలితాలు వచ్చాయి. ర్యాంకులతో పాటు మార్కులు విడుదల చేశారు.

ఫార్మా, అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇందులో 71,309(87.82శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంజినీరింగ్ విభాగంలో 2.07,190 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇందులో 1,51,779 మంది(73.26శాతం)ఉత్తీర్ణత సాధించారు. ఎప్‌సెట్ ఫలితాలు తెలుసుకు నేందుకు అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి చూసుకోవచ్చు. ఈసారి తెలంగాణ ఎప్‌సెట్ పరీక్షల్లో అబ్బాయిలే హవా కొనసాగించారు. ఎంట్రెన్స్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు,నిర్వాహకులకు ఈ సందర్భంగా ముఖ్య మంత్రి అభినందనలు తెలియజేశారు.

ఈ ఫలితాల విడుదల కార్యక్రమంలో తెలంగాణ ఉన్నతవిద్యామండలి ఛైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి, ఎప్‌సెట్ 2025 ఛైర్మన్ ప్రొ.టి.కిషన్ కుమార్‌రెడ్డి, కన్వీనర్ డా.బి.డీన్‌కుమార్‌తో పాటు విద్యాశాఖ ఉన్నతాది కారులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇంజ నీరింగ్ విభాగంలో టాప్ 10 ర్యాంకులలో అబ్బాయిలే తొలి స్థానాల్లో నిలిచారు. అగ్రికల్చర్,ఫార్మా విభాగంలో అబ్బాయిలు 9 ర్యాంకులు సాధించారు. ఇంజనీరింగ్‌లో టాపర్‌గా ఏపికి చెందిన భరత్ చంద్ర, అగ్రి,ఫార్మా టాపర్‌గా మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి నిలిచారు. మరోవైపు రెండు రోజుల్లోనే ఎప్‌సెట్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల చేసేందుకు ఉన్నత విద్యామండలి సన్నాహకాలు చేస్తోంది. దీనిపై త్వరలోనే ప్రకటన చేయనున్నారు.

**ర్యాంకులు వరుసగా :** తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ ఫలితాల్లో ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్ చంద్ర (మార్కులు 150.05) మొదటి ర్యాంకు సాధించాడు. రంగారెడ్డి జిల్లా మాదాపూర్‌కు చెందిన ఉదగండ్ల రామచరణ్ రెడ్డి (మార్కులు 148.28) రెండో ర్యాంకు సాధించాడు. మూడో ర్యాంకులో హేమసాయి సూర్య కార్తీక్(మార్కులు 147.08),(విజయనగరం ఏపీ) ఉన్నారు. మెండె లక్ష్మి భార్గవ్(మార్కులు 146.15) (నాచారం)కు 4వ ర్యాంకు, మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్(మార్కులు 144.05) (మాదాపూర్)కు ఐదో ర్యాంకు,సుంకర సాయి రిషంత్‌రెడ్డి (మార్కులు 143.05) (మాదాపూర్)కి 6వ ర్యాంకు, రుష్మిత్ బండారి(మార్కులు 142.58) (మాదాపూర్)కి 7వ ర్యాంకు, బానిబ్రాట మాజీ(మార్కులు 141.08) (బడంగ్‌పేట్)కి 8వ ర్యాంకు, కొత్త ధనుష్ రెడ్డి(మార్కులు 140.24) (హైదరాబాద్)కి 9వ ర్యాంకు, కొమ్మ శ్రీకార్తీక్ (మార్కులు 138.25) (మేడ్చల్)కు 10వ ర్యాంకులు వచ్చాయి.

**అబ్బాయిలే టాప్ :** అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో అబ్బాయిలే పైచేయి సాధించారు. మొదటి పది ర్యాంకుల్లో కేవలం ఒక్క విద్యార్థిని మాత్రమే ఉండటం గమనార్హం.

అగ్రికల్చర్, ఫార్మా ఫలితాల్లో పి.సాకేత్‌రెడ్డి(మార్కులు 141.69) (మేడ్చల్)కు మొదటి ర్యాంకు, సబ్బాని లలిత్ వరేణ్య(మార్కులు 140.48) (కరీంనగర్)కు 2వ ర్యాంకు, చందా అక్షిత్(మార్కులు 140) (వరంగల్)కు 3వ ర్యాంకు, పి.ఆర్.శాయినంద్(మార్కులు 138.82) (కొత్త కోట, వనపర్తి)కు 4వ ర్యాంకు, రెండ్ల బ్రాహ్మణి(మార్కులు 138.71) (మాదాపూర్)కి 5వ ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు 6వ ర్యాంకు, కె.అఖిరానంద్‌రెడ్డి (నిజాంపేట)కి 7వ ర్యాంకు, భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్)కి 8వ ర్యాంకు, ఎ.శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ) 9వ ర్యాంకు, అద్దుల శశి కిరణ్‌రెడ్డి (బాలాపూర్)కి 10వ ర్యాంకులు వచ్చాయి.

## 13 న కళ్లి తండా కు జగన్ రాక

**హిందూపురం మే 11 ప్రభాతవార్త:** భారత పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఈనెల 13న కళ్లి తండకు వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రానున్నట్లు ఆ పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి తెలిపారు. ఉదయం 9:30 గంటలకు బెంగళూరులోని యలహంక నివాసం నుంచి జగన్ రోడ్డు మార్గంలో బయలుదేరి 11:30 గంటలకు కళ్లి తండకు చేరుకుంటారు. జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తర్వాత 12:30 గంటలకు తిరిగి బయలుదేరి బెంగళూరుకు వెళ్తారని తెలిపారు.

## విమాన సర్వీసులు

>>అలాగే విశాఖ-భువనేశ్వర్ విమాన సర్వీసు జూన్ 12 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఎపి, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయని పేర్కొన్నారు. విజయవాడ- బెంగుళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌సర్వీసులు జూన్ 2 నుంచి ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఎపి రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలోని ప్రధాన టెక్ హాబ్‌లలో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చని తెలిపారు.

## 21 మంది దుర్మరణం

>> పరిమితికిమించి ప్రయాణీకులు ఉండటం, కోట్మాలే ప్రాంతంలో బస్సు అదుపు తప్పి లోయలో పడిందని చెపుతున్నారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బస్సు ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. కొలంబోనుంచి 140 కిలో మీటర్ల దూరంలో ఈప్రమాదం జరిగింది. శ్రీలంకలో ఉన్న ఎక్కువ పర్వతప్రాంతాల నడుమ ఈ ప్రమాదం జరిగింది. రవాణా ఉప మంత్రి ప్రసన్న గుణసేన మాట్లాడుతూ 21 మంది చనిపోయారని, 14 మందిని ఆసుపత్రిల్లో చేర్పించినట్లు చెప్పారు. ప్రమాదంలో డ్రైవర్‌కూడా తీవ్రంగా గాయపడ్డాడు. సుమారు 70మందివరకూ ఈబస్సులో ఉన్నట్లు తేలింది. ప్రభుత్వ అధీనంలోని రవాణా సంస్థ బస్సు అని పోలీసులు ధృవీకరించారు. శ్రీలంకలో రోడ్డుప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. పర్వతప్రాంతాల్లో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలుజరుగుతుంటే, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లకూడా జరుగుతున్నాయి. అలాగే రోడ్ల మరమ్మతులు లేకపోవడం, ఇరుకురోడ్లుకూడా ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.

## క్షిపణి ప్రయోగమే

>> అవసరంలేదని సూటిగా చెప్పినట్ల యింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రధానిమోడీ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్; సిడిఎస్‌తోపాటు త్రివిధ దళాల అదిపతులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధానిమోడీ పివోకే పరంగా ప్రపంచ దేశాలకు ఒసందేశాన్ని పంపించారు. అదేసమయంలో పాక్‌కు గట్టిగా బదులివ్వాలని త్రివిధ దళాలకు ఆదేశాలివ్వడం సంచలనంగా మారింది. తదనంతరం సరిహద్దుల్లోని ప్రస్తుతపరిస్థితి పైనా సమావేశంలో సమీక్ష జరిగింది. కాల్పుల విరమణపై సోమవారం జరిగే డిజిఎంఒల హాట్‌లైన్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రతిపాదించాల్సిన అంశాలపైనా సమగ్ర చర్చలుజరిగాయి. ప్రత్యేకించి సరిహద్దు రాష్ట్రాల్లో ఏచిన్న పాటి పేలుడు జరిగినా తీవ్రస్థాయిలో బుద్ధిచెప్పాలని త్రివిద దళాలకు ప్రధాని స్వేచ్ఛనిచ్చినట్లు తేలింది.

## వారం - వర్జ్యం

తేది : 12-05-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
పౌర్ణమి రా.10.24
స్వాతి ఉ.6.17
వర్జ్యం మ.12.33-2.20
దు.మ.12.31-1.22, 2) మ.3.06-3.57
శుభ సమయం : ఉ.9.15-9.55
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు. ఆర్థిక పరిస్థితులు నిరుత్సాహపరుస్తాయి.

**మిథునం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం:** ఆర్థిక లావాదేవీలు మందకొడిగా ఉంటాయి. ప్రయాణాలు వాయిదావేస్తారు. వస్తుసేకరణ.

**సింహం:** పనులు ముందుకు సాగవు. కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహనసౌఖ్యం.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాల్చవు. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో కొన్ని మార్పులు తప్పవు. నూతన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు. ధన, వస్తు లాభాలు.

**కుంభం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మీనం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆలయాలు సందర్శిస్తారు, వస్తుసేకరణ.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



వీర జవాన్ పార్థీవ దేహాన్ని భుజంపై మోస్తున్న మంత్రి నారాలోకేష్

# అండగా ప్రభుత్వం

>> కుడు కావాలని మురళీనాయక్ కలలు కనడం, తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకొని చనిపోతానని చెప్పడం చూస్తే దేశభక్తిపై అతనికి ఉన్న మమకారమేమిటో అర్థమౌతుందన్నారు. ఈ కుటుంబానికి ఒక్కగానొక్క కుమారుడు కావడం, చిన్నప్పటి నుండి వారి అవ్వతాతల దగ్గరనే పెరిగిన యువజవాన్ చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమన్నారు. మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.50 లక్షల పరిహారం, 5 ఎకరాల పొలం, 300 గజాల ఇంటి స్థలం, తండ్రికి ప్రభుత్వ ఉద్యోగంను క్యాబినెట్‌లో చర్చించి ఇవ్వనున్నట్లు మంత్రులు వెల్లడించారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యక్తి గత సహాయం క్రింద రూ.25 లక్షలను ప్రకటించారు. జిల్లా కేంద్రంలో మురళీనాయక్ స్మారకంను ఏర్పాటు చేస్తామన్నారు. అంతకు మునుపు బిసి వెల్ఫేర్ మంత్రి అయిన సవిత రూ.5 లక్షల రూపాయల చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. పవన్ కల్యాణ్ వీరజవాన్ తల్లిదండ్రులైన శ్రీరామ్‌నాయక్, జ్యోతిబాయిలను అక్కున చేర్చుకొని ఓదార్చారు. అదే విధంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సైతం తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అమరజవాన్ మురళీనాయక్ పార్థీవ దేహాన్ని నారాలోకేష్ భుజంపై మోసి ఆయనే దగ్గరుండి ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మురళీనాయక్ స్నేహితులు, బంధువులను సైతం ఆయన పరామర్శించారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీనాయక్ బంధువులు, స్నేహితుడు రాజశేఖర్‌తో జరిపిన వాట్సాప్ చాట్‌ను పరిశీలించారు. మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. వీరజవాన్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు భారీ ఎత్తున వేలాదిగా ప్రజలు తరలి రావడంతో ఆ ప్రాంతమంతా క్రిక్కిరిసి పోయింది. ప్రముఖుల రాకతో ఆ ప్రాంతంలో ఎస్‌పి వి.రత్న దగ్గరుండి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు

## మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికగా ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ కీలక ట్వీట్ చేసారు. నన్ను ఈ లోకానికి పరిచయం చేసింది అమ్మ. నడిపించిందీ, నడత నేర్పిందీ అమ్మే. ఓడినా, గెలిచినా వెంట నిలిచిందీ అమ్మే. ఈ జీవితం ఇచ్చిన అమ్మకు మదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రతీబిడ్డకు నిత్యస్ఫూర్తి మాతృమూర్తి. సహనం, త్యాగం, ప్రేమ మూర్తీభవించిన తల్లులందరికీ మదర్స్ డే సందర్భంగా పాదాభివందనం చేస్తున్నాను.

# రేషన్ కార్డులకు పాత దరఖాస్తులే

**విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలోలో ఎన్డీయే ప్రభుత్వం పట్టుదలతో అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా వేగంగా ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న అంశాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ. తాజాగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. గత వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని అధికార వర్గాలు వెల్లడించాయి. అప్పట్లో దాఖలైన దాదాపు 3.36 లక్షల అప్లికేషన్లు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక మే 15 నుండి కొత్త రేషన్ కార్డుల కోసం మనమిత్ర అనే వాట్సాప్ సేవ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయం కొద్ది రోజుల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రజలకు మరింత సులభతరంగా సేవలు అందించాలన్న దృష్టితో ఈ డిజిటల్ విధానం ద్వారా అప్లికేషన్ ప్రక్రియను తీసుకురావడం జరిగింది. జూన్ నెలలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ లబ్ధి సులభంగా చేరే అవకాశం ఉంటుంది.

# ఆదాయపన్ను శాఖ కమిషనర్

>> మధ్యవర్తుల ద్వారా లంచం డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందడంతో సిబిఐ బృందం శుక్రవారం జీవన్‌లాల్ సహా 14 మంది ప్రైవేటు వ్యక్తులు, సంస్థలపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలోనే ఓ ప్రైవేటు సంస్థ నుండి రూ.70లక్షల లంచం చేతులు మారుతోందనే పక్కా సమాచారంతో ముంబయిలో నిఘా ఉంచింది. శనివారం లంచం సొమ్మును మధ్యవర్తి తీసుకుంటున్న సమయంలో వల పన్ని పట్టుకుంది. విచారణ క్రమంలో ఆ సొమ్ము కమీషనర్ ఆదేశాల మేరకు తీసుకుంటున్నట్లు మధ్యవర్తి అంగీకరించడంతో ముంబయిలోనే అతడిని అరెస్ట్ చేసి అక్కడి సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. మరోవైపు కమీషనర్‌తో పాటు మరో ముగ్గురుని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసింది. జీవన్‌లాల్ తండ్రి,మాజీ ఎంఎల్‌ఏ రాములునాయక్ నివాసం(ఖమ్మం)సహా ముంబయి, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, ఢిల్లీలోని 18 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. మరో రూ.69 లక్షల నగదుతో పాటు కీలక పత్రాలను స్వాధీనం చేసుకుంది. దర్యాప్తు కొనసాగుతున్నట్లు సిబిఐ ఒక ప్రకటనలో వెల్లడించింది.

# లిక్కర్ కేసులో విచారణకు ఆ ముగ్గురు గైర్హాజరు

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి. ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్పలు ఆదివారం విచారణకు హాజరు కావాలని ఇటీవల అధికారులు నోటీసులు ఇచ్చారు. విజయవాడ సిట్ కార్యాలయానికి వచ్చి విచారణకు సహకరించాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. నిందితులు ఆదివారం సాయంత్రం వరకు సిట్ కార్యాలయానికి చేరుకోలేదు. అసలు వస్తారా, గైర్హాజరవుతారా అనే అంశాలపై అధికారులల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు వారి నుంచి ఎటువంటి సమాచారం రాలేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో నిందితులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ముగ్గురి ముందస్తు బెయిల్ పిటీషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎపి లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు.

# నేడు భారత్, పాక్ డిజిఎంఒల హాట్‌లైన్ చర్చలు

**న్యూఢిల్లీ, మే 11:** ఇండోపాక్ కాల్పుల విరమణపై మరోసారి సోమవారం మధ్యాహ్నం చర్చలు జరగనున్నాయి. ముందు తటస్త వేదికను నిర్ణయించి చర్చలుజరపాలని నిర్ణయించినా భారత్ అంగీకరించకపోవడంతో హాటల్‌లైన్ విధానంలోనే చర్చలు జరపాలని నిర్ణయించారు. పాకిస్తాన్ వైపునుంచి ఆదేశ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్‌జనరల్ కాషిఫ్ అబ్దుల్లా, భారత్‌వైపునుంచి మన దేశ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్‌జనరల్‌రాజీవ్‌ఘాయ్‌లు పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి కీలక చర్చలుజరగనున్నాయి. కాల్పులవిరమణ కొనసాగింపు, ఉద్రిక్తతలు తగ్గించడం, మరోసారి కాల్పుల విరమణ ఉల్లంఘన లేకుండా చర్యలు తీసుకోవడం వంటి అంశాలేప్రస్తావనకు వస్తాయి. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన సమీక్షలో ఆదివారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్,విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్, త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్‌లు పాల్గొన్నారు. ఆ తర్వాత మూడు విభాగాలకు చెందిన డైరెక్టర్‌జనరల్లు ఆపరేషన్ సింధూర్ వివరాలను వెల్లడించారు. పాక్ ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం, పహల్గాంప్‌లో అమాయక పౌరులను హత్యచేసిన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం పైనే భారత్ తీవ్రంగాపరిగణించింది. కేవలం ఉగ్రటార్గెట్లుమాత్రమే ధ్వంసంచేసామని, 100 మందికి పైగా హతులయ్యారని డైరెక్టర్ ఆపరేషన్స్ డిజిలు రాజీవ్‌ఘాయ్, ఎకెభార్తి, నేవల్ విభాగం డిజి ప్రమోద్‌లు వెల్లడించిన సంగతి తెలిసిందే. భవిష్యత్తులోకూడా ఏనిర్ణయం తీసుకోవా లన్నా తమకు పూర్తిస్వేచ్ఛ ఉందనిమరోసారి కాల్పులు విరమణ ఉల్లంఘిస్తే పాకిస్తాన్ అంతుచూస్తామని కూడా హెచ్చరించారు. ఈక్రమంలోనే సోమవారంమధ్యాహ్నం కాల్పుల విరమణపై చర్చలుజరగనున్నాయి.

12-5Pg3exHMNWJQE.qxd:12-5Pg3exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1



# విజయవాడ గాంధీ హిల్‌కు మంచి రోజులు

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** గాంధీ హిల్ ఫౌండేషన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఇకపై గాంధీ హిల్ వేదికగా ఆ సంస్థ కార్యకలాపాలు జరుగుతాయని ఆ సంస్థ చైర్మన్ డా. గాంధీ పిసి కాజా తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా1968-69లో విజయవాడలో గాంధీ పర్వతాన్ని ప్రారంభించడం జరిగిందని, 1968 అక్టోబర్ 6 వ తేదీ గాంధీ స్థూపాన్ని అప్పటి భారత దేశాధ్యక్షులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రారంభించారని, తదుపరి 1977 లో గాంధీ హిల్ ఫౌండేషన్ ఏర్పాటు చేయటం జరిగిందిని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం 2017లో గాంధీ హిల్ వద్ద నూతనంగా ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి పేరుతో రిజిస్టరై, నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆ సంస్థ కార్యదర్శి వై. రామచంద్రరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన గాంధీ హిల్ ఫౌండేషన్ సమావేశం జరిగిందని. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎక్స్ అఫిషియో మెంబర్లుగా పాల్గొన్న ఈ సమావేశంలో ఈ నూతన కమిటీకి


గాంధీ కొండపై పరిశీలిస్తున్న అధికారులు,ఫౌండేషన్ బాధ్యులు

డాక్టర్ గాంధీ పి.సి.కాజ అధ్యక్షులుగా, శ్రీ వై.రామచంద్రరావు కార్యదర్శిగా వ్యవహరిస్తారని వారితో పాటు డాక్టర్ జంధ్యాల శంకర్, డాక్టర్ రావి శారద, ఐ.ప్రసాద రాజు, శ్రీమతి రశ్మీ సమరం, డాక్టర్ జి.వి.మోహన ప్రసాద్ లతో కూడిన 11 మంది కమిటీ ఏర్పాటైంది తెలిపార ఈ సమావేశంలో ఒకప్పుడు విజయవాడ నగరానికే గర్వకారణంగా వున్న గాంధీ పర్వతం ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. గాంధీ హిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆ సంస్థ అభివృద్ధికి చేపట్టవలసిన పనులను, దశలవారీగా వివరించారు. తొలిదశలో (2025-2027) ప్రధాన ప్రాముఖ్యతగల ఉపయుక్తమైన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. గాంధీ హిల్ సుందరీకరణలో భాగంగా ప్రధాన ఎంట్రన్స్ వద్ద ఆర్చి అందంగా తీర్చి దిద్దటం, లాండ్ స్కేపింగ్, ఎంట్రన్స్ నుండి స్థూపం వరకు ఉన్న అప్రోచ్ రోడ్డు సరిచేయటం, పిల్లలు అడుకునే పార్క్ ప్రాంతాన్ని సరిచేయటం, చుట్టుపక్కల ప్రాంతాన్ని అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది అత్యాధునిక ట్రైన్ ఏర్పాటుకు చక్కని రూపకల్పన చేసి సందర్శకులను ఆకర్షణగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఇప్పటికే జర్మనీ టెక్నాలజీతో వి.ఎం.సి. వారు నూతనంగా ఏర్పాటు చేసిన ప్లానిటోరియం యువతకు, పెద్దలకు ఆకర్షణ నిలిచిందని అన్నారు. 2025 గాంధీ జయంతి నాటికి కొంత మార్పులు చేసి గాంధీ హిల్ పైన గాంధీ జయంతి వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు. వి.ఎం.సి. తదితర స్థానిక ప్రభుత్వ సంస్థలతో, పారిశ్రామిక సంస్థలతో, జనరల్ పబ్లిక్ తో లీవీగీ లు ఉంటాయని, ఆ సంస్థ బై లాస్ ప్రకారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గాంధీ పర్వత సంస్థకు చీఫ్ పాట్రన్ గా ఉంటారని, వారి గైడెన్స్, సలహాల మేరకు గాంధీ హిల్ ను స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ కేంద్రంగా అభివృద్ధి పరచడమే ఆశయమని తెలిపారు.

# తిరుమల సమాచారం

### టిటిడి జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

## 15నుండి వెబ్‌సైట్ అందుబాటులోకి

**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని జూనియర్‌కళాశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి తిరుపతిలోని పద్మావతి మహిళ జూనియర్ కళాశాల, శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులనుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టిటిడి విద్యాశాఖాధికారి టి.వెంకటసునీలు తెలిపారు. మేనెల 15వతేదీ నుండి 31వరకు పది ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఆంగ్లభాషలో మాత్రమే ఉంది. విద్యార్థుల సౌకర్యార్థం యూజర్ మాన్యువల్ ఆయా కళాశాలల ప్రాస్పెక్టస్‌ను తెలుగు,ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు ' అడ్మిషన్ .తిరుమల. ఓఆర్‌జి' వెబ్‌సైట్‌ను ఓపన్‌చేసిన వెంటనే "స్టూడెంట్‌మాన్యువల్ ఇన్ ఇంగ్లీష్,లేక స్టూడెంట్ మాన్యువల్ ఇన్ తెలుగు"రెండు బాక్సులు కనిపిస్తాయి.విద్యార్థులు తమకు కావ




లసిన బాక్స్‌పై క్లిక్‌చేయాలి. దరఖాస్తు విధానం ఉంటుంది. కళాశాలల ఎంపిక, గ్రూప్‌లు, వాటిల్లోని సీట్లు, ప్రవేశానికి అర్హతలు, సీట్ల భర్తీవిధానం, మార్గదర్శకాలు తదితర వివరాలు కనిపిస్తాయి. గడువులోపు దరఖాస్తుల చేసుకున్న విద్యార్థులకు వారి ప్రతిభ,రిజర్వేషన్ ఆధారంగా ఆయా కళాశాలల్లో సీట్లు తాత్కాలికంగా ఆన్‌లైన్‌లో కేటాయించి విద్యార్థులకు ఎస్ఎంఎస్ పంపుతారు.విద్యార్థులు ఏదేని అనుమానాలున్నా హెల్ప్‌లైన్ నంబర్‌లో కూడా పరిశీలించుకోవచ్చు. ఇందులో సంబంధిత అద్యాపకుల ఫోన్‌నంబర్లు ఉంటాయి.

# మాజీ సైనికులు, రక్షణ శాఖ సిబ్బందికి ఆస్తి పన్నులో మినహాయింపు

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయతీల పరిధిలోనివాసం ఉంటున్న మాజీ సైనికులు, రక్షణ శాఖ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఆస్తి పన్నులో రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అంశంపై సైనిక సంక్షేమ అధికారి అభ్యర్థనను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 2003 నవంబరు 20న జారీ చేసిన ఉత్తర్వులకు సవరణ చేశారు. ఆయా పంచాయతీల పరిధిలో మాజీ సైనికులు, రక్షణశాఖ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల పేర్లతో ఒకటి కంటే ఎక్కువ ఆస్తులు ఉన్నప్పటికీ ఒక ఆస్తికి మాత్రమే పన్ను మినహాయింపు కల్పిస్తారు.

ఆస్తికి సంబంధించి అంతస్తులపై ఎటువంటి అభ్యంతరాలు లేనప్పటికీ ఆస్తి మొత్తం వారి ఆధీనంలో ఉండాలన్నారు. ఇతరులకు అద్దెకు ఇస్తే పన్ను మినహాయింపు వర్తించదని నిబంధనల్లో పేర్కొన్నారు. ఆయా పంచాయతీలో ఉన్న అసెస్మెంట్లలో ఇటువంటివి 10 శాతం కంటే ఎక్కువ ఉంటే మినహాయింపును 50 శాతానికి పరిమితం చేసే అధికారాన్ని పంచాయతీ పాలకవర్గాలకు కల్పించారు. ఇతర పంచాయతీల్లో 100 శాతం పన్ను మినహాయింపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

### నల్లచెరువు వద్ద రోడ్డు ప్రమాదం

# కంటైనర్‌ను ఢీకొన్న కారు: ముగ్గురు మృతి

**మదనపల్లెక్రైం, మే 11 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా నల్లచెరువు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మదనపల్లె పట్టణంకుకు చెందిన ముగ్గురు అన్నదమ్ములు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన ఆదివారం జరిగింది. నల్లచెరువు మండలం పెద్ద ఎల్లంపల్లి 205 జాతీయ రహదారిపై కారు అగివున్న వున్న కంటైనర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంతో బిటి కళాశాల విశాంత్ర అధ్యాపకులు నాగేంద్రుడు (65), జయచంద్ర (72), చలపతి (74)లు మృతి చెందారు. అన్నదమ్ములు ముగ్గురు మృతి చెందటంతో ఆ కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం జడ్డీబంగ్లా వద్ద నివాసం వున్న మునస్వామి, సావిత్రమ్మ దంపతలకు చలపతి, జయచంద్ర, నాగేంద్రుడు ముగ్గురు కుమారులు. వీరిలో జయచంద్ర జడ్డీబంగా వద్ద నివాసం


జయచంద్ర, నాగేంద్రుడు (ఫైల్)

వున్నాడు. ఇతనికి భార్య సౌభాగ్య, కుమార్తె, కుమారులు వున్నారు. కుమార్తె అమెరికా వుండగా, కుమారుడు కెనడాలో వున్నారు. జయచంద్ర ప్రశాంత్‌నగర్‌లో నివాసం వున్నాడు. అతనికి భార్య శారద, కుమార్తె, కుమారుడులు వున్నారు. చలపతి తిరుపతిలో నివాసం వున్నారు. ఇతనికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. ముగ్గురు అన్నదమ్ములు ఆదివారం అనంతపురంలో చిన్నాన కుమారుడు మృతి చెందటంతో అంత్యక్రియలకు హాజరుకావటానికి కారులో వెళ్లారు. అంత్యక్రియల అనంతరం తిరిగి ముగ్గురు తిరిగి మదనపల్లెకు వస్తుండగా మార్గమధ్యంలోని నల్లచెరువు వద్ద ఆగివున్న కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఇదే కారులో వున్న వేణుగోపాల్‌కు గాయాలైయ్యాయి. విషయం తెలిసిన నల్లచెరువు పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి, మృతదేహాలను కదిరి ఆసుపత్రికి తరలించారు. విద్యారంగంలో విశేష కృషి చేసిన నాగేంద్రుడు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబకు చెందిన అన్న దమ్ములు రోడ్డు ప్రమాదంలో మరణించటంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వివిపి, సామాన్యుడు అయినా దర్శనం టిక్కెట్ ఉంటేనే తిరుమలలో వసతి




**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు దర్శన టిక్కెట్‌గానీ,టోకెన్ కలిగిఉంటేనే వసతి సౌకర్యం లబించనుంది. ఎటువంటి టిక్కెట్ లేకుండా తిరుమలకు వస్తే భక్తులకు గదులు ఇవ్వడం టిటిడి నిరాకరిస్తోంది. తిరుమలలో ఉన్న 7వేల గదులు మాత్రమే. రోజువారీగా లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటున్నారు. సరాసరి 40వేలమంది భక్తులకు మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉంది. ఇందులో ప్రముఖులు కూడా ఎక్కువే.సామాన్య భక్తుడికి సులభంగా వసతి కల్పించడమే ధ్యేయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వ్యూహం రచించారు. దీని ఆధారంగా భక్తులు దర్శన టిక్కెట్‌గానీ, టోకెన్ ఉంటేనే సిఆర్ఒ విచారణ కార్యాలయం వద్ద, పద్మావతి, ఎంబిసి విచారణ కార్యాలయాల వద్ద భక్తులకు గదులు కేటాయించేలా ఉత్వర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విధానం పక్కాగా పటిష్టంగా అమలవుతుండటంతో సామాన్య భక్తులు గదులను సులభంగా పొందుతున్నారు. అంతేగాక రోజువారీగా దర్శన టిక్కెట్ కలిగిన భక్తులు కూడా దేవుని దర్శనం ముగించుకున్న గంట తరువాత గదిని ఖాళీ చేసేలా సిబ్బంది చూస్తున్నారు. దీనివల్ల సామాన్యభక్తులు మరింతమందికి వసతి పొందే అవకాశం సులభతరమైంది. గదులు పొందడానికి సామాన్య భక్తులు సుముఖత చూపుతుండటంతో ఇప్పుడు టిటిడి అనుసరించే విధానం బావుందని భక్తులు సంతృప్తి చెందుతున్నారు.

# 'అన్నదాత సుఖీభవ' ప్రతి కౌలురైతుకి ఇవ్వాలి

### కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

**గూడూరు, మే 11 ప్రభాతవార్త:** అన్నదాత సుఖీభవ రూ.20,000లు ప్రతి కౌలు రైతుకు ఇవ్వాలని, పాత కౌలు చట్టాన్ని రద్దుచేసి, భూమి యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభలు ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ధాన్యం పొగాకు, మిర్చి, కోకో, అనేక రకాల పంటలకు మద్దతు ధరలు రాక రైతాంగం విల విల లాడుతున్నారని, చివరకు కూలీలను డబ్బులు కూడా ఇవ్వలేక భార్య మెడలో పుస్తెలు తాకట్టుపెట్టిన చాలక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో పెట్టుబడులు పెరిగి ఆరు కాలం కష్టపడి పండించిన పంట అమ్ముడుపోక, ధర రాక ఆందోళనతో రైతులు కౌలు రైతులు ఆత్మహత్యలకు పూను



కోరుకుంటున్నారని, ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తూ కాలయాపన చేయకుండా, రైతాంగ ప్రాణాలను కాపాడాలని, ఈ వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే పాత కౌలు రైతు చట్టాన్ని రద్దుచేసి, కొత్త కౌలు రైతు చట్టాన్ని తీసుకొని రావాలని, వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జూన్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని హెచ్చరించారు. గూడూరులోని సిఐటియు పార్టీ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఏపీ కౌలు రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గూడూరు డివిజన్ కౌలు రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నెల్లూరుజిల్లా ఉపాధ్యక్షులు జి.లక్ష్మీపతి హాజరెయ్యారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం గూడూరు డివిజన్ కన్వీనర్‌గా యదపర్తి దయాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కమిటీ సభ్యులుగా సి. హెచ్ గోపాల్ రెడ్డి, డి. నారాయణరావు, రాంబాబు, గోపాల్, కే.రత్నయ్య, భాస్కర్, మస్తానమ్మ, జి.వేణు, తదితరులు కమిటీ సభ్యులుగా కొనసాగుతారు. ఈ కార్యక్రమంలో సి.ఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, కెవిపిఎస్ నాయకులు ప్రసాద్, ముత్యాలయ్య, నారాయణ, ధనమ్మ,బి.చంద్రయ్య పాల్గొన్నారు.



# స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని పలువురు ప్రముఖులు వేడుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో హైకోర్టు న్యాయమూర్తులు జస్టీస్ వి.గోపాల కృష్ణా రావు, జస్టీస్ రామకృష్ణప్రసాద్ కుటుంబంతో బాటు మాజీస్పీకర్ ప్రతిభాభారతి కుటుంబం, సింగర్ మాన్యచంద్రన్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రధాన రహదారులన్నీ రెండు వరుసలుగా విస్తరణ

**విజయవాడ,మే 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రధాన రహదారులన్నింటి రెండు వరుసలుగా విస్తరించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు ప్రణాళికనుసిద్ధం చేసింది. ఇకపై ఆర్‌అండ్‌బీలోని ప్రతి రాష్ట్ర రహదారి 2 వరుసలు (డబుల్ రోడ్లు)గా ఉండనుంది. దీనికయ్యే ఖర్చును 16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించాలని భావిస్తోంది. ఇందుకోసం ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌కు ప్రతిపాదనలు కూడా అందజేసింది. ఆంధ్రప్రదేశ్ లో ఆర్‌అండ్‌బీ రహదారులు 12,653 కిలోమీటర్ల మేర ఉన్నాయి. వీటిలో ఇంకా 4450 కిలోమీటర్ల రోడ్లు ఏక వరుస (3.75 మీటర్ల వెడల్పు) లేదా మధ్యస్థంగా (5.5 మీటర్ల వెడల్పుతో) ఉన్నాయి. వీటిని కూడా రెండు వరుసలుగా (7 మీటర్ల వెడల్పు) చేయనున్నారు. ఇందుకుగాను మొత్తం రూ.17,800 కోట్లు ఖర్చవుతుందని ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు అంచనా వేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్ని ఆర్‌అండ్‌బీ రహదారులను గుంతలరహితంగా మార్చడంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా 20,058 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చేందుకు సీఎం చంద్రబాబు రూ.861.11 కోట్ల నిధులను మంజూరు చేశారు. నవంబర్ మొదటి వారంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. వైఎస్సార్సీపీ హయాంలో రోడ్లను పట్టించుకోకుండా, గుంతలు పూడ్చేందుకు కూడా నిధులు కేటాయించలేదు.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు అత్యంత ఘోరంగా మారాయి. రోడ్లపై అడుగుకో గుంతతో వాహనదారులకు ప్రత్యక్ష నరకం ఎలా ఉంటుందో చూపాయి. ప్రజల ఒళ్లు గుల్లవుతున్నా, వాహనాలు డొల్లగా మారుతున్నాసరే ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపిందనే ఆరోపణలు ఉన్నాయి రోడ్డుపైకి వెళ్లాలంటేనే వాహనదారులు భయపడే పరిస్థితి తీసుకొచ్చారు. దీంతో గుంతల రహదారుల నుంచి ఉపశమనం కల్పిస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. అధ్వానంగా ఉన్న పలు రహదారుల్లో జనవరి చివరినాటికి పనులు పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారు.

# నేటి అర్ధరాత్రి తిరుపతి గంగమ్మకు శాంతిఅభిషేకం

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మజాతర ఉత్సవాల్లో సోమవారం(నేటి)అర్ధరాత్రి శాంతి అభిషేకం నిర్వహిస్తారు. రాయలసీమజిల్లాల్లోనే ఎంతో వేడుకగా వారంరోజులుపాటు జరిగే తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ జాతరలో వారంరోజులపాటు విశేష అలంకరణల్లో అలసిన గంగమ్మకు ప్రధాన జాతరకు ముందు శాంతి అభిషేకం చేయడం ,అమ్మవారిని శాంతిం పజేయడం జరుగుతుంది. ఈ అభిషేకంలో ఆలయ అర్చకులు, ఆలయ జాతర కమిటీ సభ్యులు, ఇఒ పాల్గొని ఎంతో కోలాహలంగా చేపడతారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి స్వయాన చెల్లెలు తాతయ్యగుంట గంగమ్మ కావడంతో టిటిడి అధికారులు సాంప్రదాయంగా సారె తీసుకువచ్చి సమర్పించారు. గంగమ్మ జాతరలో చివరగా సోమవారం అర్ధరాత్రి శాంతి అభిషేకం,



మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారి దర్శనం, బుధవారం ఉదయం అమ్మవారి విశ్వరూపస్థూపం ప్రతిమ చెంప నరకడంతో పరిసమాప్తమవుతాయి. జాతరలో ఆదివారంఉదయం భక్తులు మాతంగా వేషంలో తమతమ మొక్కులు తీర్చుకున్నారు. తిరుపతి పరిసరాల్లోని ప్రజలేగాక తమిళనాడు,కర్నాటక, నెల్లూరు జిల్లాల వాసులు భారీగా తరలివచ్చారు. గంగమ్మ ఆలయ ఇఒ జయకుమార్ ,ఆలయ సిబ్బంది భక్తులకు ప్రశాంత దర్శనాలు చేయించారు.


లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక అభిషేకం

# లక్ష్మీనరసింహస్వామి జయంతి

**శ్రీకాళహస్తి,మే 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో ఆదివారం లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో వెలసిన చెంచులక్ష్మీసమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని గతంలో పరిపాలించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక గుడిని నిర్మించారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.కైలాసగిరుల్లో దేవాలయాలను అభివృద్ధి పరచటంలో ప్రస్తుత ఇఒ డి.బాపిరెడ్డి చొరవ చూపుతున్నారు. జయంతి వేడుకల సందర్భంగా ఆలయాన్ని చక్కగా మామిడితోరణాలతో, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. జయంతి వేడుకలకు పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరయ్యారు. చక్కటి ఆలయాన్ని నిర్మించటంతో ప్రతినిత్యం ఇక్కడ పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారంజయంతి సందర్భంగా మూల విరాట్లుకు షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయ పొరోహితులు అర్ధగిరి వేదమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలునిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉమ్మడి చిత్తూరుజిల్లా వైకాపా కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు పాల్గొన్నారు.

# రైతుల పేర్లతో స్థూపం నిర్మించాలి: నగ్నముని


అమూల్యచందు భూమినవ్వడం చూసాను, రాధా లైఫ్ డ్రామా పుస్తకాలను ఆవిష్కరిస్తున్న నగ్నముని

**విజయవాడ,మే 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానికి భూములు ఇచ్చిన రైతుల పేర్లతో స్థూపం నిర్మించాలని ప్రముఖ కవి నగ్నముని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. అమరావతి భూముల కోసం రైతులు చేసిన ఉద్యమం అపూర్వమని అని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆంధ్రగా విడిపోయింది కాబట్టి, వాళ్ళు తెలంగాణ రాష్ట్రం అని పేరు పెట్టుకున్నారు కాబట్టి మనం ఆంధ్ర రాష్ట్రం, నవ్యాంధ్ర రాష్ట్రంగా పిలుచుకోవాలన్నారు.రాధా కప్పగంతు అమూల్య చందు కవితా సంకలనాలు " లైఫ్ డ్రామా," "భూమి నవ్వడం చూశాను" పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు.బాలోత్సవ భవన్ లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో అమరావతి మీద ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.. ఈ కవయిత్రుల కవిత్వం దిగంబర ఉద్యమానికి కొనసాగింపు అని అన్నారు. విరసం ఆవిర్భావం తర్వాత కవిత్వంలో పలు మార్పులు వచ్చాయన్నారు.

అందులో భాగంగా దళిత, మైనారిటీ, మహిళా ఉద్యమాల ప్రభావంతో మంచి కవిత్వం వచ్చిందన్నారు. గత కొంత కాలంగా కవిత్వంలో స్తబ్ధత ఏర్పడిందని.. ఆ ఖాళీని పూరించడానికి కవయిత్రులు సుధా మురళి, అమూల్యచందు పూరిస్తారన్న నమ్మ కాన్ని వ్యక్తం చేశారు. ఇక ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వచ్చిన వసీరా మాట్లాడుతూ అమూల్య చందు కవిత్వంలో ఆవేశం ఉందని రాధాకృష్ణ కవిత్వంలో ఆలోచన ఉందని అన్నారు. ఈ ఇద్దరూ కవయిత్రుల కవితలను చదివి వినిపించారు..కథకుడు ముక్కామల చక్రధర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహితీ సయామీ కవలలు కవయిత్రులు అని అన్నారు. రాధా రాసిన లైఫ్ డ్రామా కవిత్వాన్ని కవయిత్రి వాణిశ్రీ నైనాల సమీక్షిస్తూ ఈ కవయిత్రికి మహిళల పట్లే కాదు సమాజం పట్ల బాధ్యత ఉందన్నారు.మరో కవయిత్రి అమూల్య చందు కవిత్వాన్ని శాంతిశ్రీ సమీక్షస్తూ నేటి పరిస్థితుల్లో ఈ కవిత్వం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కవయిత్రి సుధా మురళి మాట్లాడుతూ సమాజానికి అవసరమయ్యే కవిత్వాన్ని ఈ కవయిత్రులు ఇద్దరు కవితా సంపుటాలుగా ఆవిష్కరించారు అన్నారు.

ఈ కార్యక్రమంలో విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవల్లి కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమి,ఘంటా విజయకుమార్, సరికొండ నరసింహరాజు. బహుజన రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి తంగిరాల సోనీ,అరసం జిల్లా అధ్యక్షుడు శిఖాకాష్,గడ్డం విజయరావు, యువకవి కాశ్యప,కవయిత్రి వల్లెటి విజయదుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న హైఅలర్ట్!

## తిరుమల,తిరుపతిలో ఆకస్మిక తనిఖీలు



**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపధ్యంలో తిరుమల,తిరుపతిలో కేంద్రనిఘావర్గాలు హైఅలర్ట్ ప్రకటించాయి. గత వారంరోజులుగా భద్రతా దళాలు భద్రతనుతిరుపతి,తిరుమలలో మరింత కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతోబాటు తిరుమల రెండు, మొదటిఘాట రోడ్లులో పలు చోట్ల ,లింకురోడ్డు వద్ద తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ భద్రత సిబ్బంది ఒక్కసారిగా రోడ్లపైకి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున నుండి ఈ తనిఖీలు కొనసాగాయి. ఉగ్రవాదులను కట్టడిచేసే పరిస్థితుల్లో వారి ఆచూకీ తెలుసుకోవడం, ప్రధాన ప్రాంతాల్లో తిరుమల, తిరుపతిలో పోలీసు అధికారులు హైఅలర్ట్ ప్రకటించి ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా బస్టాండులు, రైల్వేస్టేషన్,విమానాశ్రయం, యాత్రికుల వసతి సముదాయాలు, స్టార్ హోటళ్ళు, నగరశివార్లలోని స్టార్ హోటళ్ళు, స్టేహోమ్‌లు, లాడ్జీలు ఇలా దాదాపు వెయ్యి మంది పోలీసులు తనిఖీల్లో నిమగ్నమయ్యారు. తిరుమలకు వచ్చే అలిపిరి తనిఖీ కేంద్రంలోనేగాక ఘాట్‌రోడ్ల మధ్యలోనూ,తిరుమలలోనూ యాత్రికుల వసతి సముదాయాలు, ఆర్టీసి బస్టాండు, పాపవినాశనం, గోగర్భం, పసుపుధార,కుమారధార జలాశయాల ప్రాజెక్టులు ఉన్న అటవీప్రాంతాలను పహరాకాస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లం సురేంద్ర,ఆక్టోపస్ బలగాలు నిశితంగా భక్తులను తనిఖీ చేస్తున్నారు. వాహనాల్లో వస్తున్న వారు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, వారి ఆధార్ కార్డులను పకడ్బందీగా తనిఖీ చేసి పంపుతున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందనే నిఘా వర్గాల హెచ్చరికలతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఆలయం పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టంచేశారు. ఏ మాత్రం అనుమానం ఉన్నా వారి గుర్తింపుకార్డులు, ఆధార్‌కార్డులను ప్రత్యేక యాప్‌లద్వారా తనిఖీ చేస్తున్నారు. శ్రీవారి ఆలయం పరిసరాలు, ఆలయ మాఢవీధుల్లో పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి కాపలా కాస్తున్నారు.

వార్త

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం ఈ రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.

-డబ్ల్యు ఎమర్సన్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం!


'చెట్టుకు మడికట్టి ఉంది కదా చెట్టు ఎలా ఎక్కుతారు? కాయలు ఎలా కోసుకుపోతారు' అన్నట్లుగా ఉంది విద్యా విషయంలో ప్రభుత్వవైఖరి. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా ప్రైవేట్ పాఠశాలల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రైవేట్ పాఠశాలలు కనీస గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని ఎన్నిసార్లు ప్రభుత్వాలకు ఫిర్యాదులు అందినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికాప్రకటనలు ఇచ్చాం కదా ఇంకెవరూ మోసపోరు అనుకుంటూ చేతులు ముడుచుకొని కూర్చోవడం అత్యంత దురదృష్టకరం. విద్యావ్యాపార విషయంలో ప్రభుత్వం ఎంతో ఉదాసీనంగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నదనే విమర్శలకు ఈ గుర్తింపు లేని పాఠశాలలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఎంతోకాలంగా ప్రభుత్వ గుర్తింపులేకుండా నిబంధనల మేరకు కనీస వసతులు లేకుండా ఎన్నో పాఠశాలలు తెలుగు రాష్ట్రాల్లో నిరాటంకంగా నడుస్తుండడం దక్షిణలతోనో, పైరవీల ఒత్తిడిలతోనో అధికారగణం కళ్లు మూసుకుంటున్నారనే చెప్పొచ్చు. మరో నెలరోజుల్లో విద్యా సంవత్సరం ఆరంభంకాబోతున్నది. ఈ సమయంలోనైనా అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని ప్రభుత్వాలు ఈ విషయంలో చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఆ పాఠశాలలను తనిఖీ చేయించిప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యాబోధన ప్రామాణికాల ఆధారంగా వాటికి గుర్తింపు ఇవ్వడమో, లేక మూసివేయించడమో చేయాలి. ఇలాంటి పాఠశాలల విషయాల్లో విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని అవసరమైతే నిబంధనలను సవరించి ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన తరుణమిది. అసలు గుర్తింపు లేని పాఠశాలలుఎవరికీ తెలియకుండా రహస్యంగా నడవడం లేదు. వాటి యాజమాన్యాలు పెద్దపెద్ద బోర్డులు, కరపత్రాల ప్రకటనతో భారీ ఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇదంతా విద్యాశాఖకు తెలియకుండా జరుగుతున్నదని అనుకోలేం. ఇలా అక్రమంగా నడిచే పాఠశాలలు, తనిఖీకి వివిధ స్థాయిలో ఎందరో అధికారులు ఉన్నారు. ఈ పాఠశాలలకు అధికార యంత్రాంగం వెళ్లలేని దూరంలో మారుమూల గ్రామాల్లో లేవు. నగరాలు, పట్టణాల్లో లెక్కకు మించి పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. అంతెందుకు సాక్షాత్తు ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు ఉండే హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాల్లో దాదాపు పదిహేనువందలకుపైగా గుర్తింపులేని పాఠశాలలు ఉన్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ఈ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు నాలుగైదు లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు అనధికార అంచనాలు. ప్రభుత్వం ఎప్పుడో ఒకసారి ప్రకటనలు ఇవ్వడంతో వాటిని గందరగోళంలో పడేస్తున్నాయి. తీరా చేరాక ఆకస్మికంగా ఉన్నట్టుండి ఒకసారి వీటికి గుర్తింపులేదు, మీపిల్లలను ఈ స్కూళ్లల్లో చదివించవద్దని ప్రకటనలిస్తే ఆపిల్లల భవిష్యత్తు ఏమికావాలి? ఆ పాఠశాలలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ ఇచ్చినా అవిచెల్లవు. ఆ పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఏంచేయాలి?ప్రత్యామ్నాయం చూపకుండా విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత ఇలాంటి ప్రకటనలు ఇవ్వడం వెనుక అంతర్యమేమిటి? అందుకే విద్యాసంవత్సరం ఆరంభం కంటే ముందే అలాంటి గుర్తింపులేని పాఠశాలల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇచ్చి తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలి. పోనీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిద్దామనుకుంటే వాటి పరిస్థితి ఎలాఉందో వేరే చెప్పక్కర్లేదు. భోజనం పెడతాం, ఉచితంగా పుస్తకాలు ఇస్తాం, ఫీజులు అక్కర్లేదు అంటూ ఎన్నోఆశలు చూపినా పేదలు సైతం ఆవైపు కన్నెత్తి చూడడం లేదు. రోజువారీ కూలీ చేసి జీవనం సాగించే నిరుపేదలు కూడా తమ పిల్లలను అప్పోసొప్పో చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేరుస్తున్నారే తప్ప సర్కారు బడులవైపు పోవడం లేదు. ఏ అవకాశం లేనివారు, మరో దారిలేనివారు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం నామోషిగా భావించే రోజులుదాపురించాయి. ప్రైవేట్ పాఠశాలల్లో మమ్మీ, డాడీ చదువులు చదువుతున్నారని చెప్పుకోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. దీనిని ప్రైవేట్ యాజమాన్యాలు ఉపయోగించుకుంటున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో నలభైరెండువేల తొమ్మిది వందలకుపైగా ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు ఉండగా, వాటిలో దాదాపు ఇరవైఎనిమిది వేలవరకు ప్రభుత్వ స్కూళ్లఉన్నాయి. మిగిలిన పన్నెండువేల వరకు ప్రైవేట్ యాజమాన్యాల పర్యవేక్షణలో నడుస్తున్నాయి.రానురాను ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారి సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగం విద్యార్థుల సంఖ్య విస్తరిస్తుందనేందుకు గత పదేళ్లలో ప్రభుత్వం విడుదల చేసిన అంకెలే స్పష్టంచేస్తున్నాయి. ప్రభుత్వం యేటా వేలాది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయిస్తున్నది. అటు కేంద్ర ప్రభుత్వం కూడా మరెన్నో నిధులు వెచ్చిస్తున్నది. అందరికీ విద్య అనేది జాతీయ లక్ష్యం.ఇందుకోసం ఇప్పటికే అనేక పథకాల ద్వారా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. సర్వశిక్ష అభియాన్ లాంటి పథకాలు పెద్దఎత్తున చేపట్టి నిధులు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఇప్పటికైనా పాలక పెద్దలు శ్రద్ధతీసుకొని ప్రధానంగా గుర్తింపులేని పాఠశాలల విషయంలో చర్యలు తీసుకోవాల్సి అవసరం ఉంది.

> బాధ్యతను ఇతరులపై మోపడం కన్నా పంచుకోవడంలోనే ఉపశమనం ఉంటుంది.



జార్జి ఎలియట్

> మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు.



షేక్‌స్పియర్

## ప్రజావాక్కు



### చెప్పేవి శ్రీరంగ నీతులు

**తల్లిదండ్రులను** నిర్లక్ష్యణీయంగ వృద్ధాశ్రమాలకు చేరుస్తున్నకొడుకులు ఆస్తిపాస్తులకోసం కొట్టుకు చస్తున్న అన్నదమ్ములు పరాయి స్త్రీలపై కన్నేసి చెరుస్తున్న ప్రబుద్ధులు అక్కడ,మాదేరాజ్యం.ఇక్కడ మాదేరాజ్యం. ప్రతి ప్రాంతం మాకే కావాలి సొంతం. అనుకునే నాయకులు ఈ రోజుల్లో మనుషులు చాలా మటుకు ఇలానే ఉంటున్నారు. శ్రీరాముడికి కళ్యాణోత్సవం పూజలు వైభవంగా చేస్తూ తాము గొప్ప రామ భక్తులమని చెప్పుకునేవారు సైతం శ్రీరాముడి ఆదర్శాలకు అనుగుణంగా అడుగులు వేయలేకపోతున్నారు.అధికారం కోసం అనుక్షణం పాకులాడుతూ అంతా తమకే దక్కాలనే స్వార్థబుద్ధితో ఉంటున్నారు.

- మిథునం, హైదరాబాద్

### ఎందుకీ దుష్ప్రచారం?

**అంబేద్కర్** ఆశయ సాధన కోసం ఆయన కలలు కన్న రాజ్యాన్ని తీసుకురావడం కోసం పాలకులు పాటుపడాలి. అంతేకాని అంబేద్కర్‌కి జరిగిన అవమానంపై చర్చలు. ప్రసంగాలు చేయడం ఆయన్ని అవమానించిందంటు కాంగ్రెస్ పార్టీపై ఆపార్టీ నాయకులపై పదేపదే విమర్శలు చేయడం ఎందుకు? ఇప్పుడు అంబేద్కర్ లేదు ఆయన్ని అవమానించారంటు ప్రచారం చేస్తున్న నెహ్రూ లేదు. మరి ఎందుకీ రాద్ధాంతం?తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవటానికి ప్రజల దృష్టిని మరల్చడానికి కాకపోతే.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సంయమనం పాటించండి

**భారత్** పాకిస్థాన్ యుద్ధం వాతావరణం జరుగుతున్న వేళలోఅఖండ భరతావని మన వీరజవానులకు అశేష ప్రశంసలు మన ప్రభుత్వం శ్రీ మోదీజీ నాయుకత్వంలో ఉగ్ర పిశాచిమూకలకు సరియైన ధీటు సమాధానం చెబుతూన్న సమయములో ఎందుకో తమ ఉనికిని చాటుకునేందుకు కొంతమందినాయకులు,సెలబ్రిటీలు,సూడో సెక్యూలరిస్టులు, మతి భ్రమించిన మతోన్మాదులు ఇష్టం వచ్చినట్లు నోటి నాలుకనాలేదా తాటిపట్టా అన్నట్లు వాగుతున్నారు. తండ్రిని కోల్పోయిన పిల్లలూ, భర్తలను కోల్పోయిన భార్యలు, బంధు మిత్రులను కోల్పోయిన వారి రోదనలు దేశమొత్తం వినేటప్పుడు మీ చెవులలో సీసం ఏమైనా పడిందా అనే సందేహం కలగక పోదు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### అంతా ప్రచారం కోసమే

కేంద్రంలో పనిచేస్తున్న బిజెపి తమ భవిష్యత్తు కోసం గతాన్ని తవ్వుతున్నారు. అంబేద్కర్‌కి జరిగిన అవమానం గురించి చర్చలు. ప్రసంగాలు చేస్తూ ఆయన్ని అవమానించిందంటు కాంగ్రెస్ పార్టీని ఆ పార్టీ నాయకులను తరచు విమర్శిస్తున్నారు. నానాయాగీ చేస్తూ ఇష్టమొచ్చినట్టు వాగుతున్నారు. ఏనాడో మరణించిన అంబేద్కర్, నెహ్రూల పేర్లమీద రాజకీయాలు చేస్తూ లబ్ధిపొందాలని చూస్తున్నారు. ఏదో ఒక ఎన్నికల్లో ప్రజలు వారిని ఓడించకమానరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### యుద్ధాన్ని పరిపూర్ణం చేయాలి

**పాకిస్థాన్** కొని తెచ్చుకున్న యుద్ధాన్ని భారత్ పరిపూర్ణం చేయడానికి ఇదే తగిన సమయం. పాకిస్తాన్ ఆక్రమించుకున్న కాశ్మీర్‌లోని భారత్ భూభాగాన్ని సంపూర్తిగా తిరిగి భారత్ అదుపులోకి తెచ్చుకోవాలి. ఉగ్రదేశాన్ని పనిలో పనిగా మరో ఏభై సంవత్సరాలు కోలుకోలేని విధంగా వారి సైనిక స్థావరాలను, ఆయుధ సామాగ్రిని ధ్వంసం చేయాలి. భారత్ పేరు వింటేనే గుండెల్లో దడపుట్టాలి. పనిలో పనిగాపాక్ సరిహద్దు ప్రాంతమైన బెలూచిస్తాన్ కూడా తన స్వతంత్రతను చాటుకోడానికి ముమ్మరంగా కృషి చేస్తోంది. ఉగ్రవాదులను కని, పోషించి భారత్ మీదకు ఉసిగొల్పిఅమాయకులను విచక్షణారహితంగా హత మారుస్తున్న పాపిష్టి దేశానికి తగిన గుణపాఠం చెప్పడానికి ఇదే మంచి తరుణం.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### తాగునీటి కొరత

ఏపిలో కొన్ని జిల్లాలలో పగటి ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతున్నది. వృద్ధులు, రోగులు ఏ మాత్రం తోడు లేకుండా వెళ్లరాదు. బస్ షెల్టర్లలో కొన్ని చోట్ల పెట్టిన శాలలు అక్కడ కార్యకర్త లేకపోవడం,నీరు బిందెలలో లేక ఉంటున్నవి. కార్పొరేషన్ అధికార్లు లేదా సంస్థల ప్రతినిధులు దృష్టి పెట్టాలి. కొన్ని చోట్ల స్వచ్ఛంద సంస్థలు కూడా కొన్ని ఏర్పాటు చేస్తున్నారు. వారి సహాయం కూడా నీరు ఇచ్చేందుకు కోరవచ్చు .ప్రజలు ఎక్కువగా వచ్చే కార్యాల్లో కూడా కుండలో నీరు ఇస్తే కొంత ఉపశమనం కల్గి ఓపికతో ఉంటారు. కొన్ని చోట్ల తాగునీటి కటకట ప్రజలను పీడిస్తున్న సంగతి ప్రభుత్వాలకు తెలుసు. అయినా ఏమీ చేయకుండా ఉంటున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని వారు మాకెందకు అనే ఆలోచన వస్తుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'ధరల' మధ్య నలుగుతున్న రైతులు!

**ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం సొంత భూమి రైతుకు నామమాత్రపు మిగులు ఉంది. కౌలురైతుకి పెట్టుబడి కూడా రాదు. కనీసం 6 క్వింటాళ్ల దిగుబడి వస్తేనే రైతుకు మిగులు ఆదాయం ఉంటుంది. క్వింటాల్‌కు 12 వేలు న్యాయమైన మద్దతు ధరగా ఉంటుంది. ఏపంట రైతు అయినా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉద్దేశ పూర్వ కంగానే పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి, వాటికి చట్టబద్ధత కల్పించటం లేదు. సేద్యపు ఖర్చులు తగ్గే విధా నాలు అమలు జరపటం లేదు. సేద్యాన్ని నష్టదాయకంగా మార్చి వ్యవసాయం దండగ అనే అభిప్రాయం ఏర్పడేలా చేసి చిన్న, సన్నకారురైతులు, తమభూములను కార్పొ రేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకి స్తూ, పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని రైతాంగం ఉద్యమించాలి.**

బొల్లిముంతసాంబశివరావు

భారతదేశంలో వ్యవసాయం గ్రామీణ ప్రజల ముఖ్యమైన జీవనోపాధి. సేద్యం ద్వారా రైతాంగం వివిధ పంటలు పండించి దేశప్రజల ఆహార అవసరాలు తీరుస్తున్నారు. సేద్యం ముందుకు సాగాలంటే రైతాంగానికి ప్రభుత్వం సహకారం అవసరం. సేద్యపు ఖర్చులు తగ్గేలా చర్యలు తీసుకోవటం, పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించటం, ప్రభుత్వసంస్థల ద్వారా కొనుగోళ్లు చేయటం ద్వారా రైతాంగానికి సహకారం అందుతుంది. నేటి పాలకులనుంచి రైతాంగానికి అలాంటి సహకారం అందటంలేదు. రైతాంగం పండించే ఏ పంటకు న్యాయమైన ధర లభించకపోగా, కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా లభించక నష్టపోతున్నారు. వివిధ పంటల మద్దతు ధరలు, బహిరంగ మార్కెట్లో లభిస్తున్న ధరలే అందుకు నిదర్శనం. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో ఐదు లక్షల ఎకరాల్లో మిర్చి పంటను రైతులు సాగుచేశారు. 2023-24 సంవత్సరంతో పోలిస్తే, 2024-25 సంవత్సరంలో 2.13 లక్షల ఎకరాల దాకా పంట సాగుతగ్గింది. అయినా భారతదేశం మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో 45.6శాతం కలిగి ఉంది. ఎకరాకు ఖర్చు దాదాపు 2 లక్షలపైగాఉంది. సగటు దిగుబడి 20 క్వింటాళ్లు. ధర పతనం వల్ల నష్టంభయంతో రైతులు సాగు చేసే భూమి విస్తీర్ణం తగ్గించారు. గతరెండు వార్షిక సంవత్సరాల్లో క్వింటాల్ 20వేల దాకా ధర పలికిన మిర్చికి నేడు 10 వేలు కూడా ధర రావటంలేదు. కేంద్రప్రభుత్వం క్వింటాల్‌కు 11,781 రూపాయల మద్దతు ధర నిర్ణయించింది. ఆ ధరకు కూడా వ్యాపారులు కొనుగోలు చేయటంలేదు. ప్రస్తుత ధరప్రకారం రైతుకి పెట్టినపెట్టుబడి కూడా రాక నష్టపోతున్నాడు.కూటమి ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్రానికి లేఖ రాయటం తప్ప ఎటువంటి చేయూతను అందించలేదు. క్వింటా మిర్చికి 18 వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని రైతాంగంకోరుకుంటున్నారు. భారతదేశంలో పత్తిసాగు 1,30,61,000 హెక్టార్లతో ప్రపంచంలో మొదటిస్థానంలో ఉంది. ఇది ప్రపంచ పత్తి సాగులో 40 శాతం. ఆంధ్రప్రదేశ్‌లో 8లక్షల, 21వేలఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తున్నారు. ఎకరాకు కౌలుతో 50 వేల దాకా సేద్యపు ఖర్చుఉంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే 10 క్వింటాళ్ల దాకా దిగుబడి వస్తుంది. ప్రస్తుతం దేశంలో సగటు దిగుబడి 5 క్వింటాళ్లుగా ఉంది. భారతదేశ పత్తి సాగులో ఏపీ 12.6 శాతం కలిగి ఉంది. క్వింటాళ్ల ఉత్పత్తి ఖర్చు9,000 వేలుగా అనేక మంది వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 7,521 రూపాయలు. మద్దతుధర ఉత్పత్తి ఖర్చు కన్నా తక్కువగా ఉంది. వ్యాపారులు ఆరేటుకి కూడా కొనటంలేదు. సిసిఐ పత్తి కొనుగోళ్లు జరపటంలేదు. ఫలితంగా పత్తిరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దేశంలోని రైతుల బలవన్మరణాల్లో అప్పుల్లో కూరుకుపోయిన పత్తిరైతులే ఎక్కువగా ఉన్నారు. దేశంలో పసుపుసాగు లక్షా, 86 వేల హెక్టార్ల జరుగుతున్నది. తెలంగాణ 45 వేల ఎకరాల్లో, ఆంధ్రప్రదేశ్‌లో 83,540 ఎకరాల్లో రైతాంగం సాగు చేస్తున్నారు. పసుపు ఎగుమతి ద్వారా 1,876 కోట్ల ఆదాయం వస్తుంది. పసుపు ఎకరా ఖర్చు కౌలుతో లక్షా,25 వేల రూపాయలపైగా ఉంది. 50 క్వింటాళ్లదాకా వచ్చే పచ్చి పసుపు ఉడకబెడితే 16క్వింటాళ్ల ఎండిన పసుపు దిగుబడివస్తుంది. మూడు సంవత్సరాల క్రితం క్వింటాలుకు 15 నుంచి 18 వేల ధర లభించింది. పసుపు ధర నేడు గణనీయంగా తగ్గింది. పసుపురైతుల ఆందోళన ఫలితంగా కేంద్రం పసుపుకు 12వేల మద్దతు ధరప్రకటించింది. దుగ్గిరాల పసుపు మార్కెట్లో 11 వేలలోపు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఈరేటు వల్ల రైతుకు పెట్టిన



పెట్టుబడి కూడారాదు. విదేశీమారక ద్రవ్యాన్ని అందించే పసుపు రైతులను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఆదుకునే చర్యలేవి తీసుకోలేదు.నష్టాల్లో కూరుకు పోతున్న పసుపురైతులు సేద్యం నుంచి వైదొలగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దేశంలో 3 లక్షల, 80 వేలహెక్టార్లలో వేరుశనగ పంటను రైతులు సాగు చేస్తున్నారు.2020-21 లెక్కల ప్రకారం 8.70 లక్షలహెక్టార్లలో వేరుశనగను రైతులు సాగుచేస్తున్నారు. ఎకరాసాగు 25 వేలు. కౌలు రైతుకి అదనంగా మరో 12వేలు ఖర్చు ఉంది. వాతావరణం అనుకూలిస్తే 5 లేక 6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర6,783 రూపాయలు. ఈ మద్దతు ధరతో రైతుకు పెట్టుబడి కూడా రాక నష్టపోతున్నాడు. ఫలితంగా వేరుశనగసాగు తగ్గుతూ ఉంది. వేరుశనగతోపాటు నూనెగింజల ఉత్పత్తి దేశంలో తగ్గటంతో పెద్దఎత్తున నూనెలు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశంలో మొక్కజొన్నసాగు 2024-25లో కోటి, 10లక్షల, 50 వేల హెక్టార్లగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 3.01 లక్షలహెక్టార్లు, తెలంగాణలో 6లక్షల హెక్టార్లకు పైగా రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్నారు. ఎకరాకు కౌలుతో సహా 45వేల దాకా ఖర్చుగా ఉంది. సగటు దిగుబడి ఎకరాకు 20క్వింటాళ్లు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 2,225 రూపాయలు. రైతుకు వచ్చే ఆదాయం 44,500రూపాయలు. అంటే రైతుకు పెట్టుబడి మాత్రమేవస్తుంది. నేడు పంట చేతికి వచ్చిన తరుణంలో వ్యాపారులు 2 వేలకుమించి కొనుగోలు చేయటంలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్లు ప్రారంభించలేదు. ప్రస్తుత ధరలతో రైతులు నష్టపోతున్నారు. దేశంలో జొన్నసాగు 50లక్షల, 40 వేల ఎకరాలు. ఆంధ్రప్రదేశ్లో 4లక్షల, 25 వేల ఎకరాలు. ఎకరా సేద్యపు ఖర్చు 25 వేలతో పాటు కౌలురైతుకి అదనంగా 15వేలు ఖర్చుగా ఉంది. సగటు దిగుబడి 18 క్వింటాళ్లు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 3,371 రూపాయలు. ఈ ధరకు కొనుగోలు చేస్తే రైతుకి కొంతమిగులు ఆదాయం వస్తుంది. ప్రైవేట్ వ్యాపారులు 2250 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఈధరవల్ల రైతుకు పెట్టుబడి మాత్రమే వస్తుంది. కుటుంబ శ్రమ విలువను నష్టపోతున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో కంది 12లక్షల ఎకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ఎకరా సేద్యపు ఖర్చు 20 వేలతోపాటు కౌలు ఖర్చు అదనం. సగటు దిగుబడి 5క్వింటాళ్లు. మద్దతు ధర7,550 రూపాయలు. వ్యాపారులు కొనుగోళ్లు చేస్తున్నది 6,500.ప్రభుత్వం కొనుగోళ్లు చేయక, వ్యాపారులు తక్కువ ధర ఇవ్వటంతో కందిరైతులు నష్టపోతున్నారు. కంది పంటకు10 వేలు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో వరిసాగు విస్తీర్ణం 30.4 లక్షల ఎకరాలు. కౌలుతో 50 వేలు సేద్యపు ఖర్చు. సగటు దిగుబడి 25 క్వింటాళ్లు. మద్దతుధర 2300 రూపాయలు. మద్దతు ధర ప్రకారం57 వేల ఆదాయం వస్తుంది. 25 క్వింటాళ్ల కన్నా తక్కువ దిగుబడి వచ్చేవారికి పెట్టుబడి కూడా రాదు. నేడు రబీ ధాన్యం క్వింటాల్ 1750 రూపాయలకు మాత్రమే వ్యాపారులు కొంటున్నారు. వరికిమద్దతు ధర3వేలు ప్రకటించి కొనుగోలుచేసే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్లో 13 లక్షల ఎకరాల్లో, తెలంగాణలో 8.13 లక్షలఎకరాల్లో రైతులు పెసర పంట సాగు చేస్తున్నారు. ఎకరా పంట సేద్యపు ఖర్చు 20 వేలు. కౌలు రైతులకు అదనంగా పదివేలు ఖర్చు ఉంది. సగటు దిగుబడి 5క్వింటాళ్లు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 8,682 రూపాయలు. బహిరంగ మార్కెట్లో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నది 6,533 రూపాయలు. కొన్నిప్రాంతాల్లో 4,100 రూపాయలకు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం సొంత భూమి రైతుకు నామమాత్రపు మిగులు ఉంది. కౌలురైతుకి పెట్టుబడి కూడా రాదు. కనీసం 6 క్వింటాళ్ల దిగుబడి వస్తేనే రైతుకు మిగులు ఆదాయం ఉంటుంది. క్వింటాల్‌కు 12 వేలు న్యాయమైన మద్దతు ధరగా ఉంటుంది. ఏపంట రైతు అయినా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉద్దేశ పూర్వకంగానే పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి, వాటికి చట్టబద్ధత కల్పించటం లేదు. సేద్యపు ఖర్చులు తగ్గే విధానాలు అమలు జరపటం లేదు. సేద్యాన్ని నష్టదాయకంగా మార్చి వ్యవసాయం దండగ అనే అభిప్రాయం ఏర్పడేలా చేసి చిన్న, సన్నకారురైతులు, తమభూములను కార్పొ రేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని రైతాంగం ఉద్యమించాలి. ●

# మద్యపాన వ్యసనమే జీవితాలకు పెనుశాపం!

బుగ్గన మధుసూదనరెడ్డి

ఏ ప్రభుత్వాలకైనా అంతిమంగా చీప్ లిక్కర్ ద్వారా మాత్రమే అధికంగా, సరిపడినంత ఆదాయ వనరులు లభించేది. అందుకే ఇబ్బడి ముబ్బడిగా ఆదాయ వనరులు సమాకూర్చిపెట్టే ఈ చీప్ లిక్కర్ వ్యాపారం నిర్వహించే షాప్‌లపై ప్రభుత్వాలకు ఎనలేని మోజు, అమితాశక్తి. ఇది ఇలా వుంటే ప్రజలకు మాత్రం ఈ మద్యపానం సేవించడం అనే ఈ వ్యసనమే వారి జీవితాలకు ఒక గుడిబండలాగా, పెనుశాపంగా పరిణమిస్తున్నది. ఎందుకంటే రాష్ట్ర జనాభాలో దాదాపు 60శాతం ప్రజలు మద్యపాన ప్రియులే. వీరికి టైమ్‌కు భోజనం లేకున్నా పర్వాలేదు, ఒక బాటిల్ మందుకు మాత్రం కరవు ఉండకూడదు. అంతగా వీరి జీవితాలు మద్యం సేవనంతో పెనవేసుకుపోయాయి అనే మాట అక్షర సత్యం. మన ప్రజలకు వున్న ఈ బలహీనతే మద్యం షాప్ యజమానుల పాలిట ఒక కల్పవృక్ష ంలా, వరంలా, కాసులు ఆర్జించి పెట్టె ఓ బ్రహ్మాస్త్రంలా పరిణమించింది. కాని ఇక్కడ ప్రభుత్వాల ఆలోచన మద్యం ధరలను 20 శాతం మేర పెంచితే ప్రజలు మద్యం స్వీకరించడం తగ్గిస్తారు అని, కాని వాస్తవానికి అది ఒక కలలో మాట. ఎందుకంటే ప్రజలకు ఆ రేట్లు భరించే స్థోమత లేకపోయిన ఎలాగోలా అప్పు చేసి పప్పు కూడు అంటారే ఆ తరహాలో చివరకు బరితెగించి ఆ వక్రదారిలో పయనించి మరీ మద్యాన్ని కొనుగోలు చేస్తారు తప్ప వెనుకంజ వేయరు అనేది ఎవరు కాదనలేని జగమెరిగిన సత్యం. ఏదిఏమైనా ప్రజలకు వున్న ఈ అతి పెద్ద దగుల్బాజీ వ్యసనమే వారి జీవితాలకు ఒక శనిలాగా, ఒక తప్పు సరిదిద్దుకోలేని కార్యంలా పరిణమించడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. అయితే ప్రజలు ఈ అనారోగ్య పరిస్థితులు కొని తెచ్చుకోవడంపై ప్రభుత్వాలను నిందించి ఏమి ప్రయోజనం? ముందు మద్యం మైకంలో పీకలదాక కూరుకుపోయిన మన ప్రజలలో జ్ఞానోదయం కావాలి. వారు మద్యం వ్యసనం నుంచి బయట పడనంతవరకు ఇలా మద్యం ఏరులై పారుతూనే ఉంటుంది. దీంతో ఇటు చీప్ లిక్కర్ షాప్ యజమానులకు కోట్లాది రూపాయల ఆదాయలు, అటు ప్రజల జేబులకు ఏమో భారీస్థాయిలో చిల్లులుపడటం తథ్యం. ఏమైన మన ప్రజలు ఈ మద్యం మత్తును వీడలేరు. అటు చీప్ లిక్కర్ షాప్ యజమానులకు ఈ మద్యం వ్యాపారమే బంగారు గుడ్లు పెట్టే బాతు లాంటిది. ఇంతకు మించి వారికి వేరే దారిలో భారీ ఆదాయం పొందే అవకాశం లేదు కాక లేదు. ఎప్పుడు ఇంకెప్పుడు మారతారు ఈ వెలం వెర్రి జనం,వీరు ఎప్పటికి మద్యం చేతిలో కీలుబొమ్మలే,బానిసలే తప్ప ప్రజలు మాత్రం నిన్ను వదలను బొమ్మాలి అన్నట్లుగా మద్యాన్ని బంగారు పళ్లెంలో పెట్టుకొని మరీ ఆహ్వానిస్తారు తప్ప తమ కుటుంబాలను అధోగతి పాలు చేసే ఆ చెడు వ్యసనాన్ని మాత్రం వదలరు గాక వదలరు. అదే మన ప్రజాస్వామ్యం చేసుకొన్న అత్యంత దురదృష్టకరమైన ఘట్టం, పరిణామం ఏమి చేస్తునురా సోమలింగం!. ●

# బహుళ సంక్షోభాల నుంచి ఏదీ గట్టెక్కే మార్గం?

డి జె మోహన రావు

మహమ్మారి అనంతర ప్రపంచం, పెరుగుతున్న వాతావరణ మార్పుల ప్రభావాలు, అస్థిరమైన భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆర్థిక అనిశ్చితులు ఇలా అనేక సవాళ్లతో మానవాళి సతమతమవుతోంది. ఈ సంక్లిష్ట పరిస్థితుల నడుమ, ఐక్యరాజ్యసమితి ఆర్థిక సామాజిక వ్యవహారాల విభాగం, ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయ ప్రపంచ అభివృద్ధి ఆర్థిక పరిశోధనా సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన ప్రపంచ సామాజిక నివేదిక 2025 ఒక కీలకమైన హెచ్చరికను జారీ చేసింది. సమాజాల అంతర్గత స్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఈ నివేదిక స్పష్టం చేసింది. పెరుగుతున్న అసమానతలు, ఉద్యోగ అభద్రత, సమాజంలో సన్నగిల్లుతున్న నమ్మకం వంటి అంశాలు ప్రపంచ సామాజిక జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఇవి పెను ముప్పుగా పరిణమించాయని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచం ప్రస్తుతం బహుళ సంక్షోభాల యుగంలో చిక్కుకుందని, ఈ స్థితి నుండి బయటపడటానికి తక్షణమే ఒక సమగ్రమైన, పునరుద్ధరించిన ప్రపంచ విధాన ఎజెండా అవసరమని నివేదిక గట్టిగా నొక్కిచెప్పింది. ప్రపంచ జనాభాలో 60శాతం మంది తమ ఆర్థిక భవిష్యత్తుపై నమ్మకం లేక, అభద్రతతో జీవిస్తున్నారు. 69 కోట్లకు పైగా ప్రజలు ఇంకా తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, దాదాపు అన్ని దేశాలలో (మూడింట రెండు వంతులలో) ఆదాయ అసమానతలు పెరుగుతున్నాయి. ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన 1శాతం మంది జనాభా, దిగువన ఉన్న 95శాతం మంది కంటే ఎక్కువ సంపదను కలిగి ఉన్నారు. ఇది సంపద కేంద్రీకరణ ఏ స్థాయిలో ఉందో, సమాజంలో చీలిక ఎంత లోతుగా ఉందో తెలియజేస్తుంది. ఇక ఉపాధి, జీవనోపాధి అభద్రత విషయంలో దశాబ్దాలుగా పేదరిక నిర్మూలనలో కొంత పురోగతి సాధించినప్పటికీ, చాలా మంది ప్రజలు ఇంకా పేదరికపు అంచున బతుకుతున్నారు. వారికి స్థిరమైన ఉద్యోగాలు లేవు, తగినంత ఆదాయం సంపాదించడంలో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా, దక్షిణాసియా వంటి ప్రాంతాలలో అనధికారిక, అభద్రత ఉద్యోగాలు ప్రబలంగా ఉన్నాయి. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, సామాజిక భద్రత, గౌరవం,భవిష్యత్తు పట్ల నమ్మకం వంటి అంశాలను కూడా ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వాలు, రాజకీయ సంస్థలు, ఇతర ప్రజా సంస్థల పట్ల ప్రజలలో నమ్మకం వేగంగా తగ్గుతోంది. సగానికి పైగా ప్రపంచ జనాభా ఈ అపనమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు సమాచారం వ్యాప్తి, డిజిటల్ అంతరం, పాలనా వైఫల్యాలు, అవినీతి వంటివి ఈ అపనమ్మకాన్ని మరింత పెంచుతున్నాయి. వివిధ సామాజిక వర్గాల మధ్య పెరుగుతున్న ధ్రువణత, నమ్మకం తగ్గడం సామాజిక ఐక్యతకు, సుపరి



పాలనకు పెను సవాలుగా మారింది. వాతావరణ వైపరీత్యాలు, సంఘర్షణలు వంటి బాహ్య కారకాలు ఇప్పటికే ఉన్న సామాజిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. 2024లో ప్రతి ఐదుగురిలో ఒకరు వాతావరణ వైపరీత్యాన్ని ఎదుర్కొన్నారు, ప్రతి ఏడుగురిలో ఒకరు సంఘర్షణ ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఇది వారి జీవితాలను, అభివృద్ధి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఈ తీవ్రమైన, పరస్పరం ముడిపడి ఉన్న సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రస్తుత విధానాలు, గతంలో విజయవంతమైనవిగా భావించిన ఆర్థిక నమూనాలు సరిపోవని నివేదిక తేల్చిచెప్పింది. కేవలం ఆర్థిక వృద్ధిపై దృష్టి సారించడం సరిపోదు. సామాజిక ప్రగతిని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలంటే ఒక సమగ్రమైన, మానవ కేంద్రీకృత విధానం అవసరం. ఈ సమగ్ర సామాజిక ప్రగతి సాధన కోసం నివేదిక ఒక కొత్త విధాన ఏకాభిప్రాయాన్ని ప్రతిపాదించింది. ఇది మూడు ఆధార సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరికీ వారి అవసరాలను బట్టి అవకాశాలు కల్పించడం నిర్ధారించాలి. సామాజిక చలనశీలతను పెంపొందించడం, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక సేవల అందుబాటులో ఉన్న అంతరాలను తగ్గించడం దీని లక్ష్యం. వివక్షతకు గురి చేయబడిన వర్గాలను సమాజంలో సంపూర్ణంగా చేర్చడం, ప్రగతిశీల పన్ను విధానాలు, సంపద పునఃపంపిణీ ద్వారా సామాజిక న్యాయం సాధించడం దీని అంతిమ లక్ష్యం. నిరుద్యోగ భృతి, అనారోగ్య సెలవులు, పెన్షన్ పథకాలు వంటి సార్వత్రిక సామాజిక భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేయడం, బలోపేతం చేయడం ద్వారా ప్రజలను ఆర్థిక అనిశ్చితి నుండి రక్షించడం. శ్రామిక మార్కెట్లలో అనిశ్చితి తగ్గించడం, కార్మికులకు సరైన వేతనాలు, మంచి పని పరిస్థితులు, గౌరవప్రదమైన, సురక్షితమైన ఉద్యోగాలు కల్పించడం ముఖ్యం. ప్రభుత్వాలు, సంస్థలపట్ల ప్రజలలో నమ్మకాన్ని తిరిగి నిర్మించడం దీనికి కీలకం. వివిధ సామాజిక సమూహాలు, తరగతుల మధ్య వారధి నిర్మించాలి. ఉమ్మడి లక్ష్యాలు సాధన అందరూ కలిసి పనిచేయాలి. నిర్ణయ ప్రక్రియలలో పౌరులు,ముఖ్యంగా అట్టడుగు వర్గాలవారు భాగస్వామ్యం పెంచడం వారి గొంతులు వినడం సంఘీభావం బలోపేతం చేస్తుంది. ఈ మూడు సూత్రాలను ఆచరణలో పెట్టడానికి, ప్రస్తుత సంక్షోభాలను పరిష్కరించడానికి నివేదిక పలుకీలక విధానాలను సూచించింది. విద్య, ఆరోగ్యం, నాణ్యమైన పని అవకాశాల కల్పనలో ప్రభుత్వాలు భారీగా పెట్టుబడులు పెట్టాలి. ఆదాయ, సంపద అసమానతలను తగ్గించడానికి ప్రగతిశీల, పునఃపంపిణీ పన్ను విధానాలు అమలు చేయాలి. ధనిక వర్గాలు, పెద్ద సంస్థలపై పన్ను రేట్లు పెంచి, పన్నుఎగవేతను అరికట్టాలి. అందరికీ వర్తించే బలమైన సార్వత్రిక సామాజిక రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసి, బలోపేతం చేయాలి. కార్మికుల హక్కులను బలోపేతం చేయాలి. కనీస వేతనాలు పెంచాలి. సురక్షిత పని పరిస్థితులు కల్పించాలి. సాంకేతిక మార్పుల నేపథ్యంలో కార్మికులకు తిరిగి శిక్షణ ఇవ్వాలి. ప్రభుత్వ, ప్రజా సంస్థలను మరింత సమ్మిళితంగా, పారదర్శకంగా, జవాబుదారీగా మార్చాలి.అవినీతిని అరికట్టడానికి బలమైన చట్టాలు, సంస్థలు అవసరం. నిర్ణయ ప్రక్రియలలో పౌరులు, పౌర సమాజం భాగస్వామ్యాన్ని పెంచాలి. మార్కెట్లలో ఏకస్వామ్యాలను నియంత్రించి పోటీని ప్రోత్సహించాలి. అంతర్జాతీయ సహకారం. వాతావరణ మార్పులు, మహమ్మారులు వంటి ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి దేశాల మధ్య సహకారం, సమన్వయాన్ని బలోపేతం చేయాలి.అభివృద్ధి చెందుతున్న దేశాలకు మద్దతు ఇవ్వాలి. పర్యావరణపరంగా స్థిర మైన అభివృద్ధి నమూనాలను ప్రోత్సహించాలి, పర్యావరణ న్యాయాన్ని పాటించాలి. ●

12-5Pg5.qxd:12-5Pg5.qxd 1/1/02 6:24 AM Page 1



# ఉక్రెయిన్‌తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధం

## యుద్ధం ముగింపుపై రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, మే 11:** ఉక్రెయిన్‌తో మూడేళ్లకుపైగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకడానికి కీవ్‌తో ప్రత్యక్ష చర్చలకు తాము సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఈ చర్చలు ఇరు దేశాల్లో శాశ్వత శాంతిని నెలకొల్పేలా ఉండాలన్నారు. ఈ మేరకు ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల చర్చలకు ఆయన ప్రతిపాదించారు. ఎటువంటి ముందస్తు షరతులు లేకుండా కీవ్ ప్రత్యక్ష చర్చలను తిరిగి ప్రారంభించాలని తాము కోరుతున్నట్లు పుతిన్ ఆదివారం ప్రకటించారు. గురువారం ఇస్తాంబుల్ వేదికగా చర్చలు జరపాలని ఉక్రెయిన్ అధికారులను పుతిన్ కోరారు. ఈ విషయమై తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో మాట్లాడతానని అన్నారు. ఈ చర్చల ద్వారా పూర్తిస్థాయి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తాము మానవతా దృక్పథంతో ఉక్రెయిన్‌కు చెందిన ఇంధన వనరులపై దాడులను ఆపేశామని, ఈస్టర్ కాల్పుల విరమణ, 'విక్టరీ డే' కాల్పుల విరమణ వంటివి ప్రకటించామని చెప్పారు. అయినప్పటికీ ఆ సమయాల్లో ఉక్రెయిన్ ఈ ఒప్పందాలను ఉల్లంఘించి 524 వైమానిక డ్రోన్‌లు, 45 సముద్ర డ్రోన్లు, అనేక పాశ్చాత్య క్షిపణులతో రష్యాపై దాడి చేసిందని ఆరోపించారు. తమ సైన్యం కీవ్ దాడులను తిప్పికొట్టిందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటే ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఆలోచనలను విరమించుకోవాలని, తాము ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాల నుంచి వారి బలగాలను ఉపసంహరించుకోవాలని పుతిన్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన కొత్తలో ఇరు దేశాలు సంధి కోసం ముసాయిదా ఒప్పందాన్ని చేసుకున్నాయి. నాటి ఒప్పందం గురించి పుతిన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. అప్పట్లో సంధి చర్చలు విరమించుకుంది తాము కాదని.. ఉక్రెయిన్ వాటి నుంచి వైదొలిగిందన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రయత్నాలను చేసినందుకుగాను అమెరికా, భారత్, చైనా, బ్రెజిల్, ఇతర మధ్యప్రాచ్య, ఆఫ్రికన్ దేశాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు. కాగా రష్యాతో పూర్తిస్థాయి, బేషరతు కాల్పుల విరమణకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్, దాని మిత్రపక్ష దేశాలు శనివారం వెల్లడించాయి. సోమవారం నుంచి కనీసం 30 రోజులు కాల్పుల విరమణను పాటించేలా ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చాయి. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఫ్రాన్స్,జర్మనీ, పోలండ్, బ్రిటన్ దేశాల అధినేతలు సమావేశమై చర్చలు జరిపారు. సంధికి అంగీకరించి, శాంతి చర్చల ప్రక్రియ ప్రారంభమయ్యేలా రష్యాపైనా ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ మేరకు నాలుగు దేశాల నేతలు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

**రష్యాతో ప్రత్యక్ష చర్చలకు సిద్ధం : ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ**

**కీవ్, మే 11:** రష్యా అధినేత పుతిన్‌తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. ఇస్తాంబుల్ వేదికగా చర్చలకు పుతిన్ ఆహ్వానాన్ని నేరుగా ఆయన ప్రస్తావించలేదు. కానీ, 'ఎట్టకేలకు రష్యా యుద్ధం ముగింపే విషయాన్ని పరిశీలిస్తోంది' అని పేర్కొన్నారు. చాలా రోజుల నుంచి ఇందుకోసమే ప్రపంచం మొత్తం ఎదురుచూస్తూందన్నారు. యుద్ధం ముగింపులో మొదటి అడుగు కాల్పుల విరమణే అని పేర్కొన్నారు. ఈ మారణకాండను ఒక్కరోజు కూడా కొనసాగించడంలో అర్థం లేదు. రష్యా కాల్పుల విరమణ ధ్రువీకరణ కోసం ఎదురుచూస్తున్నాం. రష్యా ప్రతినిధులను కలిసేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. సోమవారం నుంచి మొదలయ్యే 30 రోజుల కాల్పుల విరమణను రష్యా ఉల్లంఘిస్తే మరిన్ని ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బ్రిటన్ ప్రధాని స్టార్మర్ సహా పలువురు యూరోప్ నాయకులు వెల్లడించారు. మరోవైపు కీవ్‌తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఈ మేరకు ఇస్తాంబుల్‌ను చర్చల వేదికగా ప్రకటించారు. ఈ చర్చల ద్వారా పూర్తిస్థాయి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తాము మానవతా దృక్పథంతో ఉక్రెయిన్‌కు చెందిన ఇంధన వనరులపై దాడులను ఆపేశామని, ఈస్టర్ కాల్పుల విరమణ, 'విక్టరీ డే' కాల్పుల విరమణ వంటివి ప్రకటించామని చెప్పారు.

# కాశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, మే 11:** భారత్, పాకిస్థాన్ వివాదంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించి రెండు దేశాలతో కలిసి కశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. ప్రస్తుత సంఘర్షణతో మరణాలు, విధ్వంసం తప్పే ఏమీ లేవని రెండు దేశాల నాయకత్వాలు అర్థం చేసుకున్నందుకు గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. ఘర్షణతో లక్షలాది మంది అమాయక ప్రజలు చనిపోవచ్చు. మీరు చారిత్రక నిర్ణయం తీసుకోవడానికి అమెరికా సాయం చేసినందుకు నాకు గర్వంగా ఉంది. మనం కేవలం చర్చించడమే కాదు. రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకుందాం. కశ్మీర్ విషయంలో పరిష్కారాన్ని కనుక్కోగలిగితే మీతో కలిసి పనిచేస్తాను అంటూ ట్రూత్ లో పోస్ట్ పెట్టారు నిజానికి ట్రంప్ తన తొలి విడత పాలనలో కూడా అప్పుడు కశ్మీర్ విషయంలో జోక్యం చేసుకోవాలని అనుకున్నారు. అప్పటి భారత్, పాకిస్థాన్ ప్రధానుల వద్ద కూడా ప్రస్తావించారు. కానీ అప్పుడు మన దేశం మూడో పక్షం జోక్యాన్ని తిరస్కరించింది. దీంతో ట్రంప్ ఆ విషయంలో పెద్దగా వ్యాఖ్యలు చేయలేదు. ఇప్పుడు మరోసారి ప్రతిపాదించారు. మరోవైపు, కాల్పుల విరమణ విషయంలో ఇరు దేశాలు అవగాహనకు వచ్చాయని ట్రంప్ తొలుత ట్రూత్ పోస్టులో ప్రకటించారు. ఆ తర్వాత భారత్ అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించింది. శనివారం మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు కాల్ చేశారు. ఆ తర్వాత కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5 గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అని విదేశాంగ శాఖ ప్రకటించింది. కానీ కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్ది గంటలకే పాక్ ఉల్లంఘించింది. జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు కనిపించాయి. దీంతో గగనతల రక్షణ వ్యవస్థల్ని ఉపయోగించి, వాటిని కూల్చేసింది సైన్యం. శ్రీనగర్‌లో పలు చోట్ల పేలుళ్లు సంభవించాయి. అఖ్నూర్, పింజార్, బారాముల్లా, అనంతనాగ్, బట్వారాలలో పాక్ డ్రోన్లను కూల్చేసింది.

# ఇక మిగిలింది పీఓకేను పాక్ అప్పగించడమే

## స్పష్టం చేసిన విదేశాంగశాఖ
## ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదని వెల్లడి




**న్యూఢిల్లీ, మే 11:** కశ్మీర్ విషయంలో తమకు చాలా స్పష్టమైన వైఖరి ఉందని విదేశాంగశాఖ మరోసారి స్పష్టం చేసింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ పీవోకే తిరిగి రావడం అనే ఒకే ఒక విషయం మాత్రమే మిగిలి ఉందని పేర్కొంది. కశ్మీర్ విషయంలో ఇంకేమీ మాట్లాడటానికి లేదని, ఉగ్రవాదులను అప్పగించడం గురించి పాకిస్థాన్ మాట్లాడితే, ఈ అంశంలో ఏమైనా మాట్లాడుకోవచ్చని తెలిపింది. కశ్మీర్ అంశంలో ఎవరూ మధ్యవర్తిత్వం వహించాలని కోరుకోవడం లేదని విదేశాంగశాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని విదేశాంగశాఖ మరోసారి స్పష్టం చేసింది. బహావల్‌పర్‌లోని జైషే మహమ్మద్ ప్రధాన కేంద్రాన్ని బలమైన ఆయుధంతో నేలమట్టం చేసినట్టు తెలిపింది. పాకిస్థాన్‌ను బలంగా, భారీగా, అత్యంత సుదూర ప్రాంతాల్లో దెబ్బతీశామని విదేశాంగశాఖ తెలిపింది. అటువైపు నుంచి బుల్లెట్లతో దాడి చేస్తే మనం బాంబులతో సమాధానం ఇచ్చామని పేర్కొంది. బహావల్‌పూల్, మురుద్కే, ముజఫర్‌బాద్ కేంద్రాలను నేలమట్టం చేశామని తెలిపింది. మే 10న పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్ని వర్షం కురిపించామని, 8 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశామని భారత్ తెలిపింది. ఈ నెల 7న ఉగ్ర స్థావరాలపై దాడులు చేశాక పాక్ డీజీఎంవోకు సమాచారం ఇచ్చామని, ఉగ్ర స్థావరాలపై దాడుల అనంతరం చర్చలకు సిద్ధమని చెప్పినట్టు విదేశాంగశాఖ పేర్కొంది. పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదని చెప్పింది. మే 10న పాకిస్థాన్ నుంచి చర్చలకు ప్రతిపాదన వచ్చిందని, రహిమ్యార్ ఖాన్ వైమానిక స్థావరం రన్‌వేను నేలమట్టం చేశామని విదేశాంగశాఖ తెలిపింది. భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణ అంశంపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చర్చలు జరిపారు. ఆ చర్చల సందర్భంగా జేడీ వాన్స్‌కు మోదీ ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పారట. భవిష్యత్తులో భారతగడ్డపై పాకిస్తాన్ ఏదైనా ఉగ్రవాద చర్యకు పాల్పడితే మేం ఊరుకోం. అది తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. మేం బలంగా ప్రతిస్పందిస్తాం అని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ తేల్చి చెప్పారంటూ అమెరికా ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. జేడీ వాన్స్‌కు మోదీ ఈ విషయాన్ని స్పష్టం చేసిన రోజు రాత్రే భారత్‌లోని 26 ప్రదేశాలపై పాకిస్తాన్ దాడికి దిగిందని కథనంలో పేర్కొన్నారు. ఈ దాడికి ప్రతిస్పందనగా వెంటనే పాకిస్తాన్‌లోని వైమానిక స్థావరాలపై భారత్ ప్రతిదాడులు చేసిందని గుర్తు చేసింది. భారత్ దాడులను పాకిస్తాన్ నిలువరించలేకపోయింది. పాకిస్తాన్ దాడులను భారత్ సులభంగా అడ్డుకోగలిగింది. సైనిక సంపత్తి, సాంకేతిక విలువలను సమతుల్యంగా వినియోగించడంలో భారత్ చాలా ముందంజలో ఉందని ఆపరేషన్ సిందూర్, తదనంతర పరిణామాలతో నిరూపితమైంది. ఈ అంశాల్లో భారత్‌తో సరితూగలేదనే విషయాన్ని పాకిస్తాన్ అర్థం చేసుకోవాలని భారత సైనిక వర్గాలు తెలిపాయి. మూడు లక్ష్యాలు సాధించిన భారత్‌మొత్తం మీద ఆపరేషన్ సిందూర్ ద్వారా మూడు కీలక లక్ష్యాలను సాధించామని భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. వీటిలో మొదటిది సైనిక లక్ష్యం. మట్టిలో కలిపేస్తాం ఉగ్రవాద స్థావరాలున్న బహావల్‌పూర్, మురీద్కే, ముజఫరాబాద్‌ను మట్టిలో కలిపేశామని ప్రధాని మోదీ ఇటీవలే ఆపరేషన్ సిందూర్ గురించి వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ నిర్వహించిన సైనిక ఆపరేషన్ విజయవంతమైంది.

# పాకిస్థాన్ కాల్పుల్లో బిఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఆర్మీ జవాను మృతి



**శ్రీనగర్, మే 11:** భారత్, పాక్ ఉద్రిక్తతలు వేళ అమెరికా సహా మరికొన్ని దేశాల దౌత్యంతో రెండు దేశాల అంగీకారంతో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కానీ కాసేపటికే పాకిస్థాన్ కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడింది. సరిహద్దులోని పలు ప్రాంతాలపైకి డ్రోన్లు ప్రయోగించింది. ఈ దాడుల్లో బీఎస్ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఆర్మీ జవాన్ మరణించారు. జమ్ములోని ఆర్ఎస్ పురా సెక్టార్‌లోని సరిహద్దు వెంబడి పాకిస్తాన్ జరిపిన సరిహద్దు కాల్పుల్లో BSF సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇంతియాజ్ మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. అయితే ఇంతియాజ్ అవుట్ పోస్ట్ వద్ద ధైర్యంగా నాయకత్వం వహిస్తూ అత్యున్నత ప్రాణం త్యాగం చేశారని ఒక సీనియర్ అధికారి తెలిపారు. బీఎస్ఎఫ్ కూడా ఇంతియాజ్ మరణించిన విషయాన్ని ప్రకటించింది. సరిహద్దు అవుట్‌పోస్టుకు నాయకత్వం వహించారు సబ్ ఇన్‌స్పెక్టర్ ఇంతియాజ్. 2025 మే 10వ తేదీన జమ్ములోని ఆర్ఎస్‌పురా ప్రాంతంలో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సరిహద్దు కాల్పుల సమయంలో ఆయన చేసిన అత్యున్నత త్యాగానికి వందనం చేస్తున్నాం. ఆయన కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి అండగా నిలుస్తాం అంటూ బీఎస్ఎఫ్ ప్రకటించింది. మరోవైపు, రాజస్థాన్‌కు చెందిన ఒక సైనికుడు పాకిస్థాన్ డ్రోన్ దాడి వల్ల జమ్ముకశ్మీర్‌లో మరణించారు. ఉధంపుర్ జిల్లాలోని వైమానిక స్థావరంపై ఇటీవల పాక్ దాడి చేసింది. ఆ సమయంలో డ్రోన్ శిథిలం తగిలి సురేంద్ర సింగ్ మోగా మరణించాడు. అయితే భారత వైమానిక దళం డ్రోన్‌లను విజయవంతంగా అడ్డుకున్నాయి. కానీ శిథిలాల వల్ల జవాన్ తీవ్ర గాయాలపాలై చనిపోయాడు. సురేంద్ర సింగ్ వీరమరణం పట్ల రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సోషల్ మీడియాలోసంతాపం వ్యక్తం చేశారు. ఉధంపుర్ ఎయిర్ బేస్‌లో తన జాతీయ భద్రతను నిర్వహిస్తూ, భారత ఆర్మీకి చెందిన సైనికుడు సురేంద్ర సింగ్ మోగా వీరమరణం పొందిన వార్త చాలా బాధాకరమం. వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని పోస్ట్ పెట్టారు.



# రావల్పిండిలోనూ గర్జించిన భారత్ సేన : రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, మే 11:** ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భాతర రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రక్షణమంతి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఉగ్రశక్తులకు భారత్ దీటుగా బదులిస్తుందన్నారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాదంపై పోరులో దృఢసంకల్పంతోపాటు మన సైనిక శక్తి సామర్థ్యాలను చాటిచెప్పిందన్నారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూర్చిందన్నారు. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని, కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసిందన్నారు.

# పుల్వామా దాడి మా పనే..

## పాక్ వాయుసేనాధికారి ఔరంగజేబ్ అహ్మద్




**ఇస్లామాబాద్, మే 11:** భారత్‌లోని జమ్మూ కశ్మీర్ లోని పుల్వామాలో 40 మంది పారా మిలిటరీ సిబ్బంది మరణానికి కారణమైన బాంబుదాడి వెనుక తమ హస్తం ఉందని పాక్ అంగీకరించింది. ఈ విషయాన్ని ఆ దేశ వాయుసేన ఎయిర్ వైస్‌మార్షల్ ఔరంగజేబ్ అహ్మద్ ప్రెస్‌మీట్‌లో అంగీకరించారు. దీంతో ఉగ్రవాదంతో తమకు సంబంధం లేదని ఇస్లామాబాద్‌లోని నేతలు చెబుతున్నవి మొత్తం కాకమ్మ కబుర్లే అని తేలిపోయింది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో డిజిఐఎస్‌పిఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి, నేవీ ప్రతినిధితో కలిసి ఔరంగజేబ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'పాక్‌కు చెందిన గగనతలం, భూభాగం, జల సరిహద్దులకు లేదా ప్రజలకు ముప్పుగా పరిణమిస్తే వాటిని ఎదుర్కొనేందుకు మేం రాజీ పడబోం. దానిని పట్టించుకోకుండా ఉండలేం. మా దేశానికి కట్టుబడి ఉంటాం. మా దేశ ప్రజల కీర్తి మొత్తం దళాల్లోనే ఇమిడి ఉండటంతో మేము ఎప్పుడూ దానిని నిలబెట్టుకుంటాం. పుల్వామాలో మా అద్భుతమైన ఎత్తుగడలను చూపించాం. మా కార్యదక్షత.. వ్యూహాత్మక చతురతను ఇప్పటికే ప్రదర్శించాం' అని వ్యాఖ్యానించారు. ఔరంగజేబ్ అహ్మద్ వ్యాఖ్యలతో పాక్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందన్న విషయం మరోసారి స్పష్టమైంది. నాడు పుల్వామా దాడిలో తమకు సంబంధం లేదని పాకిస్థాన్ ఎంత బుకాయించినా తాజాగా వాయుసేనాధికారి వ్యాఖ్యలతో వాస్తవం బయటకు వచ్చింది. తాజాగా పహల్గాం దాడిపై కూడా ఇలాగే స్పందిస్తోంది.

# ఆర్మీ అధికారి తండ్రికి అల్‌ఖైదాతో సంబంధాలు



**కరాచి, మే 11:** పాకిస్థాన్ సైన్యానికి చెందిన కీలక అధికారి, ఇంటర్‌సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తండ్రి గురించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారానికి చౌదరి నాయకత్వం వహిస్తుండగా, ఆయన తండ్రి సుల్తాన్ బషీరుద్దీన్ మహమూద్ ఒక అణు శాస్త్రవేత్త అని, అల్‌ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌తో సమావేశమై ఉగ్రవాదులకు అణ్వాయుధ పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి. సుల్తాన్ బషీరుద్దీన్ మహమూద్ పేరు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి చెందిన అల్‌ఖైదా ఆంక్షల కమిటీ ఉగ్రవాదుల జాబితాలో ఉంది. 2001 డిసెంబర్ 24, న అల్‌ఖైదా, ఒసామా బిన్ లాడెన్ మరియు తాలిబన్లతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై మహమూద్‌ను ఈ జాబితాలో చేర్చారు. ఉగ్రవాద చర్యలకు నిధులు సమకూర్చడం, ప్రణాళిక రచించడం, ఆయుధాలు సరఫరా చేయడం వంటి తీవ్రమైన అభియోగాలు ఆయనపై ఉన్నాయి. ఉమ్మా తమీర్ ఇనౌ (యూటీఎన్) అనే సంస్థను స్థాపించి, దాని ద్వారా ఒసామా బిన్ లాడెన్, తాలిబన్లకు మహమూద్ రసాయన, జీవ, అణ్వాయుధాల సమాచారం అందించినట్లు ఐరాస నివేదిక పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్‌లో పర్యటించినప్పుడు మహమూద్, బిన్ లాడెన్ మరియు ఇతర అల్‌ఖైదా నాయకులను కలిసి అణ్వాయుధాలపై చర్చించినట్లు తెలుస్తోంది. 2001లో అప్పటి తాలిబన్ చీఫ్ ముల్లా ఒమర్‌ను కూడా మహమూద్ కలిశారని సమాచారం. అంతర్జాతీయంగా పాకిస్థాన్‌ను "ఉగ్రవాద బాధిత దేశం"గా చిత్రీకరించేందుకు లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రయత్నిస్తుండగా.. ఆయన తండ్రికి ఉన్న ఉగ్రవాద నేపథ్యం చూస్తే పాక్ సైన్యంలో ఉగ్రవాద భావజాలం ఎంతగా చొచ్చుకుపోయిందో అర్థమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తండ్రి ఒక మత బోధకుడు కాగా, చౌదరి తండ్రి అణు శాస్త్రవేత్త అయినప్పటికీ ఉగ్రవాదం వైపు మొగ్గు చూపడం గమనార్హం. అమెరికా ఒత్తిడి మేరకు 2001లో పాక్ నిఘాసంస్థ ఐఎస్ఐ, మహమూద్‌ను అరెస్ట్ చేసి విచారించింది. ఈ పరిణామాలు పాకిస్థాన్ ఉగ్రవాద వ్యతిరేక పోరాటంపై పలు సందేహాలను లేవనెత్తుతున్నాయి.



# పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు


**శ్రీహరికోట (తడ), మే 11 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో మరో రాకెట్ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది. ఈ నెల 18న ఉదయం 5.59 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా సరిహద్దుల వివరాలు తెలిపే ఇఓఎస్-09 ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలో ఒకవైపు రాకెట్ ప్రయోగ వేదిక వద్ద ఏర్పాట్లు జరుగుతుంటే, మరోవైపు ప్రస్తుతం జరుగుతున్న పాకిస్తాన్ యుద్ధం కారణంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఈ రాకెట్ ప్రయోగానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఆధ్వర్యంలో రాకెట్‌ను ప్రయోగించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, ఇతర శాస్త్రవేత్తలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆదివారం సిఐఎస్ఎఫ్ బలగాలు మరింత అప్రమత్తమై శ్రీహరికోటకు వెళ్లే అన్ని మార్గాల్లో నిఘాను మరింత పటిష్టం చేశారు.

# ఆస్తిమొత్తం దానంచేయనున్న బిల్‌గేట్స్




**న్యూయార్క్, మే 11:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్, తాను సహస్థాపించిన బిల్ అండ్ మెలిందా గేట్స్ ఫౌండేషన్ విషయంలో ఒక విప్లవాత్మక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. 2045 నాటికి ఫౌండేషన్ వద్ద ఉన్న సుమారు 200 బిలియన్ డాలర్ల (సుమారు రూ.16 లక్షల కోట్లకు పైగా) భారీ నిధిని పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. దీనిపై బిల్ గేట్స్ మాజీ భార్య మెలిండా గేట్స్ స్పందించారు. ఇది ఒక అద్భుతమైన నిర్ణయం అని అభివర్ణించారు. ఈ ఆలోచనకు తాను సంపూర్ణ మద్దతు తెలిపుతున్నట్టు ప్రకటించారు. ఫార్చ్యూన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మెలిండా గేట్స్ మాట్లాడుతూ, రాబోయే రెండు దశాబ్దాల్లో ఫౌండేషన్ తన వార్షిక వ్యయాన్ని రెట్టింపు చేసి, ఈ నిధులను ప్రాణాంతక వ్యాధుల నిర్మూలన, మాతాశిశు మరణాల తగ్గింపు, ప్రపంచవ్యాప్త పేదరిక నిర్మూలనకు ఖర్చు చేస్తుందని తెలిపారు. "ఈ భారీ వనరులు తిరిగి సమాజానికే చెందాలన్నది ఫౌండేషన్ అసలు ఉద్దేశం' అని ఆమె స్పష్టం చేశారు. గత ఏడాది ఫౌండేషన్ నుంచి వైదొలగి, ఖిపివోటల్ వెంచర్స్ఖి అనే సొంత సంస్థ ద్వారా మహిళా సాధికారతపై దృష్టి సారించిన మెలిండా, ఫౌండేషన్ నిధులను పూర్తిగా ఖర్చు చేయాలన్నది తమ ఉమ్మడి ఆలోచనే అయినా, కాలపరిమితిపై తుది నిర్ణయం బిల్ గేట్స్ దేనని తెలిపారు. బిలియనీర్లు తాము ఆర్జించిన సంపదలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉందని ఆమె నొక్కిచెప్పారు. "ఫౌండేషన్ అధికారికంగా మూసివేసినా, మా కృషి వల్ల ఎంతోమంది మెరుగైన జీవితం గడుపుతారన్నదే మాకు సంతృప్తి" అని ఆమె అన్నారు.

# కొత్త పోప్‌కు తమిళనాడుతో అనుబంధం




**వాటికన్ సిటీ, మే 11:** పోప్‌గా ఎన్నికైన లియో14 రాబర్ట్ ప్రివోస్ట్‌కు తమిళనాడుతో అనుబంధం ఉంది. ఆయన 2006లో కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చి ప్రాంతంలోని అగస్టియన్ చర్చి నిర్వాహకులు నడుపుతున్న శెన్బగం పాఠశాలను సందర్శించారు. ఆ సమయంలో స్కూల్ క్యాంపస్ ముందు లియో14 తీసుకున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొత్తగా ఎన్నికైన పోప్ లియో14 గతంలో శెన్బగం పాఠశాలను సందర్శించడంపై ఆ స్కూల్‌లో పనిచేస్తున్న ఫాదర్ సుమేశ్ జోసెఫ్ స్పందించారు. కొత్తగా ఎన్నికైన పోప్ తమిళనాడులోని పొళ్లాచ్చి ప్రాంతానికి రావడం గౌరవంగా ఉందన్నారు. తమిళుల గురించి ఆయన తెలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ ఏప్రిల్ 21న వాటికన్ సిటీలోని కాసా శాంటా మార్టాలోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మరణంతో కొత్త పోప్ ఎన్నిక అనివార్యమైంది. దీంతో శతాబ్దాల నాటి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ 133 మంది కార్డినల్‌లు అత్యంత రహస్యంగా సమావేశమై నూతన పోప్ గా అమెరికాకు చెందిన రాబర్ట్ ప్రివోస్ట్ మే 8న ఎన్నుకున్నారు. ఆయన 267వ పోప్‌గా ఎన్నికయ్యారు. అలాగే ఆయన పేరును లియో14గా మార్చారు. పోప్‌గా ఓ అమెరికన్ ఎన్నికకావడం ఇదే మొదటిసారి. పొల్లాచి సూపోప్‌గా ఎన్నికైన అనంతరం సంప్రదాయం ప్రకారం లియో14 సెయింట్ పీటర్స్ కూడలిలోని బాల్కనీ నుంచి తన రాక కోసం ఎదురుచూస్తున్న వేలమంది క్యాథలిక్‌లకు దీవెనలు అందించారు. వారిని ఆశీర్వాదాలు తెలియజేశారు. అంతకుముందు పోప్ ఎన్నిక పూర్తయిందనడానికి సూచికగా వాటికన్ నగరంలోని సిస్టిన్ చాపెల్ చర్చి పొగగొట్టం నుంచి తెల్లటి పొగ బయటకు వెలువడింది. దీంతో ఎన్నిక ప్రక్రియ పూర్తయినట్టు ప్రపంచానికి తెలిసింది. అమెరికాలోని షికాగోకు చెందిన ప్రివోస్ట్ మతగురువుగా సుదీర్ఘకాలం దక్షిణ అమెరికాలో పని చేశారు. ఇటీవల బిషప్ నియామక బాధ్యతలు చేపట్టారు. దాదాపు దశాబ్దకాలంపాటు పెరూలోని ట్రుజిల్లోలో సేవలు అందించారు. అనంతరం ఆయన పెరూ దేశంలోని చిక్లాయో నగర బిషప్‌గా నియమితులయ్యారు. 2014-2023 వరకూ దాదాపు దశాబ్దకాలం ఈ బాధ్యతలు నిర్వహించారు.

# యుద్ధంలో ధ్వంసమైన రన్‌వేను పునరుద్ధరించిన మహిళలు



**భుజ్(గుజరాత్), మే 11:** పాకిస్థాన్ తో 1971 లో జరిగిన యుద్ధంలో గుజరాత్ మహిళలు చూపిన ధైర్యసాహసాలు భారత వాయుసేనకు వెన్నుదన్నుగా నిలిచాయి. శత్రువుల దాడిలో ధ్వంసమైన రన్‌వేను దాదాపు 300 మంది మహిళలు అవిశ్రాంతంగా శ్రమించి 72 గంటల్లోనే పునర్నిర్మించారు. నాటి ఆ వీరమహిళల సాహసోపేత కృత్యం వివరాలు. 1971 డిసెంబర్ లో భారత్‌పాకిస్థాన్ మధ్య యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరంపై పాకిస్థాన్ యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. సుమారు 14 నాపామ్ బాంబులతో దాడి చేసి, ఎయిర్‌స్ట్రిప్‌ను ధ్వంసం చేశాయి. దీంతో భారత యుద్ధ విమానాలు టేకాఫ్ తీసుకునే అవకాశం లేకుండా పోయింది. ఇది దేశ రక్షణకు తీవ్ర ఆటంకంగా మారింది. అప్పటి భుజ్ వైమానిక స్థావరం ఇన్‌ఛార్జి, స్క్వాడ్రన్ లీడర్ విజయ్ కర్ణిక్ ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించడానికి ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. సమీపంలోని మాధాపూర్ గ్రామస్థుల సహాయం కోరారు. ఆయన పిలుపునకు స్పందించి, దాదాపు 300 మంది మహిళలు దేశభక్తితో ముందుకు వచ్చారు. రాత్రింబవళ్లు శ్రమించి కేవలం 72 గంటల వ్యవధిలోనే రన్‌వేను పునర్నిర్మించారు. శత్రు విమానాల కంట పడకుండా ఉండేందుకు ఆకుపచ్చ రంగు చీరలు ధరించి, సైరన్ మోగినప్పుడల్లా సమీపంలోని పొదల్లో దాక్కుంటూ ప్రాణాలకు తెగించి పని చేశారు. రాళ్లు మోయడం, సిమెంట్ కలపడం వంటి కఠినమైన పనులను తమ చేతులతోనే పూర్తిచేశారు. వారిలో ఒకరైన కనాబాయి శివ్జీ హిరానీ ఆనాటి సంఘటనలను గుర్తుచేసుకుంటూ, "పాకిస్థానీ విమానాలు వచ్చినప్పుడు దాక్కునేవాళ్లం. పర్యావరణంలో కలిసిపోయేందుకు ఆకుపచ్చ వస్త్రం ధరించాము," అని ఓ మీడియా సంస్థకు తెలిపారు. ఈ సాహస మహిళల కృషి ఫలితంగా, భారత యుద్ధ విమానాలు తిరిగి గగనంలోకి దూసుకెళ్లి, యుద్ధ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. వారి ధైర్యసాహసాలు, దేశభక్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. కాగా, ఈ వృత్తాంతంతో అజయ్ దేవ్‌గణ్ హీరోగా ఓ సినిమా కూడా వచ్చింది.

## చలివేంద్రం ప్రారంభం



గాజువాక,మే 11,ప్రభాతవార్త: దయాల్ దయాల్ నగర్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఆదివారం చలివేంద్రం ప్రారంభమైంది. తనూజ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన చలివేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదచారులకు ప్రజలకు మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకుడు శ్రీను,మండల కాంగ్రెస్ మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు ధర్మాల శ్రీనివాసరావు, నాయకులు మద్దాల అప్పారావు, ప్రకాశ్ రెడ్డి రాంబాబు,కే దేవి తదితరులు పాల్గొన్నారు వేసవి కాలమంతా కొనసాగిస్తామని నిర్వాహకులు నాగిశెట్టి శ్రీను తెలిపారు.

### ఘనంగా ప్రారంభమైన
### పాడేరు శ్రీ మోదకొండమ్మ
# అమ్మవారి జాతర

**ఘటాలను శిరస్సుపై పెట్టుకుని శతకం పట్టు వరకు ఊరేగింపుగా వచ్చిన జెసి సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే**



పాడేరు, మే11, ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి రాష్ట్ర జాతర అత్యంత వైభవంగా ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం ఉదయం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు,భార్య శివరత్నం దంపతులు, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, మాజీ జిల్లా చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆదివారం ఉదయం అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, తల్లి ఘటాన్ని, పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గర్భగుడి నుంచి శిరస్సుపై పెట్టుకుని బయటకు తీసుకొచ్చారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, ఘటాలను, పాదాలను భారీ ఊరేగింపుగా మెయిన్ రోడ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శతకం పట్టు వద్దకు తీసుకువచ్చారు. మందు గుండు సామాగ్రి కాల్చుతూ మాదిగ డబ్బులతో నేలవేసాలతో అలాగే అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను, తల్లి ఘటాన్ని శిరస్సుపై పెట్టుకుని ఊరేగించడానికి భక్తులు పోటీపడ్డారు. అమ్మవారి ఉత్సవిగ్రం, పాదాలు, ఘటాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సత్కంపట్టు వద్ద ప్రతిష్టించారు. దీంతో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు జరగనున్న అమ్మవారి రాష్ట్ర జాతర ప్రారంభం రోజు. ప్రతిష్ట కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు మహిళలు ఆదివారం ఉదయం అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని శతకం పట్టు వద్ద ప్రతిష్టించే కార్యక్రమంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎస్ కె.జహాబజ్ అహ్మద్ పర్యవేక్షణలో పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ పి. దీనబంధు, స్థానిక ఎస్సైలు, పోలీసులు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శతకం పట్టు వద్ద కొలువుదీరి ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, తల్లి ఘటాన్ని, పాదాలను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. అమ్మవారు ఉత్సవాలు కారణంగా పాడేరు పట్టణం భక్తులతో కళకళలాడుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు హాజరై
తొలి రోజు ఉత్సవాలను విజయవంతం చేశారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక వేషాలు:-**

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి ఆలయం నుంచి మెయిన్ రోడ్ లో ఉన్న శతకం పట్టు వరకు ఊరేగింపుగా ఘటాలను ఉత్సవ విగ్రహాన్ని పాదాలను ఊరేగింపుగా తీసుకువెళ్లిన సమయంలో కేరళ డప్పు వాయిద్యాలు. గరగల నృత్యాలు, పులి వేషధారణ నృత్యాలు, టాల్ మాన్ ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారు ఉత్సవాల సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జాయింట్ వీల్ ఎగ్జిబిషన్ తో మైదానం ప్రాంతం సందడిగా మారింది. అలాగే భారీ కట్ అవుట్ లో విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ కారణంగా పాడేరు పట్టణం కొత్తశోభ సంతరించు కుంది. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు బలగాలతో బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయం వద్ద ఉదయం నుంచి భక్తులు బార్లు తీరారు.

### ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్
### 400 మందికి పైగా కంటి పరీక్షలు

అచ్యుతాపురం, మే 11, ప్రభాత వార్త : బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 650మంది హాజరు కాగా 405మందికి కంటిచూపు పరీక్ష లు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 295 మందికి ఉచిత అద్దాలను అందించి 86 మందికి మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 55 మంది కి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక, పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ %-% ఇండియా పార్ట్ నర్ దొరస్వామి ఈ మాట్లాడుతూ "బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం". బ్రాండ్ క్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు.

## ఇకపై ప్రతిరోజూ 'నాకాబంది'

**వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ జి.డి బాబు**
**విస్తృతంగా వాహనాల తనిఖీలు**



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త) విశాఖ నగర సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆదివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నాకాబంది కార్యక్రమంలో భాగంగా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేశారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.డి. బాబు స్వయంగా వాహనాల తనిఖీలను పర్యవేక్షించారు. ఈ నాకాబంది సందర్భంగా అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి వాటి సంబంధిత పత్రాలు %-% రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్ సి), బీమా (ఇన్సూరెన్స్), డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు మొదలైనవి పరిశీలించారు.. ప్రతిరోజూ వన్ టౌన్ ప్రాంతంలోని వివిధ చోట్ల క్రమం తప్పకుండా నాకాబంది కార్యక్రమంలో భాగంగా వాహనాలను తనిఖీలు చేస్తామని ఈ సందర్భంగా సిఐ జి డి బాబు తెలిపారు . అసాంఘిక కార్యకలాపాలు చేసే వారు, మద్యం సేవించి అల్లరి చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రికార్డు లేని ఒక ఆటో , ఆరు మోటార్ సైకిళ్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.


వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ముంబాసిక అప్పారావు - నాగమణి దంపతులు
61వ వార్డు సీనియర్ నాయకులు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మంత్రి రాజశేఖర్
National INTUC Secretary, State INTUC General Secretary
Dist. INTUC President, Vizag Steel INTUC General Secretary
FSNL Honourable President, YSR Congress Party
AP Regional PF Trusty Member

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పల్లా శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ మాడిశ కనకరాజు గారు
సీనియర్ టిడిపి నాయకులు, గాజువాక నియోజకవర్గం

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పుండి మల్లేశ్వరరావు గారు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మజ్జి మాలినాయుడు
62వ వార్డు టిడిపి అధ్యక్షులు
హృదయపూర్వక శుభాకాంక్షలు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఇల్లపు రాము గారు
87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ మాతా శ్రీనివాసరావు గారు
జివిఎంసి 60వ వార్డు టిడిపి అధ్యక్షులు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ గుండపు నాగేశ్వరరావు గారు
40వ వార్డు కార్పొరేటర్, సినీ నటులు & నిర్మాత

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పల్లా శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పప్పు రాజారావు గారు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ గులిగిందల లావణ్య గారు
58వ వార్డు కార్పొరేటర్

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జనసేన
శ్రీ పుర్రి సురేష్ - శ్రీమతి పుర్రి పూర్ణశ్రీ

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి / శ్రీ గుడివాడ లతీష్ - అనూష గారు
68వ వార్డు కార్పొరేటర్

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు
విళ్ళ రామ మోహన్ కుమార్
State TNTUC Vice President
Steel Plant TNTUC Genaral Secretary
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ కలిదిండి బద్రినాథ్ గారు

శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు
తవ్వా కృష్ణ

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ గళ్ళా చిన్న గారు
63వ వార్డు కార్పొరేటర్

With best compliments from
తెలుగు జాతీయ దినపత్రిక వార్తకు
29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయోభిలాషులు
రెవెన్యూ విభాగం, జి.వి.ఎం.సి. జోన్-6

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ భోగవిల్లి నాగభూషణం
General Secretary Dist-INTUC, Vice President -AP State INTUC
Working Committee Member - All India INTUC.
JCS Conveenor- 1, YSRCP, Visakha West Constituency.

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ చాంతాటి జ్ఞానేశ్వర్ గారు

With best compliments from
తెలుగు జాతీయ దినపత్రిక వార్తకు
29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయోభిలాషులు
పబ్లిక్ వర్క్స్, జి.వి.ఎం.సి. జోన్-6

With best compliments from
తెలుగు జాతీయ దినపత్రిక వార్తకు
29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయోభిలాషులు
ప్రజారోగ్యశాఖ, జి.వి.ఎం.సి. జోన్-6

With best compliments from
తెలుగు జాతీయ దినపత్రిక వార్తకు
29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయోభిలాషులు
పట్టణ ప్రణాళికా విభాగం, జి.వి.ఎం.సి. జోన్-6

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మజ్జి సోమేష్
61వ వార్డు టిడిపి అధ్యక్షులు
హృదయపూర్వక శుభాకాంక్షలు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు
కాకి పోలిరెడ్డి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ పల్లా శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ లక్కరాజు గోవిందరాజు గారు
సీనియర్ టిడిపి నాయకులు

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వాస్తవాలను వార్తల రూపంలో అందిస్తూ... తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొన్న వార్త తెలుగు జాతీయ దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శానిటరీ సూపర్‌వైజర్ & శానిటరీ ఇన్స్పెక్టర్
జివిఎంసి, జోన్-6, గాజువాక, విశాఖపట్నం.

వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వాస్తవాలను వార్తల రూపంలో అందిస్తూ... తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొన్న వార్త తెలుగు జాతీయ దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మంచినీటి సరఫరా విభాగం
జివిఎంసి, జోన్-6, గాజువాక, విశాఖపట్నం.



## ఘనంగా ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, మే 11, ప్రభాత వార్త :
మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె 6 వవార్డు కార్పొరేటర్ డాక్టర్ లక్ష్మి ప్రియాంక పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్.ఒ.ఎస్. చిల్డ్రన్ హెూం నందు పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్తంశెట్టి మహేష్ హాజరై పిల్లలతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అదే విధంగా సుమారు 20 వేల రూపాయల నిత్యావసర సరుకుల వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవంతి అభిమానులు కదిరి జగన్నాథం. యెచ్చర్ల హరి, గొరిపల్లి సన్యాసిరావు, కోండ్రు రామసూరప్పడు, నాగరాజు, బొండా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్

400 మందికి పైగా కంటి పరీక్షలు

వివరాలు 6లో..







## ఘనంగా ప్రారంభమైన పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర

మిగతా 6 లో..

ఘటాలను శిరస్సుపై పెట్టుకుని శతకం పట్టు వరకు ఊరేగింపుగా వచ్చిన జెసి సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే








## సామూహిక వివాహాల పత్రిక ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న

గొలుగొండ, మే 11, ప్రభాత వార్త :
దాన ధర్మ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు వికాసతరంగిణి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్ నారాయణ చిన్న జీయర్ స్వామి సమక్షంలో మే 30, శుక్రవారం ఉదయం 10 గంటలకు గొలుగొండ మండలం కృష్ణదేవపేటలోని ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో 108 ఆదివాసి జంటల వివాహాలకు నిర్వహించనున్న సామూహిక వివాహాల కార్యక్రమానికి సంబంధించిన పత్రికను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాన ధర్మ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, వికాసతరంగిణి సభ్యులు పాల్గొన్నారు.






















## ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దేవత జెట్లమ్మతల్లి సిరమాను ఉత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం

**పద్మనాభం, మే 11, ప్రభాతవార్త:** మండలంలో ఏడుఊళ్ల మకాసా గ్రామమైన పాండ్రంగి గ్రామంలో ఈ నెల 12 నుండి 14 వరకు జరగనున్న జెట్లమ్మతల్లి సిరిమాను ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లును సిద్ధం చేసారు. సోమవారం తొలేళ్ల ఉత్సవం,మంగళవారం సిరిమాను ఉత్సవం,రథోత్సవం జరగనున్నట్లు ఉత్సవకమిటీ ప్రతినిధులు చెప్పారు.అయితే ఈ సిరిమాను ఉత్సవానికి ఇప్పటికే సిరిమానును సర్వాంగ సుందరంగా



తయారు చేసారు.పాండ్రంగితో పాటు కుర్రపల్లి,ఏనుగులపాలెం, మునివానిపాలెం, బర్లపేట,సామయ్యవలస గ్రామాల ప్రజలు ఈ పండగను చేసుకుంటారు. అయితే ఉత్తరాంధ్ర ప్రజలకు ఆరాధ్యదేవతగా పేరుగాంచిన జెట్లమ్మతల్లి ఉత్సవానికి బారీగా ప్రజలు తరలిరానున్నారు. అలాగే ఆలయం వద్ద ఎటువంటి తోపులాటలు జరగకుండా బారికేడ్లును ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు నీడను కల్పించడానికి తాటాకుల పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించారు.ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.




# ఇల్లపు రాము ఆధ్వర్యంలో
# మహిళలకు చీరలు పంపిణీ



**గాజువాక,మే 11,ప్రభాతవార్త:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో కణితి అంబేద్కర్ కాలనీలో 87వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఇల్లపు రాము ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ సందర్భంగా నిరుపేదల తల్లులకు,మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక మొదట శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అలాగే పాకిస్తాన్ సైనికులతో పోరాడుతూ జమ్మూ కాశ్మీర్లో అమరుడైన అగ్నివీర్ జవాన్ మురళి నాయక్, వీర జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం మాతృ దినోత్సవం సందర్భంగా చింతలపూడి వెంకటరామయ్య చేతుల మీదగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ మాతృ దినోత్సవ సందర్భంగా తల్లులకు మహిళలకు చీరలు పంపిణీ చాలా సంతోషమని ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన ఇల్లపు రాముకి అభినందనలు తెలుపుతూ అలాగే వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, అభిమానులకు ఎటువంటి సమస్య వచ్చినా నా వంతు సహాయం చేస్తానని సభ వేదికగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, కర్రి నాగేశ్వరరావు, గుంట్ల శ్రీను, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, **DANTULURI SURYAKUMARI** W/O DANTULURI SURYANARAYANA RAJU, previously called DANTULURU SURYAKUMARI R/O 4-87, LINGARAJUPALEM, S. RAYAVARAM, ANAKAPALLI now changed my name from DANTULURU SURYAKUMARI to DANTULURI SURYAKUMARI Hence forth I will be called as **DANTULURI SURYAKUMARI** for all purposes. **(Ro.4955)**

★ **I, DANTULURI SUBRAMANYA NARAYANA RAJU** S/O DANTULURI SURYANARAYANA RAJU, previously called DANTULURU SUBRAMANYA NARAYANA RAJU R/O 4-87, LINGARAJUPALEM, S.RAYAVARAM, ANAKAPALLI now changed my name from DANTULURU SUBRAMANYA NARAYANA RAJU to DANTULURI SUBRAMANYA NARAYANA RAJU Henceforth I will be called as **DANTULURI SUBRAMANYA NARAYANA RAJU** for all purposes. **(Ro.No.4957)**

★ **I, DANTULURI SURYANARAYANA RAJU** S/O DANTULURI ACHYUTARAMARAJU, previously called DANTULURU SURYANARAYANA RAJU R/O 4-87, LINGARAJUPALEM, S. RAYAVARAM, ANAKAPALLI now changed my name from DANTULURU SURYANARAYANA RAJU to DANTULURI SURYANARAYANA RAJU Henceforth I will be called as **DANTULURI SURYANARAYANA RAJU** for all purposes. **(Ro.No.4959)**

★ **I, Palaparthi Lakshmi,** D/o Palaparthi Tirupataiah, formerly known as Lakshmi Madigani,R/o 14-39C, Gandhi Park Back Side, Padmanabhunipeta,Epurupalem,Prakasam,A.P.-523166,have changed my name to **Lakshmi Palaparthi** and will be known as such henceforth. **(Ro.No.5496)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.





## ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలు కలిసి రావాలి

**భారత్ కి బాసటగా ప్రపంచ దేశాలు నిలుస్తున్నాయి**

**ఐకమత్యమే భారతీయుల బలం**




**విశాఖపట్నం మే 11 ప్రభాతవార్త**


ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడం ద్వారా ప్రపంచశాంతి సాధ్యపడుతుందని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.సూర్యప్రకాష్ రావు అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉగ్రవాదాన్ని నిర్మూలిద్దాం%-% దేశ సమైక్యతను పెంపొందిద్దాం%-% మేరా భారత్ మహాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాద నిర్మూలనకు భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కి ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి సంఘీభావం లభిస్తోందని చెప్పారు. ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించే దిశగా ప్రపంచ దేశాలన్నీ సమిష్టిగా కలసి పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ దాడిలో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ భారతదేశ సాంకేతికపటిమను, రక్షణ రంగంలో మన సత్తాను చాటిందని అన్నారు. ప్రజలంతా దేశ భద్రతకు, అభివృద్ధికి, పటిష్టతకు పాటుపడాలని సూచించారు. విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ భారతదేశం ఎల్లప్పుడు శాంతిని కోరుకుంటుందని అదే సమయంలో తమ దేశ ప్రజలకు ముప్పు తలపెట్టేవారిని ఎంత మాత్రం ఉపేక్షించరని అన్నారు. వీర జవాన్లకు నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు భారతీయులంతా బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యా విభాగం అధ్యాపకులు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య సూర్య ప్రకాష్ ను సత్కరించారు.


















## ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర గిరిజన జాతర సాంస్కృతిక కార్యక్రమాలు

**పాడేరు, మే 11, ప్రభాతవార్త**

పాడేరు శ్రీ మో ద కొండమ్మ అమ్మవారి రాష్ట్ర గిరిజన జాతర సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ వేదికపై జిల్లా ఇన్చార్జి కలెక్టర్, సబ్ కలెక్టర్ తుడుము వాయించి అమ్మవారి పండగ ప్రారంభమైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.ఎం జె అభిషేక్ గౌడ మాట్లాడుతూ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండగ రాష్ట్ర పండగగా జరుపుకోవడం, అందులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని, పండగ మూడో రోజులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేయాలని, ప్రజలు భక్తులు సహకరించాలని కోరారు. అంతకముందు పాడేరు, చింతూరు, రంపచోడవరం ఐటిడిఏలకు చెందిన దింసా, కొమ్ము డాన్స్, తదితర కళారూపాలు, ఆయా ఐటీడీఏలకు చెందిన విద్యార్థుల కళారూపాలు తదితర అంశాలతో పాడేరు ఐటీడీఏ నుండి మాదకొండమ్మ అమ్మవారి దేవాలయం వరకు కార్నివాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, లగిసిపల్లి సర్పంచ్ పార్వతమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి అమ్మాజీ రావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్ రజని, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## పోల్లూరులో షిర్డిసాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**మోతుగూడెం, మే 11, ప్రభాతవార్త**



శ్రీ షిర్డిసాయిబాబా వారి 32వ వార్షికోత్సవ సందర్భంగా తెల్లవారుజాము నుండి దేవస్థాన ప్రధాన అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మా వారి ఆధ్వర్యంలో సాయిబాబా వారికి విఘ్నేశ్వర పూజ అభిషేకాలు చేయడం జరిగింది తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు అన్న సంతర్పణ, పొల్లూరు గ్రామం, మల్లవరం గ్రామస్తులకు వృద్ధులకు సుమారు 80 మందికి దుప్పట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏపి జెన్కో చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు, డిఈటి వరప్రసాద్ ఎస్ఏఓ ప్రసాద్, కొండబాబు ఏడిఈ స్టోర్, శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు మడ్డు. శివరామకృష్ణ పేపకాయల శ్రీను రెడ్డి.త్రీమూర్తులు సతీష్ పంచాడా. నాని చవ్వాకుల రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృష్ణకుమారికి మాతృమూర్తులు ఘన సత్కారం

### - యండపల్లివలసలో ఘనంగా మదర్స్ డే

**అరకలోయ, మే 11, ప్రభాతవార్త**



మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె కృష్ణకుమారి కి ఆదివారం మండలంలోని యండపల్లివలస గ్రామం లోని మాతృమూర్త లు ఘనంగా సత్కరించారు. మదర్స్ డే సందర్భంగా హెచ్ ఆర్ ఏ సి ఏ తరఫున అల్లూరి జిల్లాలో విశేష సేవలు అందిస్తున్న కృష్ణకుమారి కి మాతృమూర్తులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే కేక్ కట్ చేసి మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ మాతృమూర్త లతో సత్కారం పొందడం ఏ జన్మలోనో చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవంగా భావిస్తున్నానని, అందరి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతానని స్పష్టం చేశారు. ప్రజల ఆదరణ, ఆశీస్సులు తనకు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఏ సి ఏ అల్లూరి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల వైస్ ప్రెసిడెంట్ కె సింహాచలం పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ. వి.జి కుమార్

**పాడేరు,మే11, ప్రభాతవార్త**



పాడేరు శ్రీమోద కొండమ్మ పండుగ సందర్భంగా. అమ్మవారిని ఎపి కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ. వి.జి కుమార్ దంపతులు మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అయన వెంట కొప్పుల వెలమ. నాయకుడు చింతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు, మే 11, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ మో ద కొండమ్మ అమ్మవారి జాతర సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎస్పి అమిత్ బర్దర్ పేరిట ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేయగా ఆలయ కమిటీ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## ఘనంగా జరిగిన 20వ షిరిడి సాయి వార్షికోత్సవం

**డుంబ్రిగూడ, రూరల్, మే 11, ప్రభాతవార్త**



మండలం తూటంగి పంచాయతీ పరిధిలో గల గేదెల బంధ శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో మందిర నిర్వాహకులు గడ్డంగి సీతారం మాస్టారు మరియు కమిటీ సభ్యులు ఏడేలా తెల్ల, మజ్జి దశరథ్, తాంగుల రాజ్ కుమార్, తాంగుల సాయి ప్రవీణ్, కిల్లో రాంబాబు, కిల్లో సత్యం, మజ్జి రామన్న, పెట్టియా భగత్ రామ్, ఏడెల రామచందర్, తాంగుల రాంబాబు, తాంగుల సన్యాసి,గెమ్మెలి చిట్టిబాబు లైగండ గ్రామస్తులు తాంగుల కోటేశ్వరరావుల ద్వారా 20వ సాయి వార్షికోత్సవ కార్యక్రమంనిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా లోక కళ్యాణార్థం సాయికి



అన్నభిషేకం జలాభిషేకం క్షీరాభిషేకంతో పాటుగా సామూహిక పూజ,సాయి సత్సంగము నిర్వహించడం అయినది ఈ యొక్క కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన యావన్మంది సాయి భక్తులు పాల్గొన్నారు.

## పెద్దగెడ్డ వంగసార ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

**చింతపల్లి, మే 11, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దగెడ్డ వంగసార కాశీవిశ్వనాథ క్షేత్రంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆదివారం ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆర్చకుడు కృష్ణారావు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. త్రయోదశి, అష్టోత్తర శతనామావళి, రుద్రాభిషేకం, సకల దేవతాహోమం, వెంకటేశ్వర స్వామి కల్యాణం జరిపించారు. ఈ ప్రత్యేక పూజల్లో ఎస్ఐ మొట్టడం గంగరాజు, ఉపాధ్యాయురాలు లక్ష్మి. మాజీ డీసీసీబీ డైరెక్టర్ బాలరాజు గ్రామ పెద్దలు సింహాచలం, లక్ష్మీ చంటిబాబు, రామ రాజు, నాగరాజు, చంద్రకళ పాల్గొన్నారు.

## వేసవిలో పాఠశాల భవనం పూర్తి అయ్యేనా..





**రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త**

**- ఓగిపాలెం కమ్యూనిటీ హాల్‌లో ఒకే గదిలో కొనసాగుతున్న పాఠశాల**

పాఠశాల భవనం పూర్తి కాక కమ్యూనిటీ భవనంలో గల ఒక గదిలో ఐదు తరగతులు కొనసాగుతున్నాయి. వేసవిలో నైనా భవనం పూర్తి చేయించాలని గిరిజనులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. వాతంగి పంచాయితీ ఓగిపాలెం గ్రామంలో ఉన్న జి. పి. ఎస్ పాఠశాల అదే గ్రామంలో ఉన్న ఎస్టీ కమ్యూనిటీ హాలులో. కొనసాగుతుంది. ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకూ 32 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఒకే గదిలో ఐదు తరగతుల విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు విద్యాబోధన సాగిస్తున్నారు. పాఠశాలను నూతనంగా గత నాడు నేడు పథకంలో రూ. 26 లక్షలు వ్యయంతో పనులు ప్రారంభించగా రూ. 10 లక్షలు నిధులు మాత్రమే మంజూరైయ్యాయి. భవనం, వంటశాల, టాయిలెట్లు, త్రాగునీరు, విద్యుత్ ఏర్పాటు పూర్తి అయ్యింది. కేవలం రూ. 3లక్షలు నిధులు ఇస్తే ప్లాస్టింగ్ పనులు పూర్తి అయ్యి పాఠశాల కొనసాగుతుందని స్థానికులు అంటున్నారు. కమ్యూనిటీ హల్ లో పాఠశాల వల్ల గిరిజనులు గ్రామఐక్యతలో నిర్వహించుకొనే కార్యక్రమాలకు కొంచెం ఇబ్బందిగా ఉంటుందని పీసా కమిటీ వైస్ చైర్మెన్ ముర్ల దేవుడు అన్నారు.

## సందర్శకులను ఆకర్షిస్తున్న స్టాల్స్

**పాడేరు, మే 11, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. స్థానిక శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, ఐటిడిఏ ఏపీవో ఏం. వెంకటేశ్వరరావు స్టాల్‌లను ఆదివారం ప్రారంభించారు. సమాచార పౌర సంబంధాల శాఖ,కాఫీ, వ్యవసాయ ఉద్యాన వన శాఖ,విడివికే, జిసిసి, ఐసిడిఎస్,వైద్య ఆరోగ్యశాఖ లు స్టాల్ను ఏర్పాటు చేశాయి. కార్యక్రమంలో ఐటిడిఎ పరిపాలన అధికారి ఎం. హేమలత డీపీఆర్వో పీ. గోవింద రాజులు,డివిజనల్, పి.ఆర్.వో పీ రాములు, కాఫీ ఏ డి అప్పలనాయుడు, డి.హెచ్ ఓ రమేష్ కుమార రావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీతారాముల విగ్రహప్రతిష్ట కార్యక్రమం

**- మాజీ ఎమ్మెల్యే, ఎంపిపి, పలువురు నాయకులు పాల్గొని పూజలు**





**రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త**

చికిలింత పంచాయితీ వెంకటనగరం గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ దసరద రాములు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలుతో భారీ భక్తజన సమూహంలో కన్నుల వైకుంటంగా జరిగింది. పురోహితులు ఈమని సత్యనారాయణ, ఈమని నరసింహమూర్తి లు కాళ్ళ కృష్ణ, లక్ష్మీ దంపతులు, నందా అమ్మన్నరెడ్డి, అప్పలకొండ, కాకూరి లచ్చన్న, మంగ, కాకూరి అబ్బాయిరెడ్డి, కాంతం, రెడ్డి వీరపురెడ్డి, చిన్నబుల్లి దంపతులతో పూజలను చేయించారు. మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మీ, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ కోండ్ల సూరిబాబు, వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ,వైస్ వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, వైస్సార్సీపీ నాయకులు పాల్గొని పూజలను చేశారు. పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, వార్డు మెంబర్ కాళ్ళ సూర్యావతి, రాజబాబు, కమిటీ సభ్యులు కాకూరి అబ్బాయిరెడ్డి, రెడ్డి శ్రీను, నందా శ్రీను, యస్వంత్, వైస్సార్సీపీ నాయకులు ఆద్య రమేష్ (కొత్త రమేష్), కాకర చంద్రుడు, జుర్రా జాన్ బాబు, కనిగిరి వీరబాబు, కనిగిరి దుర్గాప్రసాద్, స్థానికులు కాళ్ళ బుజ్జమ్మ, నందా అప్పలకొండ, రెడ్డి చిన్న బుల్లి, రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

**రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త**



12 తేదీ సోమవారం నుండి 20 తేదీ మంగళవారం వరకూ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 9 గంటలు నుండి 12 గంటలు వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుండి 5.30ని. వరకూ రెండో సంవత్సర పరీక్షలు కొనసాగుతాయన్నారు. రాజవొమ్మంగి గురుకుల బాలికల కళాశాల నుండి జనరల్ 49 మంది, ఒకేషనల్ ఇద్దరు పరీక్షలను వ్రాయాల్సి ఉందన్నారు. పరీక్షలకు చీఫ్ సూపరిండెంట్‌గా సంతోషి కుమారి విధులను నిర్వహిస్తారన్నారు. పరీక్షలు రోజు వారీ వివరాలు ఇలా ఉన్నాయి. 12 తేదీన ఉదయంఇంటర్ మొదటి సంవత్సరం వారికి మధ్యాహ్నం రెండో సంవత్సరం వారికి పరీక్షలు జరుగుతాయన్నారు ప్రతిరోజు మొదటి,రెండో సంవత్సరాలు ఒకే సబ్జెక్ట్‌తో పరీక్షలు ఉంటాయన్నారు 12 వ తేదిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్ I, II, 13వ తేదిన ఇంగ్లీష్ పేపర్ I,II, 14వ తేదిన గణితం పేపర్ 1ఎ,2 ఎ,బోటనీ పేపర్ I,II, సివిక్స్ పేపర్ I,II, 15వ తేదిన గణితం 1బి 2 బి జువాలజీ I,II, హిస్టరీ I,II, 16వ తేదిన ఫిజిక్స్ పేపర్ I,II, ఎకనామిక్స్ పేపర్ I,II, 17వ తేదిన కెమిస్ట్రీ పేపర్ I,II, కామర్స్ పేపర్ I,II, సోషియాలజీ I,II, ఫైనాన్స్ ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ పేపర్ I,II, 19 వ తేదిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ I,II, లాజిక్ పేపర్ద I,II, బ్రిడ్జ్ కోర్స్ గణితం పేపర్ I,II, (బిపిసి స్టూడెంట్) 20వ తేదిన మోడల్ లాంగ్వేజ్ పేపర్ I,II, జాగ్రఫీ పేపర్ I,II, పరీక్షతో రెండు సంవత్సరాల పరీక్షలు ముగుస్తాయని వెల్లడించారు.

**జాతరలో విద్యుత్ అసౌకర్యం కలగకుండా**

## నాణ్యమైన విద్యుత్ సరఫరా

**పాడేరు, మే 11, ప్రభాతవార్త**

పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదమాంబ తల్లి పండగ సందర్భంగా పాడేరు పట్టణం లో ప్రజలకు ఎట్టువంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ అందించటం కోసం అల్లూరి సీతారామరాజు సర్కిల్ ఎస్‌సిజిఎన్ ప్రసాద్ పాడేరు డివిజన్ ఈఈ ఎ వి ఎన్ ఏం అప్పారావు పట్టణంలో 100 కేవిఏ ట్రాన్స్ఫార్మర్స్ మోదమాంబ కాలనీ,పీఎం ఆర్సీ, అర్‌హెచ్ కాలనీ, మాజీ మంత్రి మణికుమారి ఏరియా లోచలిపుట్టు 5) డిగ్రీ కాలేజ్ ఏరియా స్నుద్రూపుట్టు 6) సుంద్రూపుట్టు రామాలయం వీధి 7) గోల్డెన్ నగర్ మెడికల్ ఏరియా పాడేరు ఎలక్ట్రికల్ సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈ కె.ఆనంద మురళీ, పాడేరు సెక్షన్ ఏఈ ఎం.వెంకట రమణ ఫీల్డ్ లో పర్యవేక్షించి జేఈ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ త్రిమూర్తులు, పాడేరు పట్టణ హెడ్ క్వార్టర్ లైన్‌మెన్ సిహెచ్ కొండలరావు విద్యుత్ పనులను దగ్గర ఉండి కాంట్రాక్టర్ రాంప్రసాద్, డిల్లేశ్వ రావుతో పని చేయించి ట్రాన్స్ ఫార్మర్స్ ఛార్జ్ చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి ఆదివారం పట్టణంలో ప్రజలు వారి కుటుంబ సభ్యులు, చుట్టాలతో కలిసి అమ్మవారి పండగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నారు.




## జాతరలో ఆకట్టుకు నృత్య ప్రదర్శనలు

**పాడేరు, మే 11, ప్రభాతవార్త**

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి రాష్ట్ర జాతర ప్రారంభోత్సవం సందర్భంగా పాడేరు అమ్మవారు ఆలయం నుంచి పాడేరు మెయిన్ రోడ్డు వరకూ నిర్వహించిన అమ్మవారి ఉత్సవ విగ్రహం, పాదాలు, ఘటాలు ఊరేగింపులో ఉత్సవ కమిటీ, ఏర్పాటు చేసిన కేరళ డప్పు వాయిద్యాలు, గరగల నృత్యాలు, పులి వేషధారణ నృత్యాలు,. పొడవుత మనుషుల ప్రదర్శన, మాదిగ డప్పుల ప్రదర్శన భక్తులను, ప్రజలను ఆకట్టుకున్నాయి.









# వైసీపీ వర్సెస్ వైసీపీ

## - స్వపక్షంలోనే అవిశ్వాసం
## ఎదుర్కొంటున్న మున్సిపల్ వైస్ చైర్మన్లు

**ఎలమంచిలి, మే 11, ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని రాజకీయ సమీకరణాలు శరవేగంతో మారుతూ ఉన్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డులకు గాను 23 వార్డులు వైసిపి గెలుపొంది మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పిల్లా రమా కుమారి బాధ్యతలు చేపట్టారు. గత సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజకీయ సమీకరణాలు మారుతూ వచ్చాయి. మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి బిజెపి పార్టీలోకి చేరారు. మున్సిపాలిటీలోని మున్సిపల్ చైర్ పర్సన్‌పై గత నెలలో వైసిపి వైస్ చైర్మన్లు కొంతమంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై కలెక్టర్ ఒక అధికారిని నియమించి అవిశ్వాస తీర్మానంపై సమావేశాన్ని ఏర్పాటు చేయగా అవిశ్వాస తీర్మానం వీగిపోయి మున్సిపల్ చైర్ పర్సన్‌గా తిరిగి రమాకుమారి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కొద్ది రోజుల క్రితం చైర్పర్సన్ వర్గం 16 మంది సభ్యులతో కూడిన కౌన్సిలర్లు వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం




మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పదవిలో కొనసాగుతున్న బెజవాడ నాగేశ్వరరావు, గుప్తాలు తమ పదవిని కాపాడుకోవడంలో మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ఆధ్వర్యంలో ఉన్న కౌన్సిలర్లను తమ అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ వర్గంలో ఉన్న కౌన్సిలర్లను తమ వర్గంలో ఉంచేటట్లు క్యాంపు రాజకీయాలకు తెర తీశారు. మరి మున్సిపల్ వైస్ చైర్మన్లు ఎదుర్కొంటున్న అవిశ్వాస తీర్మానం ఏ విధమైన మలుపులు తిరుగుతోందో వేచి చూడాల్సిందే. ప్రస్తుతానికి మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న పిల్లా రమాకుమారి బిజెపి పార్టీకి చెందిన కౌన్సిలర్‌గా ఉండగా ఒకరు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ మరొక్కరు ఇండిపెండెంట్ కౌన్సిలర్‌గా ఉన్నారు. వీరికి మరి కొంతమంది మద్దతు ఉన్నట్లు వారిని ఒక దగ్గర ఉంచి అవిశ్వాస తీర్మానం రోజున తీసుకొచ్చే విధంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏది ఏమైనా మున్సిపల్ రాజకీయం రసవత్తరంగా మారడంపై నియోజకవర్గంలో ఆశక్తికరమైన చర్చ జరుగుతోంది.




## ఎండను సైతం లెక్కచేయక పోటెత్తిన భక్తులు

**అనకాపల్లి, మే 11, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఆదివారం భక్తులతో పోటెత్తింది. మండుటెండలను సైతం లెక్క చేయక గంటలకొద్దీ క్యూ లైన్లు లో ఉండి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా చుట్టుపక్కల నుండి పట్టణ గ్రామీణ ప్రాంతాలు నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని, ఆలయ ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కోటమి నాయకులు, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## కిట కిటలాడిన అమ్మవారి ఆలయం

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి ఆలయం ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వందలాదిమంది భక్తులతో కిటకిటలాడుతూ కనిపించింది. మహిళా భక్తులు అమ్మవారికి పసుపు కుంకముల సమర్పించి.. మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి శ్రీ సూక్తం.. దుర్గా సూక్తం తో పూజలు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గూడుపమ్మ తల్లి ఆలయం పిల్లలు, పెద్దల తో సందడిగా కనిపించింది. అనేక దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వంటలు చేసుకుని భోజనాలు చేశారు.

## రోడ్డు వేశారు... మార్జిన్లు మరిచారు..

**రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గడు ఒకుర్తి పంచాయితీ గొబ్బిలమడుగు కొండ ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో రూ. 1.50 కోట్లు ఉపాధిహామీ నిధులు తో 1500 మీటర్ల సీసీ రోడ్డును వేయడం జరిగింది. కాని రోడ్డు కు ఇరుప్రక్కల మార్జన్లు కు గ్రావెల్ వేయకపోవడం వల్ల ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు అంచులు కోతకు గురైయినాయి. దశాబ్ద కాలంగా రాజవొమ్మంగి.. అడ్డతీగల మండలాలను కలిపే ఈ రహదారి పూర్తి కావడంపట్ల గిరిజన ప్రజానీకం ఆనందం వ్యక్తం చేశారు. మార్జిన్లకు మట్టి వేయకపోతే కొండప్రాంతంతో వల్ల రోడ్డుకు నష్టం జరుగుతుంది.



## ఎస్ రాయవరంలో సందడి చేసిన పూర్వవిద్యార్థులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఎస్.రాయవరం ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలలో ఆత్మీయ కలయిక సమావేశం తో ఆదివారం సందడి చేశారు. ఈ ఆత్మీయ కలయిక సమావేశం పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 1999 2000 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయతగా పలకరించుకొని చిన్ననాటి తీపి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ముందుగా పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా పూర్వ విద్యార్థులు స్వాగతం పలికి వారికి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులైన ఉద్దండం రాజేశ్వరరావు, ఎం వెంకయ్య (బాబురావు), వి. కొండలరావు, ఆర్. మోహన్ రావు, ఎన్ శ్రీనివాసరావు, ఎం సత్యనారాయణ, ఎస్. కళ్యాణ్‌రావు, ఎల్.ఎస్. నాయుడులను గౌరవిస్తూ వారి పాదాలు కడిగి పూజలు నిర్వహించి ఆ నీళ్లను విద్యార్థుల





శిరస్సుపై చల్లుకొని ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరు జీవితంలో పాడయితే బాధపడేది జీవితంలో ఉన్నత స్థానంలో కెళ్ళి బాగుపడితే ఆనందపడేది ముగ్గురే ముగ్గురు ఒకటి తల్లి, రెండవ వారు తండ్రి, మూడో వారు గురువు వీళ్ళ మనసులో తారతమ్యం ఉండదు, ఈర్ష్యా ద్వేషాలు ఉండవు కక్షలు ఉండవు పిల్లలు ఉన్నత స్థానంలో ఉంటే గర్వపడేది వీళ్ళు ముగ్గురే అన్నారు. ఎవరికైనా ఈర్ష్యా ద్వేషాలు ఉంటాయి గాని ఈ ముగ్గురికి మాత్రం అలాంటి ఈర్ష్య ద్వేషాలు ఉండవన్నారు. మేము కోరుకునేది ఆనందపడేది గర్వపడేది మా దగ్గర నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే అన్నారు. మేము భౌతికంగా ఎంత ఆస్తి సంపాదించిన సొసైటీలో ఉన్నప్పుడు మాకు ఎదురుగా వచ్చి కాళ్ళకి నమస్కారం చేసి మాస్టారు నేను మీ దగ్గర చదువుకున్న విద్యార్థి ని నేను ఒక సంస్థలో ఉద్యోగం చేస్తున్నాను, అంటే అంతకుమించిన ఆనందం ఉండదన్నారు. మీరు కూడా ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థులు ఒక్కొక్క స్థానంలో గొప్ప స్థానంలో ఉంటున్నారు. మీ పిల్లల్ని కూడా మంచి అలవాటు నేర్పించండి మంచి మార్గాన్ని నడిచేలా చేయండి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకునేలా చూడండి అంటూ సూచించారు. మా దగ్గర నేర్చుకున్న చదువు వలన మీరు ఎంత మంచి పేరు తెచ్చుకున్నారో అలాగే మీ పిల్లలు కూడా అలాంటి మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చుకోవాలని ఆ విధంగా పెంచాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మీకు ఖాళీ ఉందో లేదో కానీ పిల్లలను మాత్రం చాలా గారాబంగా పెంచుతున్నారు అది మంచిది కాదన్నారు. పిల్లలకు స్కూలు పాఠాలలే కాకుండా సొసైటీలో ఏం జరుగుతుందో పిల్లతెలిసేలా చెప్పి పెంచండి అని సూచించారు. మంచి మంచి మాటలతో నీతి కథలుతో పిల్లలకు తెలియజేసి పెంచాలని ఆ సమయంలో కష్టనష్టాలు కూడా తెలియజేయాలని అన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక సమీక్ష

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని చినదొడ్డిగళ్ళు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక సమీక్ష ఆదివారము పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు పురస్కరించుకొని గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తక సమీక్ష నిర్వహించారు. ఈ పుస్తక సమీక్షలో విద్యార్థులు వారికి నచ్చిన పుస్తకాల పుస్తకాలను ఇచ్చి పుస్తకము పేరు రచయిత పేరు పుస్తకములోని సారాంశం మొదలగు వివరాలను విద్యార్థులచే చదివించారు. పుస్తకంలోని తెలియని అర్థాలను చెప్పి పుస్తకములను పుస్తకములను చదివించారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు పుస్తకం చదవటం అలవాటు చేసుకోవాలని జనార్దన్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాలలు చెందిన 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చోడవరం ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో సహస్ర దీపాలంకరణ

**చోడవరం, మే 11, ప్రభాతవార్త**



చోడవరం శ్రీశ్రీశ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో సహస్ర దీపాలంకరణ ఘనంగా నిర్వహించారు శ్రీవారి ఉత్సవ కమిటీ చైర్మన్ వింజమూరి శంకర్ శ్రీవారి అక్షయపాత్ర ఫౌండేషన్ చైర్మన్ తాడి పనస రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో సహస్ర దీపాలంకరణ నిర్వహించారు అలానే వేకువజాము నుండి స్వామివారికి విశేష పూజలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అక్షయపాత్ర సొసైటీ సభ్యులు, శ్రీవారి సేవకులు, చావలి నూకరాజు ఉపాధ్యాయుల శ్రీనివాస్, అర్చకులు శ్రీమాన్ అరవెల్లి శేష రామ గోపాలచార్యులు, గుంటూరు శాంతా రామాచార్యులు, గుంటూరు వాసు, లలిత మహిళా మండలి గ్రూపు సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## వీర జవాన్ మురళీ నాయక్‌కు అశ్రునివాళి

**గొలుగొండ, మే 11, ప్రభాతవార్త**




దేశ రక్షణలో వీరమరణం పొందినా వీర జవాన్ మురళి నాయక్ ఆదివారం మండల కేంద్రంలో మాజీ సైనికులు ఆధ్వర్యంలో అశ్రునివాళి అర్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో పాక్ సైనికుల పాశవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ మురళి నాయక్ కు జోహార్ లంటూ నినాదాలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా చెందిన మురళి నాయక్ దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ పాక్ సైనికుల పాశవిక దాడిలో గురువారం వీర మరణం చెందడం యావత్ జాతి గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. భారత్, పాక్ దేశాల మధ్య యుద్ధాన్ని నిలువరించి శాంతిని నెలకొల్పేందుకు ప్రపంచ దేశాలు చొరవ చూపాలని అన్నారు. వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎవరితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ సైనికుడు పండా శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బాల్యవివాహం వద్దు సామీ.. విద్యాభ్యాసం ముద్దు సుమీ..!

### - "హెల్పింగ్ హాండ్స్" ఆధ్వర్యంలో సామాజికహిత కార్యక్రమం

**కొయ్యూరు, మే 11, ప్రభాతవార్త**



బాల్యవివాహాలు చేయడం వలన ఎన్నో అనర్థాలు పొంచి ఉంటాయని, ఆ వయసులో పిల్లలకు విద్యాభ్యాసమే ఎంతో ప్రధానమని హెల్పింగ్ హాండ్స్ సభ్యులు టి.మల్లేష్ అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలంలోని డౌనూరు పంచాయతీ, జోదుమామిడి గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక సామాజికహిత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విద్య యొక్క ప్రాముఖ్యత కోసం, అలాగే చిన్నతనంలో బాల్యవివాహాలు చేసుకోవద్దని, ఆరోగ్యపరంగా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు చిరు సన్మానం తో పాటు బుక్స్, సర్టిఫికెట్ లు అందజేశారు. అనంతరం యువతకు స్పోర్ట్స్ పరంగా ప్రోత్సహించాలని వాలీబాల్ కిట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు టి మల్లేష్ తో పాటు జి తిరుపతి బాబు, దేవరాజ్, సన, రాజు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ కోశాధికారిగా వియ్యపు సత్యనారాయణ

**ఎలమంచిలి, మే 11, ప్రభాతవార్త**






పట్టణంలోని పివి కాంప్లెక్స్ ఆవరణలో కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగిన న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఉమ్మడి విశాఖ జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన వారితో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారిగా నియమితులైన ఎలమంచిలి టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అతికినిశెట్టి సత్యనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అతికిని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు అసోసియేషన్ కు చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని టైలర్స్‌కు మరిన్ని సేవలు అందించాలని కోరారు. రాష్ట్ర కోశాధికారిగా నియమితులైన వియ్యపు సత్యనారాయణ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా సంఘానికి చేసిన సేవలకు గుర్తించి ఎలమంచిలి సొసైటీకి అధ్యక్షులుగా పనిచేస్తున్న నాకు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదములు తెలియజేశారు. ఎప్పటిలాగే టైలర్స్ కి అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి టైలర్స్ కు అందవలసిన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారులు టి పుల్లయ్య నాయుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి భాస్కరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి త్రినాథ్, కార్యవర్గ సభ్యులు రసూల్, సత్యనారాయణ, స్థానిక టైలర్స్ డి సూరిబాబు, మల్ల శ్రీను, డి శేషుబాబు, కట్టా సత్యనారాయణ, మిడుతూరి అప్పారావు, టైలర్లు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలు గోడ పత్రిక ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న

**గొలుగొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**



దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ వికాసతరంగిణి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్ నారాయణ చిన్న జీయర్ స్వామి సమక్షంలో మే 30, శుక్రవారం ఉదయం 10 గంటలకు అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవపేటలోని ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో 108 ఆదివాసి జంటల వివాహాలకు నిర్వహించనున్న సామూహిక వివాహాల కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న వెనుకబడిన, పేద ప్రజలకు ఆసరాగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, వికాసతరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

## భానుడు ప్రతాపంతో విలవలాడిన పట్టణ ప్రజలు

**ఎలమంచిలి, మే 11, ప్రభాతవార్త**



పట్టణములోని గత కొద్ది రోజుల నుండి వాతావరణంలో మార్పు రావడంతో ఉదయము నుండే భానుడు ప్రతాపంతో ప్రజలు విలవెలలాడుతున్నారు. ఆదివారం ఉదయం నుండే వేడి వడగలుపులతో ఉదయం 10 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. అధికారులు అత్యవసర సమయాల్లో తప్ప ప్రజలు బయటికి రాకూడదని ఒకవేళ వచ్చినట్లయితే తగు విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

**గొలుగొండ, మే 11, ప్రభాతవార్త**




స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు పాల్గొని పలు చారిత్రక విషయాలు నేటి పోటీ తత్వంలో ఆచరించవలసిన విధానాలపై వివరించారు. వేసవిలో ఆటలతో పాటు విజ్ఞానాన్ని కూడా కల్పించాలని తద్వారా విద్యార్థులు ఆటవిడుపు కాకుండా తమ చదువును కూడా కొనసాగించినట్లుగా ఉంటుందన్నారు. కథలు వ్యాచారచనలు క్విజ్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఉత్సాహాన్ని ఆహ్లాదాన్ని కల్పిస్తూ కొనసాగిస్తున్నారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్టు

**కసింకోట, మే 11, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యవరం పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురును అరెస్టు చేసినట్లు కసింకోట పోలీసులు ఆదివారం తెలిపారు. కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై మనోజ్ కుమార్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సూర్యరావు, కానిస్టేబుళ్లు మూర్తి, లక్ష్మణ్, రాజశేఖర్‌లతో కలిసి బయ్యవరం గ్రామ పరిసర ప్రాంతంలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న విషయం, విశ్వాసనీయ సమాచారంతో అక్కడ దాడి నిర్వహించారు. దాడిలో అనుమతులులేని రీతిలో జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు గుర్తించి పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి గేమింగ్ కార్డులు, 28,040 నగదు, 5 బైకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు హెచ్చరించారు.

## 20 న ఐటీడీఏ టూరిజం కార్మికులు సమ్మె


**అరకులోయ, మే 11, ప్రభాతవార్త**



ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టే సమ్మెలో భాగంగా అరకు ఐటిడిఏ టూరిజం కార్మికులు గిరిజన మ్యూజియం, పద్మావతి గార్డెన్, చాపరాయి, కొత్తపల్లి జలపాతం, కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నామని ఈ మేరకు స్థానిక మేనేజర్లకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు దాడి రాజు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మె జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కార్మికులకు పిలుపునిచ్చారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న పర్మనెంట్ చేయకపోగా, కనీస వేతనాల చట్ట ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అందడం లేదని తెలిపారు. ధరల పెరుగుతున్న వేతనాలు పెరగడం లేదని కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. 20 తేదీన అన్ని యూనిట్లు మూసివేసి విధులు బహిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వంతల రాజు, జయరాజు, రాంబాబు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

12-5Pg6exHMNWJQE.qxd:12-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1





గురుసంక్రమణ హోమాల సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# శ్రీకాళహస్తిలో గురు సంక్రమణ హోమాలు

**శ్రీకాళహస్తి,మే 11ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం నిత్యం పూజలు,వేద మంత్రాలపఠనంతో పునీత మౌతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం పట్టణం లోని తేరువీధిలోని పుష్పగిరి మఠంలో గురు సంక్రమణ హోమాలు,అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఆర్చకులు వరదాగురుకుల్ పర్యవేక్షణలో 'గురు సంక్రమణ పరిహార హోమాలు' భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి తేరువీధి వేద మంత్రాల పఠనంతో దద్దరిల్లింది. ఆదివారం కావటంతో స్థానిక ఆధ్యాత్మిక వాదులతో పాటు చెన్నై నుంచి భక్తులు కూడా విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ శివశక్తిసేవా ఛారిటబుల్ ట్రస్టు సారధ్యంలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ప్రతి ఏటా గురువు రాశి మారటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో గ్రహాల్లో పంచమగ్రహం అయిన బృహస్పతి వృషభరాశి నుంచి మిధునరాశిలో ప్రవేశించిన సందర్బంగా పూజలు,హోమాలు నిర్వహిస్తున్నట్లు వరదాగురుకుల్ వివరించారు. ప్రతి ఏటా బృహస్పతి ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారే సమయంలో కొన్ని రాశుల వారు ఉపశమనం చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు.ఈ నేపథ్యంలో బృహస్పతి వృషభరాశి నుంచి మిధున రాశిలోకి మారిన సమయంలో మేష, సింహా, కన్యా, వృశ్చికం,మకర, మీన రాశుల వారుపరిహారం చేసుకోవాల్సి ఉందని వివరించారు.

**హోమాలు, పూజలు:** శ్రీకాళహస్తిలోని తేరువీధిలోని పుష్పగిరి మఠం ఉదయం చక్కగా అలంకరించారు. మామిడి తోరణాలతో, అరటి చెట్లతో ముస్తాబు చేసారు.సుమారు పాతిక మంది వేదపండితులు వేద మంత్రాలను పఠించటం జరిగింది. ఈ సందర్బంగా వరదగురుకుల్ స్థానిక ఆచార సంప్రదాయం మేరకు కలశ స్థాపన గావించారు. హోమగుండం వెలిగించారు. పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి గావించారు.ఈ సందర్బంగా హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. లోకకళ్యాణార్థం నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చాలా మంది తమ పేర్ల మీద హోమాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా వేదపండితులు వరదాగురుకుల్‌తోపాటు కమలాకర్ గురుకుల్, తేజ గురుకుల్, కార్తీక్ గురుకుల్, గణేష్,సురేష్ గురుకుల్స్‌తోపాటు తమిళనాడుకు చెందిన పలువురు అర్చకులు హాజరయ్యారు. ట్రస్టుకు సంబంధించిన అధ్యక్షులు జయసుధ, కార్యదర్శి సిద్దులునాయుడు,కోశాదికారి నీలకంఠం గురుకుల్ తదితరులు పర్యవేక్షించారు.

**15నశ్రీకాళహస్తీశ్వరాలయంలో..**

గురు గ్రహం రాశి మారిన సమయంలో ఈ నెల 15న శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్వాహాకులు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్ వివరించారు. ఈ నెల 15న గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.



# గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించిన పెంచలకోన

## వైభవంగా నృసింహా జయంతి


**రాపూరు (నెల్లూరు), మే 11, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ఆదివారం నృసింహా జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు పెంచలో గోవిందో..గోవిందా అంటూ చేసిన గోవింద నామస్మరణలతో పెంచలకోనలో కోండ కోనలు ప్రతిధ్వనించాయి. శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో విశేష పర్వదినమైన నృసింహా జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని తలనీలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎండవేడి ఎక్కువ వుండటంతో స్వామి వారి కోనేరులో పలువురు స్నానాలు చేసి సేద తీరారు. సంతానం లేని మహిళలు అమ్మవారి ఆలయం పక్కనే వున్న చెట్టుకు సంతానం కలగాలని వారి చిర పైటను చింపి అందులో రాళ్ళు పెట్టి తమకు సంతానం ప్రసాదించాలంటూ చెట్టుకు ఊయల ముడుపులు కట్టారు. ఆరోగ్యం సరిగా లేని మహిళలు స్వామివారి ఆలయం, అమ్మవారి ఆలయం ముందు వరపడి మొక్కుకున్నారు. ఎండదాటికి తట్టుకోలేక భక్తులు ఆలయం పరిసరాలలో వున్న చెట్ల కింద సేద తీరారు.కోనకు పెద్ద ఎత్తున వస్తున్న భక్తులకు దాతలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. రాపూరు పెంచలకోన రోడ్డులో రాపూరు పడమర వీధి మిత్ర బృందం అన్నదానం ఏర్పాటు చేయగా, ఆర్.ఎస్.ఎస్ రాపూరు శాఖ వారు, రాపూరు మండల ముదిరాజ్ అసోషియేషన్ వారు మజ్జిగ, మంచినీరు సరఫరా చేశారు. బోజ్జనపల్లి పంచాయితీకి చెందిన మూరంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి, భక్తులకు మజ్జిగ, మంచినీరు. సరఫరా చేశారు. వెలుగోను క్రాస్ రోడ్డు వద్ద వెలుగోను యూత్ అసోసియేషన్ వారు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. పెంచలకోనలో సైతం పలువురు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11,30కి పెనుశిల లక్ష్మీనరసింహస్వామికి, ఉభయ దేవేరులకు ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), శాస్త్రోక్తంగ నిర్వహించారు. ఇందులో బాగంగా స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు,పెరుగు, నెయ్యి, తేనే, పంచదార వంటి పంచామృతాలతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమం జనం(అభిషేకం), శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారి అభిషేకాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగా సంతోష్ అనూష, బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, పలువురు సేవా కమిటీ సభ్యులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, తిరుమల వేదపాఠశాల పంచారాత్ర ఆగమపండితుడు రామానుజా చార్యులు,ఆలయ ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి తదితరులున్నారు.

## ఆర్టీసీ బస్సు, కారు ఢీ

# మహిళ మృతి, ముగ్గురికి గాయాలు

### అరుణాచలం ఆలయానికి వెళుతూ ప్రమాదం

**రొంపిచెర్ల, మే 11, ప్రభాతవార్త :** తమిళనాడులోని అరుణాచలం ఆలయానికి వెళుతూ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన చిత్తూరుజిల్లా తిరుపతి -మదనపల్లి జాతీయ రహదారిలో జరిగింది. బాధితుల కథనం మేరకు.. వైయస్సార్ కడప జిల్లా, యర్రమ్మక్క పల్లెకు చెందిన రమణ కుటుంబ సభ్యులు 7 మంది అరుణాచలం ఆలయ దర్శనం కోసం ఆదివారం బయలుదేరారు. చిత్తూరు మీదుగా వెళ్లాల్సిన వారు తిరుపతికి వెళ్లి అక్కడ దేవుని దర్శనం చేసుకుని మళ్లీ అరుణాచలం పోదామని వెళుతుండగా రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు బస్ షెల్టర్ వద్ద తిరుపతి నుంచి రాయచోటికి వెళ్తున్న ఆర్టీసీ డీలక్స్ బస్సు, అరుణాచలం వెళుతున్న కియా సెల్టోస్ కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న రమణ(59), భార్య రాధ(55), చైతన్య (16), రేష్మికా (4) గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ




ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన మహిళ రాధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దైవదర్శనానికి వెళుతూ జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు, కారు రెండూ దెబ్బ తిన్నాయి. రొంపిచర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పంచేడులో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమి పూజ

## రైతు అమర్‌నాధ్‌రెడ్డి దాతృత్వాన్ని ప్రశంసించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**బుచ్చి (నెల్లూరు), మే 11, ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని పంచేడు వద్ద మినగల్లుకు వెళ్ళేదారిలో 2 కోట్లా 77 లక్షల వ్యయంతో 33 / 11 కెవి సబ్‌స్టేషన్‌కి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు సబ్‌స్టేషన్ మంజూరు అయినా దానికి స్థలం దొరకడం కొంత ఇబ్బంది అయిందని ఆ సమయంలో పంచేడుకు చెందిన పెనాక అమర్‌నాద్‌రెడ్డి మంచి మనస్సుతో స్థలాన్ని ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని అమర్‌నాద్‌రెడ్డిని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని ముందుకు వెళుతుందని అన్నారు. కోవూరు నియోజకవర్గంలో 2కోట్లా 77 లక్షల వ్యయంతో 33/11 కెవి సబ్‌స్టేషన్ మంజూరు చేసిన విద్యుత్‌శాకా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ వల్ల ఇస్కపాళెం, పంచేడు, అన్నారెడ్డి పాళెం గ్రామాల పరిధిలో లోఓల్టేజి సమస్య ఉండదని అన్నారు. ప్రజలు సోలార్ పైన కూడా దృష్టి సారించాలని అన్నారు. సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 60 వేల రూపాయాలు నుండి 78 వేలు వరకు సబ్సిడి వస్తుందని అన్నారు. ఒక్కసారి సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 20-25 సంవత్సరాల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరు సోలార్ ప్యానల్స్ వినియోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, జెన్కో ఏడి రమేష్ చౌదరి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీహరి, మినగల్లు సర్పంచ్ పూజిత,రాము, పెనాక అమర్‌నాద్‌రెడ్డి కుటుంబసభ్యులు, బత్తల హరికృష్ణా,ఎం.వి శేషయ్య,ఏటూరు శివరామకృష్ణారెడ్డి,కోడూరు కమలాకర్‌రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, వింజం రామానాయుడు, వల్లూరు రాఘవరెడ్డి ,తాళ్ళ నరసింహస్వామి,వల్లూరు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్ ,ట్రాన్స్‌కో ఏడి



సతీష్, టౌన్‌ఏఇ మనోహార్, రూరల్ ఏఇ శ్రీనివాసులు, సంగం ఏఇ మన్మదరావు, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యాక్షురాలు నాగిరెడ్డి కీర్తనారెడ్డి, మహేంద్ర, రఘురాంరెడ్డి, పలువురు టిడిపినాయకులు, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఎప్‌సెట్ 2025 ఫలితాల్లో చరిత్ర తిరగ రాసిన నారాయణ

## రెండు విభాగాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ నారాయణదే, 10 లోపు 5, 100 లోపు 54 ర్యాంకులు నారాయణ విద్యార్థులవే!

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఎప్‌సెట్- 2025 ఫలితాలలో నారాయణ విద్యార్థులు సంచలనాలు ఆవిష్కరించారు. ఇంజినీరింగ్, అగ్రి ఫార్మసీ రెండు విభాగాల్లోనూ రెండు స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో చరిత్ర సృష్టించింది నారాయణ. స్టేట్ 1,1,8,9,10,11 వంటి అత్యుత్తమ ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ భరత్ చంద్ర (హెచ్.టి.నెం: 2522ఇ09038) కైవసం చేసుకోగా,బణి బ్రత మాజీ హెచ్‌టినెం (2526సి18057)8వ ర్యాంకు,శ్రీ కార్తీక్(హెచ్.టి.నెం: 2526ఇ7009)స్టేట్ 10వర్యాంకు సాధించారు.అదే విధంగా11,13,14,16,19. 21,23,25,29,30,35,38,42,45,48,49, 50,56,57,58, 63,64,65,66,68,70,74, 76,78, 82,83, 87,92,94,95,97 వంటి 100లో 39 ర్యాంకులు,అగ్రి, ఫార్మసీ విభాగంలో పి,సాకేత్ రెడ్డి ( హెచ్‌టి నెం : 2511ఇ05290) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా,ఏ శామ్యూల్ సాత్విక్ (హెచ్‌టి నెం : 2513సి01226) స్టేట్ 9వ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. అదే విధంగా 31,40,43,46,53,59,61,62,67,72,82,93,99, వంటి ట్యాప్ 100 ర్యాంక్‌లలో 15 ర్యాంకులు నారాయణ విద్యార్థులే చేజిక్కించుకున్నారు.



మొత్తం 10లోపు 5,100 లోపు 54,500 లోపు 265, 1000 లోపు 492 ర్యాంకులు సాధించి విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశయాల సాధనకు ఒక్క నారాయణ మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించారని నారాయణ విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ పి. సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు.అదే విధంగా ఇంజనీరింగ్‌లో విభాగంలో 100 లోపు 39 ర్యాంకులు కేవలం నారాయణ విద్యాసంస్థల ప్రణాళికతో సాధించినట్లు చెప్పారు. అగ్రి,ఫార్మసీ, విభాగంగా 100 లోపు 15 ర్యాంకులు నారాయణ విద్యార్థులు సాధించడం మెడికల్ ప్రోగ్రామ్‌పై నారాయణ విద్యాసంస్థలకు ఉన్న పట్టును రుజువు చేసిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గత సంవత్సరంలో పోలిస్తే సీటు సాధించే ర్యాంకులు సంఖ్య అధికంగా ఉండటాన్ని గమనించాల్సి న విషయమన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సింధూర నారాయణ మాట్లాడుతూ గత 46 సంవత్సరాలుగా కేవలం టాప్ ర్యాంకులను పరమావధిగా చేసుకుని రూపొందించిన నారాయణ విశిష్ట విద్యా ప్రణాళిక ద్వారానే ఈ ఘనవిజయాలను సాధించగలిగా మన్నారు. అదే విధంగా ఈఏపీసెట్‌గా మారిన ఎంసెట్‌లోనూ నారాయణ విజయప్రస్థానం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఎంసెట్ ఫలితాలలో ఇంజినీ రింగ్, మెడికల్ విభాగాలలో టాప్ ర్యాంకులు సాధిస్తూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నామని, ఈ పోటీ పరీక్షలలో తమకు పోటీ అనేది లేకుండా నిరంతరంగా శ్రమిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. తమ రెగ్యూలర్ విద్యాప్రణాళికలో ప్రతి వారం ఎన్‌లెర్న్ సాఫ్ట్వేర్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టు, ఆన్‌లైన్ మాక్ టెస్టు నిర్వహిం చటంతోనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాత వాలను ప్రదర్శించగలిగారని తెలిపారు.డైరెక్టర్ పి.శరణి నారాయణ మాట్లాడుతూ టాప్ ర్యాంకులు సాధించిన వారికి అత్యధిక సంఖ్యలో నారాయణ స్కూల్స్లో చదివిన విద్యార్థులే ఉన్నారన్నారు. అలాగే జేఈఈ మెయిన్ 2025లో దేశవ్యాప్తంగా 300/300 మార్కులు సాధించి ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన బణిబ్రత మాజీ (హెచ్ టి.నెం :250310 746461) మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన నారాయణ విద్యార్థి కావటం ఎంతో గర్వకారణమన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు.

# ద్వారకా తిరుమలేశునికి దుర్గమ్మ పట్టువస్త్రాలు

## దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ, సౌకర్యవంతంగా, త్వరితంగా దర్శనానికి ఇఓ చర్యలు

**ఇంద్రకీలాద్రి, మే 11, ప్రభాతవార్త:** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారు ద్వారకా తిరుమలేశునికి ఆదివారం పట్టువస్త్రాలందించారు. ద్వారకా తిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి స్వయానా తోబుట్టువు దుర్గమ్మవారి తరపున శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కు చెందిన ఆలయ ఇఓ వికె శ్రీనానాయక్ దంపతులు వేదపండితులతో ఆలయ అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్ళి సాయంత్రం పట్టువస్త్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలను అందించడానికి ద్వారకా తిరుమలకు చేరుకున్న ఇఓ వికె శీనా నాయక్ దంపతులు మరియు పండిత బృందానికి ద్వారకా తిరుమల దేవా లయం ఇఓ ఎన్‌వివిఎస్ఎన్ మూర్తి వేదమర్యాదలతో, మంగళవాయిద్యాలతో స్వాగ తం పలికి శ్రీ ద్వారకా తిరుమల వేంకటేశ్వర స్వామివార్ల సన్నిధికి తీసుకెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వికె శీనా నాయక్ దంపతులు, ఇంద్రకీలాద్రి పండిత బృందంకు ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రసాదాలు, చిత్రపటం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



దుర్గమ్మ ఆలయ ఇఓ వికె శీనానాయక్ బృందానికి జ్ఞాపక నందిస్తున్న ద్వారకా తిరుమల ఇఓ, విరాళమందించిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న

**దుర్గమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ:** దుర్గమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన దర్శనమయ్యేలా ఇఓ వికె శీనా నాయక్ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు వేసవి తాపం ఉపశమానికి మజ్జిగ పంపిణీ చేశారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారంనాడు వేదోక్తంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణ పారాయణ, సూర్య నమస్కారాలు, సూర్య స్తుతి, ద్వాదశాదిత్య స్తుతి తదితర వేదమంత్రాలను పఠిస్తూ పూజాదికాలు నిర్వహించారు.అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మకు నృత్య నీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం విజయవాడకు చెందిన శ్రీ కనకదుర్గ నృత్యమందిర్ నృత్య విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పలు కీర్తనలకు, సంకీర్తనలకు, భక్తిగీతాలకు అనుగుణంగా నృత్యనీరాజనమర్పించి భక్తులను ఆకట్టుకున్నారు. కళాకారులకు దుర్గమ్మవారి దర్శనాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఆలపాటి పార్థసారధి రు1లక్ష విరాళాన్ని ఆలయాధికారులకు ఆదివారం అందించారు. దాతకు, వారి కుటుంబీకులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# మురళీ నాయక్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

## శాంతి ర్యాలీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

**అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో :** 25 ఏళ్లకే దేశం కోసం ప్రాణాలర్పించిన అగ్ని వీర్ జవాన్ మురళీ నాయక్‌ని నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని ఆదివారం సాయంత్రం అనంతపురం నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, కాంగ్రెస్ పార్టీ అనంతపురం నియోజకవర్గ ఇంచార్జ్ దాదా గాంధీ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులు, కూటమి పార్టీల నాయకులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, అనంతపురం నగర వాసులు కులాలకు మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్లాక్ టవర్ నుంచి సప్తగిరి ప్రదర్శన సాగింది. జోహార్ మురళీ నాయక్ అంటూ ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున నినదించారు. అమరవీరుల స్తూపం వద్ద మురళీ నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చి దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు మురళీ నాయక్ అని దగ్గుపాటి కొనియాడారు. ఈరోజు దేశం మొత్తం ఆ గ్రామం



అనంతపురం జిల్లా కేంద్రంలో మురళీనాయక్‌కు కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న నేతలు

నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు, లలిత్ సర్కిల్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వరకు ఈ వైపు చూసేలా చేశారన్నారు. మురళీ నాయక్ త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరువదన్నారు. మురళీ నాయక్ తల్లిదండ్రుల ఆవేదన చూస్తుంటే ఎవరికి కన్నీళ్లు ఆగడం లేదన్నారు. దేశానికి ఒక వీరున్ని అందించిన ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 50 లక్షల పరిహారం, ఐదు ఎకరాల స్థలం, 380 గజాల ఇంటి స్థలం కేటాయించినట్లు తెలిపారు. కల్లి తండాకు మురళీ నాయక్ తాండగా పేరు మార్చడంతో పాటు నియోజకవర్గ కేంద్రంలోనూ, జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారన్నారు. మురళీ నాయక్ ప్రాణ త్యాగం నేటితరం యువతరానికి స్ఫూర్తి కావాలన్నారు. యువత సైన్యం వైపు అడుగులు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ.. పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పుల్లో మురళీ నాయక్ మరణించడం చాలా బాధాకరమన్నారు యావత్ దేశాన్ని ఈ సంఘటన కలచివేసిందన్నారు. ఇవాళ ఆయన అంత్యక్రియల్లో ప్రభుత్వంలో ముఖ్య నాయకులంతా హాజరై నివాళులర్పించామన్నారు. ఇప్పటికే ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం కూడా ముందుకొచ్చిందన్నారు. ఆ వీరుడిని ఎప్పటికీ.. ఈ ప్రాంతం మరువదని పార్థసారథి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, యువత పాల్గొన్నారు.

## నీడ్ ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు : నీడ్ వేణు



సాలూరు, మే 11 ప్రభాతవార్త

మదర్స్ డే సందర్భంగా నీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్‌కి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పట్టణ వై.టి.సి.గర్భిణీ స్త్రీల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ పిల్లల కోసం తల్లి ఎన్నో త్యాగాల ను చేస్తుందని అలాగే ఆమె అపార ప్రేమను మదర్స్ డే తెలియజేస్తుందని అన్నారు. బ్రహ్మకు మారి సిస్టర్స్ వారి బృందం కేక్ కట్ చేసి అలాగే చీరలు అందరికీ పంచి పెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం పరిచారు. అలాగే అలాగే వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఇంకా వాసవి క్లబ్ ఉమెన్ ప్రెసిడెంట్ వారు ఫ్రూట్స్ ఇంకా న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేసారు. ఐటిసి మేనేజర్ విద్యాసాగర్, నీడ్ మోహన్, కనకత్నం వసంత తదితరులు పాల్గొన్నారు.

## భారత్ మాతాకీ జై అంటూ క్రీడాకారుల ర్యాలీ...

శృంగవరపుకోట, మే 11 ప్రభాతవార్త



ఒకపక్క పాకిస్థాన్‌తో యుద్ధం చేస్తూ భారత దేశాన్ని రక్షిస్తూ మరోపక్క యుద్ధంలో భరత మాత ముద్దు బిడ్డలను కాపాడేందుకు ప్రాణాలను అర్పిస్తున్న భారత దేశ సైన్యానికి ఇవేమా హృదయపూర్వక ధన్యవాదాలు, నివాళులు తెలుపుతూ ఆదివారం ఎస్.కోట పట్టణంలో వందలాది మంది క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్.కోటలోని కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో మండలంలోని ధర్మవరం ప్రభుత్వ హైస్కూల్ పీడీ పి.శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి బాడ్మింటన్ శిక్షణా శిబిరంలో పాల్గొంటున్న క్రీడాకారులతో దేవిబొమ్మ జంక్షన్ మీదుగా వన్ వే ట్రాఫిక్, కాపువీది, పెద్దవీదిలలో భారత్ మాతాకీ నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు. దేవిబొమ్మ జంక్షన్‌లో మానవహారం చేపట్టారు. ఈకార్యక్రమంలో అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారిణి కొణదం ప్రీతి, జాతీయ స్థాయి బాడ్మింటన్ క్రీడాకారుడు అంబటి స్వామి నాయుడు, స్థానిక బాడ్మింటన్ కోచ్‌లు మహమ్మద్ ఖలీలుల్లా, భరణికాని హరిక,పంపాన మౌనిక,వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఈఏపిసిఈటి ఫలితాలలో మన్యం జిల్లా వాసి ప్రతిభ

కొమరాడ, మే 11, ప్రభాతవార్త



తెలంగాణలో ఆదివారం విడుదలైన ఈఏపిసిఈటి ఫలితాలలో పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణానపురంకు చెందిన భరత్ చంద్ర 150.06 మార్కులతో తెలంగాణ స్టేట్ ఫస్ట్ ర్యాంకును సాధించారు. ఆయన తండ్రి పల్లా రామకృష్ణ విజయ నగరం జిల్లాలోని మెరెన్ పోలీస్ స్టేషన్ (చింతపల్లి)లో హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నారు తల్లి అధికార దమయంతి ఆముదాలవలస మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తు న్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు అనకాపల్లిలో ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఆరు నుంచి పదవ తరగతి వరకు గుడివాడ లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసించారు.10 తరగతిలో 575 మార్కులు సాధించారు.ఇంటర్ ఇడియట్ హైదరాబాదులో ప్రైవేట్ కళాశాలలో చదివి 961 మార్కులు సాధించారు. ఆదివారం విడుదలైన ఈఏపిసిఈటి ఫలితాలలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచి కొమరాడ మండలానికి గుర్తింపును తీసుకురావడం పట్ల పలువురు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అన్న క్యాంటీన్‌పై విమర్శలు తగవు : టీడీపీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవి శేఖర్

నెల్లిమర్ల, మే 11, ప్రభాతవార్త



అన్నా క్యాంటీన్ నిర్వహణపై విమర్శలు గుప్పించిన మండలస్థాయి నేతను సమర్థిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ అభినందించడం సిగ్గుచేటని టీడీపీ సీనియర్ నాయకుడు, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. నెల్లిమర్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడులతో కలిసి రవి శేఖర్ విలేకరులతో మాట్లాడారు. పేదలకు పట్టెడన్నం పెట్టే మహోన్నత లక్ష్యంతో సిఎం చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. అటువంటి అన్నా క్యాంటీన్‌పై బీజేపీ మండలస్థాయి నాయకుడు మైపాడ ప్రసాద్ విమర్శించడం పొత్తుధర్మానికి విరుద్ధమన్నారు. అలా విమర్శించిన నేతను జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ అభినందించడం సరికాదని హితవు పలికారు. కూటమిలో భాగంగా ఉన్న పార్టీలు విలువలు పాటించాలన్నారు. ఇప్పటికైనా సదరు మండలస్థాయి నేతపై బీజేపీ అధిష్టానం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రవిశేఖర్ సూచించారు. లేదంటే రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో గేదెల రాజారావుతోపాటు టీడీపీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి మాట్లాడుతూ వైసీపీ నుంచి బీజేపీలో చేరిన వ్యక్తి పొత్తుధర్మానికి వ్యతిరేకంగా అన్నా క్యాంటీన్ పై విమర్శలు గుప్పించడం సరికాదన్నారు. పూటకో పార్టీ మార్చే నేతకు ఇంకా వైసీపీ వాసనలు పోలేదన్నారు. సదరు బిజెపి నాయకుడు చేసిన ఆరోపణలను నిరూపించేందుకు సిద్ధంగా ఉండాలని రవి శేఖర్ సవాల్ చేశారు. బీజేపీ అధిష్టానం స్పందించి, సదరు నేతను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బైరెడ్డి నాగేశ్వరరావు, బైరెడ్డి కళ్యాణ్, పంచాది కిరణ్, కలిశెట్టి కన్నం నాయుడు, రెడ్డి వేణు, పొడుగు కృష్ణవేణి, చందక గౌరీ, పెంటం నాయుడు, కాళ్ళ రాజశేఖర్, మజ్జి ఆదినారాయణ, ముదిమంచి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికం సైకిల్ కొరకు అనాధ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి : కొల్లి ఈశ్వర్ రావు

రామభద్రపురం, మే 11, ప్రభాతవార్త

వికె యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ వారు ఉమ్మడి విజయనగరం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అనాధ విద్యార్థులకు ఉచితంగా చదివించడం, దూర ప్రాంతం నుండి పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్ పంపిణీ చేస్తుంది గత ఏడాది 500 సైకిల్స్ ఉచితంగా పంపిణీ చేయగా 50 మంది విద్యార్థులకు నెలవారి స్కాలర్షిప్ అందించింది. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఉమ్మడి విజయనగరం జిల్లాలో 100 మంది బాలికలకు సైకిల్స్, 10 మంది మెరిట్ విద్యార్థినిలకు స్కాలర్షిప్ కోసం ఎంపిక చేయనున్నారు కావున బాలికల దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కొల్లి ఈశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్, బాడంగి తెలిపారు.

## ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్‌ల కలయిక



చీపురుపల్లి, మే 11, ప్రభాతవార్త

విజయనగరం శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్లు ఆదివారం చీపురుపల్లిలోని డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున ఇంటివద్ద శ్రీకాకుళం జిల్లా బిసిసిబి చైర్మన్ సివ్వాల సూర్య నారాయణ మావేశం అయ్యారు. ఒకరికి ఒకరు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను బాధ్యతయుతంగా పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో డిసిసిబి సేవలను అందజేయుటకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. రైతులకు అవసరమైన రుణాలు అందజేసి రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిచేస్తూ రైతుల అభివృద్ధి కోసం పాటుపడతామని ఈ సందర్భంగా రెండు జిల్లాల డీసీసీబీ చైర్మన్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అసువులు బాసిన వీర జవానులకు నివాళులు..

చీపురుపల్లి, మే 11, ప్రభాతవార్త

దేశభద్రతలో ఉగ్రముఖలతో పోరాడి అసువులు బాసిన వీర జవాన్ మురళి నాయక్‌కి నివాళులు అర్పులర్పిస్తూ జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం సంతాప సభ నిర్వహించారు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విసనగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా పలువురు జనసేన కార్యకర్తలు వీర మహిళలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిదాడిగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడుల్లో దురదృష్టవశాత్తు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందారనే వార్త ఆంధ్ర రాష్ట్రం, యావత్ భారత్‌లో ప్రతి ఒక్కరినీ కలచివేసింది అన్నారు. అశువులుబాసిన వీర జవాన్ మురళి నాయక్ కు కన్నీటి వీడ్కోలు పలుకుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేసి, ఘన నివాళులర్పించారు.



## టిడిపిలో కష్టపడే కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది..



కురుపాం, మే 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పార్టీ కార్యదర్శి కురుపాం నియోజకవర్గ పరిశీలకు ఆరేటి మహేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో మండలాల వారిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం కురుపాం కోటలోను, జిఎం వలస మండల కేంద్రంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం పార్టీ మండల కన్వీనర్‌లు కొండయ్య, రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల నాయకుల అభిప్రాయాలను తెలుసుకొని నివేదికను అధిష్టానానికి సమర్పిస్తామని తుది నిర్ణయాన్ని పార్టీ నిర్ణయిస్తుందని అందుకు ప్రతి ఒక్కకార్య కర్త కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని కష్టపడే పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడి ఎన్నో ఏళ్ళ తరువాత ఎమ్మెల్యేను గెలిపించుకున్నామని అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కోలా రంజిత్ కుమార్, వి.భారతి, చందక రామకృష్ణ, కర్రీ శ్రీను, ఏ.విప్లవ కుమార్, జియ్యమ్మవలస ఎంపీపీ సురేష్, పార్టీ నాయకులు దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణ, కృష్ణబాబు తదితర రెండు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టించిన వారికే త్వరితగతిన పనులా?



మక్కువ, మే 11, ప్రభాతవార్త

మండలంలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరులో అధికారుల తీరు పలు విమర్శలకు తావిస్తుంది. నూతన విద్యుత్ కనెక్షన్లు మంజూరు విషయంలో ఇటీవల ఏసీబీ కి ఫిర్యాదు చేసిన వ్యక్తి పని పూర్తి అవడం ప్రశ్నలకు తావిస్తోంది. గత కొద్ది నెలల క్రితం విద్యుత్ కనెక్షన్లు మంజూరు అయినప్పటి మెటీరియల్ పూర్తి స్థాయిలో రాలేదని చెప్పి, ప్రయారిటీ పద్ధతిలో పని పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ వారి పనులు పక్కన పెట్టి ఫిర్యాదు చేసినవారికి రాత్రికి రాత్రి పేమెంట్లు చేసి వెంట వెంటనే ప్రయారిటీ పాటించకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు అమర్చటం ఒకింత విమర్శలకు దారి తీస్తుంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు పారదర్శకంగా రైతులకు పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా నూకాలమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు



వేపాడ, మే 11, ప్రభాతవార్త

వేపాడ మండలం కుమ్మపల్లి గ్రామంలో మూడురోజుల పాటు నిర్వహించిన నూకాలమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆదివారం వేదపండితులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామ పురోహితులు శ్రీ భమిడిమర్రి శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులు కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా యూట్యూబ్ స్టార్ కేత్రియ హర్షసాయి పాల్గొన్నారు. రాత్రి 7 గంటల నుండి పెద్దాపురం వారిచే చిడతలు, లేడీస్ తీన్మార్, అమ్మవారి వేషాలు, బాలు రైడర్స్ వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించారు.

## డిసిసిబి చైర్మన్ నాగార్జునకు చనమల్లు అభినందనలు

నెల్లిమర్ల, మే 11, ప్రభాతవార్త



జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన టిడిపి జిల్లా అధ్యకుడు కిమిడి నాగార్జునకు జనసేన నాయకుడు, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ శుభాకాంక్షలు తెలిపారు. చీపురుపల్లిలోని ఆయన స్వగృహం వద్ద నాగార్జునను ఆదివారం కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువతో సత్కరించారు. చనమల్లు వెంకటరమణ మాట్లాడుతూ నాగార్జున హయాంలో డిసిసిబి మరింత బలోపేతం అవుతుందని అన్నారు రైతులకు మెరుగైన సేవలు అందించి వారి ఆర్థిక పరిపుష్టికి దోహదపడగలరని అన్నారు.

## చట్టాలపై ఎస్ఐ నారాయణ రావు అవగాహన



కురుపాం, మే 11, ప్రభాతవార్త

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు తెలిపారు. శుక్రవారం మండలంలో గుజ్జుపాడు గిరిజన గ్రామంలో పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మారు మూల ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు చట్టాలు తెలుసు కోవాలని ఆయన అన్నారు. మారకద్రవ్యాలు, నాటు సారా తయారుచేసిన విక్రయించిన కొనుగోలు చేసిన వారిపై కఠినంగా శిక్ష ఉంటుందని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన ,వాహనం నడిపేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని లేని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదల సంక్షేమానికి కట్టుబడి : మంత్రి



సాలూరు, మే 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ధైర్యాన్ని భరోసాను ఇస్తుందని మహిళ శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం ఉదయం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును లబ్ధిదారుడకు పంపిణీ చేశారు. సాలూరు పట్టణానికి చెందిన మామిడి గౌరీ శంకర్‌కు రూ.66,538 చెక్కును మంత్రి సంధ్యారాణి చేతుల మీదగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికసహాయం అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. అలాగే చంద్రబాబు ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కష్ట కాలంలో ఆదుకున్నందుకు సీఎం చంద్రబాబుకు అలాగే మంత్రి సంధ్యారాణికి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, కూనిశెట్టి బీమా, హర్ష, గంగరాజు పాల్గొన్నారు.

## పాచిపెంటలో నేడే నూకాలమ్మ దేవత పండుగ



పాచిపెంట, మే 11, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంటలో సోమ మంగళ బుధవారాలు మూడు రోజులు శ్రీ శ్రీ నూకాలమ్మ దేవత పండగ జరుగుతుంది. ఈ ప్రాంత వాసులు ఆరాధ దైవమైన నూకాలమ్మ దేవత పండగను ప్రతి తొమ్మిది సంవత్సరాలకు ఒకసారి పండగ చేయడం ఈ ప్రాంత వాసులకు ఆనవాయితీ. ఈ పండగకు మూడు జిల్లాల నలుమూలల నుండి సుమారుగా 5 లక్షల పైసలకు బంధువులు మిత్రులు హాజరవు తారు. సోమ, మంగళ వారాలలో అనేక సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడును అదే విధంగా బాణాసంచాతో అమ్మవారి ఊరేగింపు జరుగును.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## శాంతి భద్రతల కొరకు సోదాలు ముమ్మరం..



చీపురుపల్లి, మే 11 ప్రభాతవార్త

దేశంలో నెలకొన్న శాంతిభద్రతల దృశ్య చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శోదాలను ముమ్మరం చేశామని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు ఆదివారం విలేకరులకు తెలిపారు. దీనిలో భాగంగా పట్టణ పరిధిలోని జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వారి తాలూకా వస్తువులు అన్నింటిని సంపూర్ణంగా సోదలు చేసిన అనంతరం వారిని విడిచి పెడుతున్నామన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు ప్రజల రక్షణ, భద్రత, దృశ్య అనుమానస్పద వ్యక్తులపైన నిఘా ఉంచి వారిని పరిశీలిస్తున్నామన్నారు. నిఘాలో భాగంగా చీపురుపల్లి పరిధిలో రైల్వే స్టేషన్స్ బస్ స్టేషన్సు ప్రాంతాలలో సోదాలు నిర్వహించమన్నారు. అదేవిధంగా తరచుగా వాహనాలను చెక్ చేయటం జరిగింది అని ఆయన వివరించారు ప్రత్యేకించి అతిథి గృహాలు లాడ్జీలు వంటి ప్రాంతాలలో అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే తమకు సమాచారం అందజేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఇప్పటికే సూచించమన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా ప్రాంతాల్లో సంచరిస్తే సమాచారం అందజేయాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో మక్కువ వ్యక్తి మృతి



మక్కువ, మే 11, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా బొండపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మక్కువ గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం తెల్లవారు చోటుచేసుకుంది. మక్కువ గ్రామంలోని శ్రీదేవి కాలనీకి చెందిన తుమరాడ జానకిరామ్ (21) వివాహ వేడుకలలో సన్నాయిమేళం వాగిస్తూ వృత్తిని కొనసాగిస్తున్నాడు. విజయనగరం నుండి మక్కువ వస్తుండగా బొండపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం ఉదయం లారీ ఢీకొని యువకుడు అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి కూడా ఇటీవల చనిపోవడంతో తల్లి రమణమ్మ రోధిస్తుంది.

## పునాదివేసి మధ్యలో వదిలేసిన గోడౌన్ నిర్మాణ పనులు



గుర్ల, మే 11, ప్రభాతవార్త

మండలంలో గూడ ప్రాథమిక సహకార పరపతి సంఘం పరిధిలో గోడౌన్ నిర్మించేందుకు గతంలో సన్నాహాలు చేశారు. ఈ మేరకు గుత్తేదారు సుమారు సంవత్సరం కిందట40 లక్షల రూపాయలతో గోడౌన్ నిర్మించేందుకు పనులు ప్రారంభించారు.అయితే పునాది వేసి వదిలేయడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో గుత్తేదారు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో గోడౌన్ నిర్మాణం ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. సొసైటీ పరిధిలో 13గ్రామాలు ఉన్నాయి.4127 మంది రైతులు సొసైటీ పరిధిలో ఉన్నారు. సొసైటీ పక్కా భవనంలేక అద్దె కొంపలో ఎన్నో ఏళ్లుగా నెట్టికొచ్చారు. తరువాత పక్కా భవనం నిర్మించి విధులు విధులు నిర్వహిస్తున్నారు. గోడౌన్ అందుబాటులో ఉంటే సొసైటీ పరిధిలో ఎరువులు విత్తనాలు రైతులకు సకాలంలో అందించడానికి వీలుగా ఉంటుందని సదుద్దేశంతో సంబంధిత అధికారులు, అప్పటి వైయస్సార్ పార్టీ ముఖ్య నేతలు గోడౌన్ కూడా సకాలంలో మంజూరు చేశారు.గోడౌన్ నిర్మాణ పనులు సుమారు సంవత్సర కాలం పనులు నిలిచిపోవడంతో ప్రశ్నార్ధకంగా మారింది.గోడౌన్ పనులు పునః ప్రారంభించి అందుబాటులోకి తేవడానికి ముఖ్య నేతలు,ఉన్నతాధికారులు కృషి చేయాలని సొసైటీ పరిధిలో ఉన్న రైతులు కోరుతున్నారు.

## అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న "కొత్త పరిమళం"

### "చీకటి పువ్వు" " దేవరాగం " నాటికలు -నటనలో జీవించిన కళాకారులు




గరివిడి మే,11 ప్రభాతవార్త

గరివిడి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ శ్రీరాం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కీర్తిశేషుల కళాకారుల స్మారక కళా వేదికపై నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీల్లో ఆదివారం రాత్రి ప్రదర్శితమైన దేవరాగం, చీకటి పువ్వు,కొత్త పరిమళం నాటికలు ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కళాకారుల నటనలో పోటీపడి జీవించారు. కె.శ్రీనివాసరావు మూల కథ, కె.కె.ఎల్. స్వామినాటకీకరణ, బి ఎం ఎస్ పట్నాయక్ దర్శకత్వం.. బొరి వంక శర్వాణీ గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం నాటక సంస్థ ప్రదర్శించిన కొత్త పరిమళం నాటిక ప్రేక్షకులను మైమరిపించింది. జాతి, మత, కుల ప్రాంతాలు పేర భూమి మీద హద్దులు, సరిహద్దులు ఏర్పడ్డాయి కానీ ప్రేమ,అభిమానం, అనురాగం అణువణువునా నింపుకున్న పరిపూర్ణమైన మనిషి తత్వం మానవత్వం మూర్తీభవించిన మనిషి మనసులో ఉండవని విశ్వ మానవ సౌభ్రాతత్వం వికసించి వెదజల్లే కొత్త పరిమళంతో మనిషి జీవించాలని ఇతివృత్తంతో సాగిన నాటిక కళాభిమానులైన ప్రేక్షకులను ఆకట్టుకుంది. పిఎస్ నారాయణ మూలకథ, పరమాత్ముని శివరాం నాటకీకరణ, రమేష్ మంచాల దర్శకత్వం వహించిన కరీంనగర్ చైతన్య కళాభారతి సంస్థ కళాకారులు ప్రదర్శించిన చీకటి పువ్వు నాటిక ప్రేక్షకులను ఆలోచింప జేసింది. పరిస్థితులు కి ఏ మనిషీ అతీతం కాదు అవసరంతోనో, అవకాశం లేకో చాలామంది జీవితంలో తప్పులు చేయడం సహజం, కానీ చేసిన తప్పులు తెలుసు కొని ప్రచ్ఛాత్తాప పడిన తర్వాత కూడా దూరం పెట్టకండి,వారిని క్షమించడంలోనే నిజమైన ప్రేమ ఉందన్న కదాంశంతో సాగిన చీకటి పువ్వు నాటిక ప్రేక్షకులను అలరించింది. కె కె ఎల్ స్వామి నాటకీకరణ, దర్శకత్వం వహించిన దేవరాగం నాటిక విశాఖపట్నం సౌజన్య కళా స్రవంతి సంస్థ కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. రక్త సంబంధాలు, పేగు సంబంధాలు, అనేవి మనిషి సహజ లక్షణాలు కానీ మనిషికి జన్మ నిచ్చిన కణబంధము బలమైందని, ఈ బంధం విచ్ఛిన్నమైతే తల్లిదండ్రులు కి వృద్ధాప్యం శాపం అవుతుందని ఇతివృత్తంతో సాగిన దేవరాగం నాటిక కళాభిమానులు కరతాళ ధ్వనుల తో మార్మోగింది. దర్శకుడు ప్రతిభ అణువణువునా సాక్షాత్కరించింది. కళాకారులకి ప్రేక్షకుల నుండి ప్రశంసలు అందాయి.

## నేడు జిల్లా సమీక్షా సమావేశం

### జిల్లా ఇన్ చార్జి మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జిల్లా అభివృద్ధిపై సమీక్ష

విజయనగరం, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా సమీక్ష సమావేశం రాష్ట్ర హోం శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన మే 12వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3గంటలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుంది. జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారని జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ ఎస్ సేతుమాధవన్ తెలిపారు. జిల్లాకు సంబంధించిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష చేస్తారని పేర్కొన్నారు.

## ఆకలి తీర్చే ఫుడ్ బ్యాంక్‌కి వెయ్యి రోజులు



**నందిగాం, మే 11 ప్రభాతవార్త**

టెక్కలిలో ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు ఆకలి తీరుస్తున్న అభయం ఫుడ్ బ్యాంక్ స్థాపించి నేటికి వెయ్యి రోజులు పూర్తి చేసుకుందని అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఆదివారం తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తంగుడు శంకరరావు దంపతులు అన్నదానం చేసినట్టు శ్రీనివాస్ తెలిపారు. ఈ ఫుడ్ బ్యాంక్ దాతల సహకారంతో ప్రతిరోజు రెండు పూటలు 40 నుంచి 50 మందికి అన్నదానం చేస్తున్నామని, ఈ వెయ్యి రోజుల అన్నదానంకు దాతల సహకారంతో సుమారు 23 లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు ఆయన తెలియజేసారు. మరి కొంతమంది దాతలు ముందుకు వస్తే ఎటువంటి ఆసరా లేని వృద్ధులకు, ఇంటి వద్దకే అన్నం ప్యాకెట్స్ పంపించే కార్యక్రమంను చేయవచ్చుని ఆయన అన్నదాతలకు ఆహ్వానం పలికారు. అన్నదానం చేయాలనుకున్న వారు 9441116108 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన తెలియజేశారు. అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు, సంఘ సభ్యులు యన్.సింహాచలం, అద్దాల వీరభద్రాచారి, జామి సుబ్బారావు, ఆడంగి భానుతేజ పాల్గొన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో మాతృ దినోత్సవం



**కంచిలి, మే 11 ప్రభాతవార్త:**

నా అనే దక్షత లేక, పరిస్థితుల ప్రభావంతో, వృద్ధాశ్రమం దరిచేరిన అభాగ్యులకు ఒంటరితనం అనే భావన కలగకుండ దాతల ప్రేమాభిమానాలతో శేష జీవితం గడుపుతున్న వయోవృద్ధులుకు 'మాతృ దినోత్సవం' సందర్భంగా ఆదివారం 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని నిర్వహించి శాలువాలతో సత్కరించిన 'సీతయ్య ఫౌండేషన్' ఆశ్రమ వాసులు.

## తెలంగాణ ఎంసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మనోడిదే

### -హెడ్ కానిస్టేబుల్ కుమారుడు భరత్ చంద్రకు150.6పాయింట్లు



**వీరఘట్టం, మే 11 ప్రభాతవార్త:**

ఆంధ్ర అబ్బాయి తెలంగాణాలో మెరిసి ఎంసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏకంగా తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని ఆంధ్ర రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాడు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణానపురంకు గ్రామానికి చెందిన విద్యార్థి పళ్ళ భరత్ చంద్రకు ఆదివారం వెలువడిన ఎంసెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో 160 మార్కులకు గాను 150.6 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో ప్రథముడిగా నిలిచాడు. భరత్ చంద్ర ఒకటి నుంచి ఐదో తరగతి వరకు అనకాపల్లిలోని గుడ్ షెఫర్డ్ స్కూల్‌లోను, 6 నుంచి 10వ తరగతి వరకు కృష్ణాజిల్లా గుడివాడలోని విశ్వభారతి స్కూల్‌లోను విద్యను అభ్యసించాడు. హైదరాబాదులోని మాదాపూర్ హైటెక్ సిటీలోని నారాయణ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ విద్యను అభ్యసించాడు. వీరఘట్టం మండలం కంబర గ్రామానికి చెందిన ఈయన తాత అధికారి నారాయణరావు కాగా విద్యార్థి తండ్రి పల్ల రామకృష్ణ పూసపాటిరేగలోని మెరైన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే తల్లి దమయంతి ఆముదాలవలస మండలంలోని బెలమాం పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఎంసెట్‌లో తెలంగాణ స్టేట్ ఫస్ట్ రావడంతో వీరంతా ఆనందంతో మురిసిపోతున్నారు. తమ అబ్బాయి చిన్నప్పటినుండి చదువులో చురుకుగా ఉండేవాడని భవిష్యత్తులో కూడా మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ స్టేట్ ఫస్ట్ రావడంతో వీరఘట్టం మండలంలోని కంబర గ్రామానికి చెందిన గ్రామ పెద్ద మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొదిలాపు విజయ రమణి, మండల మహిళా సమైక్య అధ్యక్షులు కే.లలిత కుమారి, పొదిలాపు రవికుమార్, కిరణ్ తదితరులు విజేతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## మాతృమూర్తి స్థానం అతి కీలకమైనది

**ఆముదాలవలస, మే 11, ప్రభాతవార్త:**



ప్రపంచ మానవ సమాజంలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అతి ముఖ్యమైనవని ఇందులో మాతృమూర్తి స్థానం అతి కీలకమైనదని, బిడ్డకు జన్మనిస్తున్న సంతోషములో ప్రాణానికి ముప్పు ఉందని తెలిసి కూడా, జన్మనిచ్చే పవిత్రమైన హృదయం తల్లిదని సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి అన్నారు. ఈ మేరకు ఆదివారం మాతృ దినోత్సవం సందర్భంగా ఆమె మాతృ మూర్తులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. పిల్లల అభివృద్ధికి ఆకాంక్షించే నిజమైన శ్రేయోభిలాషులు తల్లిదండ్రులని అన్నారు. బాల్యంలో తమ గుండెలపై ఆడి బోసి నవ్వులతో సున్నితమైన పాదాలతో తన్నిన పిల్లలు, పెద్దయిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగించడం దారుణం అన్నారు. తమ ఆనందాలు, అభిరుచులు చంపుకుని పిల్లలను అభివృద్ధి చేసిన తల్లిదండ్రులకు నేటి యువత శత్రువులుగా చూస్తుండటం విచారకరమన్నారు. ప్రజలు నిరక్షరాస్యులుగా ఉన్నప్పుడు తల్లికి ఉండే గౌరవం చంద్రమండలంలో జెండా ఎగర వేసిన అంత సైన్సు అభివృద్ధి సాధించిన తర్వాత కూడా తల్లిదండ్రులకు గౌరవం లేకపోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ, మానవ విలువలు మంట కలుస్తున్నాయని విచారం వ్యక్తపరిచారు. నగరాలు మహానగరాల్లో నానాటికి పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న వృద్ధాశ్రమాలు మాతృ పితృ ప్రేమలను స్పష్టపరుస్తున్నాయని అన్నారు. తల్లిదండ్రుల కోసం మీరు ఎంచుకున్న వృద్ధాశ్రమాలే రేపటి మీ భవిష్యత్తు రాక కోసం ఎదురుచూస్తాయనే జీవిత సత్యాన్ని మర్చిపోవద్దని ఆమె హితవు పలికారు. చిన్నప్పుడు తల్లిదండ్రులు మీకు పంచి పెట్టిన ప్రేమను వృద్ధులైన తర్వాత మీరు తిరిగి చెల్లించకపోతే అది అప్పుగా మిగిలిపోతుందని అన్నారు. బాలల హక్కులు కాపాడడానికి కమిషన్ ఏర్పాటు చేసినట్లే వృద్ధులు హక్కులు పరిరక్షణ కోసం కూడా కమిషన్ ఏర్పాటు చేసి తల్లిదండ్రుల పట్ల దుర్మార్గపు ప్రవృత్తి గల పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ గుణవతి ప్రభుత్వాన్ని కోరారు.

## పార్వతీశంపేటలో అక్రమ ఇసుక నిల్వలు

### -చోద్యం చూస్తున్న అధికారులు

**ఆముదాలవలస, మే 11 ప్రభాతవార్త:**



మున్సిపాలిటీలో 1వ వార్డు పార్వతీశంపేటలో ఇసుక అక్రమ నిల్వలు ఉన్నాయి. పార్వతీశంపేట గ్రామానికి చెందిన వ్యక్తి ఈ ఇసుక నిల్వలు చేసి రాత్రి సమయంలో లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పగలు ట్రాక్టర్ ద్వారా ఇసుకను నిల్వచేసి రాత్రి సమయంలో లారీలు ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు పరిసర ప్రాంత ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టడంతో కొందరు అక్రమ దారులకు అడ్డాగా మారి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో కొందరు ఇసుక అక్రమణదారులు అడ్డదారిలో ఇసుకను లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా అక్రమంగా ఇసుక తరలించడంతో నిజమైన లబ్ధిదారుడికి ఇసుక అందడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆముదాలవలస పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న పార్వతీశంపేట ప్రాంతంలో నిల్వచేసి రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్నారని బోగట్టా. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇక్కడ ఉన్న ఇసుక నిల్వలను సీజ్ చేసి ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని పలువురు కోరుచున్నారు.

## కోర్టులో కేసు నడుస్తున్నా దౌర్జన్యంగా రోడ్డు వేశారు

### -ఇదేనా న్యాయం అంటూ ప్రశ్నిస్తున్న బాధిత రైతు

**సంతబొమ్మాళి, మే 11 ప్రభాతవార:**



హైకోర్టులో కేసు నడుస్తున్నా మూలపేట పోర్ట్ యాజమాన్యం రెవెన్యూ, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకొని నా పొలంలో దౌర్జన్యంగా రోడ్డు వేశారని ఇదేనా న్యాయం అంటూ ఒక రైతు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. సంత బొమ్మాళి మండలం కూర్మనాథపురం గ్రామానికి చెందిన రైతు కోట రామ్మూర్తి ఆదివారం 'ప్రభాతవార్త'తో తన గోడు వినిపించాడు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మూలపేట పోర్టు రైల్వే లైన్ కోసం రామ్మూర్తి భూమిలో 58 సెంట్లు పడింది. ఈ ప్రాంతంలో పోర్టు యాజమాన్యం సెంటు భూమి 25వేల రూపాయలకు కొనుగోలు చేసింది. అయితే జీడీ, మామిడి, కొబ్బరి, తోటగా ఉన్న ఆ స్థలంను రెవిన్యూ అధికారులు పల్లం భూమిగా నమోదు చేసి విలువైన ఈ తోటను విలువ ప్రస్తుతం సెంటు భూమి 1లక్ష 50వేలు ఉంది. అయితే పల్లం భూమిగా నమోదు చేయడంతో రైల్వే లైన్ కోసం తన భూమి ఇవ్వనని పోర్టు యాజమాన్యంకు ఆ రైతు కరాఖండిగా తేల్చి చెప్పాడు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, టెక్కలి ఆర్డీఓలకు వినతిపత్రం కూడా అందించానని తెలిపాడు. అయితే మూడు నెలలు అయినా జిల్లా కలెక్టర్ నుంచి న్యాయం జరగక పోవడంతో హైకోర్టులో కేసు వేసానని ప్రస్తుతం కేసు కోర్టులో ఉందని చెప్పారు. కోర్టులో కేసు నడుస్తుండగా ఇటీవల పోర్టు యాజమాన్యం దౌర్జన్యంగా రెవిన్యూ, పోలీసు అధికారులను అడ్డం పెట్టుకొని పెద్ద పెద్ద యంత్రాలతో నా పొలం చదును చేసారని దీంతో విలువైన జీడీ, మామిడి, కొబ్బరి మొక్కలు ధ్వంసం అయ్యాయని రైతు రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను అడ్డం పెట్టుకొని పోర్టు యాజమాన్యం చేస్తున్న దౌర్జన్యంపై న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని రామ్మూర్తి స్పష్టం చేశాడు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి తనకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## జూన్ నెలాఖరికి ఆస్పత్రి పనులు పూర్తి కాకపోతే ప్రజా ఉద్యమం

**సీతంపేట, మే 11 ప్రభాతవార్త:**

సీతంపేట సూపర్ స్పెషల్ హాస్పిటల్ పనులు జూన్ నెలకి పూర్తి కాకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు స్పష్టం చేశారు. మన్యం జిల్లాలో మలేరియా జ్వరాలతో గిరిజనులు మృత్యువాత పడుతున్నారని కనీసం ఆసుపత్రిలో రోగులు ఉండడానికి అవసరమైన బెడ్స్ కూడా లేని పరిస్థితి ఉందన్నారు. దీంతో రోగులకు రెఫెరల్ చేయవలసిన పరిస్థితి నెలకొందన్నారు. 15 మంది డాక్టర్స్ వున్నా సరిపడా బెడ్స్ లేక ఎక్కువ కేసులు రిఫరల్ అవుతున్న పరిస్థితి ఉందని అన్నారు. ఈ విషయంలో అధికారులు దృష్టి సారించి ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు.

## తెనిగీపెంటలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



**సంతబొమ్మాళి, మే 11 ప్రభాతవార్త:**

సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని తెనిగీపెంట గ్రామంలో ఆదివారం ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు జరిగాయి. సర్పంచ్ కళింగ పట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పనివాళ్లు మురికి కాలువలను పూడిక తీత పనులు చేపట్టారు. అనంతరం వీధులలో మంచి నీటి బావులు వద్ద బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ మెంబర్ వంకల రామయ్య పాల్గొన్నారు.

## భవిష్యత్తును మార్చే ఆయుధం విద్య ఒక్కటే



**కవిటి, మే 11 ప్రభాతవార్త:**

భవిష్యత్తును మార్చే ఆయుధం విద్య ఒక్కటే అంటూ విద్యార్థులను ఉద్దేశిస్తూ కొత్తవరక గ్రామస్తులు అన్నారు. ఇటీవల వెలువడిన 10వ తరగతి ఫలితాలలో మండలం వరక గ్రామానికి చెందిన అమర విగ్నేష్ 594 సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకు రావడం పట్ల అభినందించి సత్కారం చేశారు. అలానే తనుశ్రీ 542 మార్కులు, కాళి చరణ్ 536 మార్కులు సాధించారు. వీరందరికీ సత్కారం చేసి మున్ముందు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఇంకా కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడగల రాజేంద్రం, మార్పు అప్పల స్వామి, బెండి జగదీష్, బెండి యతేంద్రనాథ్, మార్పు ప్రసాద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కవిటిలో రామకృష్ణ మాస్టర్ సంతాప సభ


**కవిటి, మే 11 ప్రభాతవార్త**

శ్రీచింతామణి హైదరాబాద్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇందిరాదేవి భర్త ఎన్.రామకృష్ణ మాస్టర్ ఈ నెల 5వ తేదీన స్వర్గస్తులయ్యారు. అయితే అతని వద్ద విద్యాభ్యాసం చేసిన శిష్యులందరూ ఆదివారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అతని సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో దూడ విష్ణుమూర్తి, నర్తు నరేంద్ర, శేఖర్, ఆరంగి మధు, ఆరంగి త్రివిక్రమరావు, బల్లెడ బాబురావు, నెయ్యిల విశ్వనాథం, బెందాళం జానకిరావు, మొగిలిపురి కృష్ణారావు, పోల్లాయి వాసుదేవరావు, బార్ల కృష్ణారావు, తెప్పల మోహన్‌రావు, బెందాళం మల్లేశ్వరరావు, పాండవ చంద్రశేఖర్, కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, పాపయ్య మాస్టారు, భాస్కర్ మాస్టారు, ఉషోదయ సంఘ అధ్యక్షులు ఆరంగి కృష్ణారావు, ఇతర గ్రామ పెద్దలు, రామకృష్ణ మాస్టారు శిష్యులు హాజరై రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. మాస్టర్ 1980 నుండి 1985 వరకు ఈ పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పని చేశారు. అతని యొక్క సేవలను ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న అంకిత భావాన్ని విద్యార్థులపై ఉన్న ప్రేమాభిమానాన్ని శిష్యులందరూ గుర్తు చేసుకున్నారు. రామకృష్ణ మాస్టారు యొక్క సతీమణి ఇందిరాదేవి మరియు అతని కుమారుడు చిరంజీవి మణికుమార్ కవిటి గ్రామంలో కొలువైయున్న శ్రీచింతామణి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం మరియు పేద విద్యార్థుల యొక్క చదువుల కోసం మరియు చుట్టుపక్కల ఉన్న ఆలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే సుమారు కోటి రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఉన్నారని గ్రామ పెద్దలందరూ గుర్తు చేశారు. శిష్యులందరూ రామకృష్ణ మాస్టర్ జ్ఞాపకార్థం పాఠశాలలో విద్యార్థుల కోసం ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేయాలని నిర్ణయించారు.



శ్రీకాకుళం వార్త

## వీర సైనికుల క్షేమం కోసం అరసవిల్లిలో ప్రత్యేక పూజలు



**వీరఘట్టం, మే 11 ప్రభాతవార్త:**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు దేశ రక్షణ కొరకు భారత వీరసైనికులు పోరాడుతున్న తరుణంలో వీరసైనికుల క్షేమాన్ని, విజయాన్ని కోరుతూ ఆదివారం శ్రీకాకుళంలోని అరసవిల్లి పుణ్యక్షేత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు, హోమాలు చేయించి ఆ భగవంతుడిని జనసేన ముఖ్య నాయకులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ, జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, జనసేన రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పాలవలస యశస్విని, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, జనసేనపార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు డాక్టర్ విశ్వక్షేన్, దాసరి రాజు, కణితి కిరణ్ కుమార్, గేదెల చైతన్య, పొగిరి సురేష్ కుమార్, బలగ ప్రవీణ్, నిమ్మల నిబ్రం, ఉమ్మడి జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భూపతి అర్జున్, జిల్లా ప్రధానకార్యదర్శిలు డాక్టర్ దానేటి శ్రీధర్, సంతోష్ పండా, జిల్లా కార్యదర్శిలు వడ్డాది శ్రీనివాస్, తాళాబత్తుల పైడిరాజు,బొంతు విజయకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శిలు కీర్తి సుశీల, హరిబాబు, వారాధి వరలక్ష్మి, చిట్టి భాస్కర్, జనసేన జానీ, జిల్లా ముఖ్యనాయకులు మెట్ట వైకుంఠరావు, కోత పూర్ణచంద్రరావు, గొర్లె జగన్నాధం, పాండ్రంకి రాజేష్ నాయుడు, ఎస్.సిద్ధయ్య, మండల పార్టీ అధ్యక్షులు, అధిక సంఖ్యలో జిల్లా జనసేన సైనికులు, జిల్లా వీరమహిళలు బొడ్డు మోహన్ లక్ష్మి, లత, కలగ లక్ష్మి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## పోలీసులు ప్రజా సేవకులా? లేక టీడీపీకి ఏజెంట్లా?

### -జిల్లా ఇంటెలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వరరావు




**ఆముదాలవలస, మే 11 ప్రభాతవార్త:**

మాజీ మంత్రి, బీసీ సామాజిక వర్గానికి చెందిన విడదల రజిని పట్ల శనివారం లకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు అనుచితంగా ప్రవర్తించిన తీరును శ్రీకాకుళం జిల్లా ఇంటెలెక్చువల్ ఫోరమ్ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా ఇంటెలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వరరావు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఇది ఒక మహిళా నేతగా ఆమె పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించడం అనేది ఒక మహిళగా తనను అవమానించడమే కాకుండా, రాజకీయ వేధింపులకు గురిచేసే ఒక ప్రయత్నంగా భావించవచ్చునని అన్నారు.

**ఇది అరెస్ట్ కాదు-ఇది దళితుల ఆత్మగౌరవంపై దాడి!**

అలానే గుంటూరు జిల్లా కంతేరు గ్రామంలో ఎంపీటీసీగా పనిచేస్తున్న వైఎస్సార్సీపీకి చెందిన దళిత మహిళ కల్పనను రాత్రి 3 గంటల సమయంలో పోలీసులు దౌర్జన్యంగా అరెస్ట్ చేసిన ఘటన, పోలీసులు తన వృత్తి ధర్మాన్ని మరచి అధికార పార్టీకి సేవ చేస్తున్నారనటానికి ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పొచ్చన్నారు. ఇవన్నీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఒత్తిడికి లోనై పోలీసుశాఖ వ్యవహరిస్తున్న తీరు చేదు వాస్తవాలను బయటపెడుతున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మహిళల రక్షణ, సామాజిక న్యాయం అన్ని ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని, శాసనబద్ధంగా ఎన్నికైన నాయకులను బెదిరించడం వివిధ సామాజిక వర్గాల నేతలను అవమానించడం, మహిళలను అర్ధరాత్రి లాక్కెళ్లడం... ఇవి పోలీస్ విధులు కాదు - ఇవి రాజకీయ బానిసత్వపు చిహ్నాలు అని అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇంటెలెక్చువల్ ఫోరమ్ ఈ విధమైన దురాచారాలను ఖండిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావులుగా మేము ఇదే సమయంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆముదాలవలస నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు దానేటి రామ్మోహన్, తిర్లంగి గోవిందరావు మరియు శ్రీకాకుళం జిల్లా అన్ని నియోజకవర్గాల ఇంటెలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఇచ్ఛాపురం, మే 11 ప్రభాతవార్త:**

ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ లాలాపేట అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్నారు. వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రాజు, గౌరి, కైలాస్, ప్రవీణ్, తిరుపతి, వినయ్, శరత్‌చంద్ర పాల్గొన్నారు. పురుషోత్తపురంలో జరుగుతున్న రాధాకృష్ణ యజ్ఞంలో పాల్గొని పూజలు నిర్వహించారు. యజ్ఞ కమిటీ స్వాగతం పలికింది.

## అమరవీరులకు నివాళులు

**ఇచ్ఛాపురం, మే 11, ప్రభాతవార్త:**



ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్ ఉగ్రవాదులపై పోరాటం చేసి అసువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పించారు. మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లోపింటి రాజులురెడ్డి, దక్కత విశ్వనాధ్‌రెడ్డి, లక్ష్మినారాయణ, పట్నాయక్, ఈశ్వరి, మదన మోహన్, సాహు, మాధవరెడ్డి, శంకరరావు, పాల్గొన్నారు.

12 - 5pg 9 cheli.qxd:12 - 5pg 9 cheli.qxd 1/1/02 6:39 AM Page 1



# మండే ఎండల్లో సమస్యలు లేకుండా..



మండే ఎండల్లో ఉక్కపోతగా అనిపించడం, చెమటలు ఎక్కువగా పడుతూ ఉండడం, చర్మం కాస్త బంకగా అనిపించడం.. వంటి సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ముందు నుంచే కొన్ని చిట్కాలు పాటించడం చాలా మంచిది.

**క్లెన్సింగ్....** వేసవిలో ఉంటే విపరీతమైన వేడి కారణంగా చెమట భరించలేక తరచూ మొహం కడుక్కోవడం మామూలే. కానీ తేమ అధికంగా ఉండే ఇలాంటి పరిస్థితుల్లో వీలైనంత తక్కువగా ఫేస్‌వాష్ చేసుకోవాలని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖం కడుక్కున్నప్పుడు చర్మం పై పొరల్లో ఉండే సహజసిద్ధమైన నూనెలు సైతం నీటితో పాటు తొలగిపోవడంతో చర్మం పూర్తిగా పొడిబారిపోయినట్లు కనిపించడమే ఇందుకు కారణం. ఈ సమస్య నుంచి బయటపడి చర్మాన్ని శుభ్రం చేసుకునేందుకు వారానికి రెండుసార్ల చొప్పున క్రమం తప్పకుండా క్లెన్సి ంగ్ ప్రక్రియను అవలంబించడం చాలా ఉత్తమమట! దీని కోసం ఉపయోగించే ఉత్పత్తులు రసాయనాలు కలిగినవి కాకుండా సహజసిద్ధ మైనవైతే మరి మంచిదని అంటున్నారు నిపుణులు.

**చర్మాన్ని పొడిగా ఉంచండి...** బాగా ఉక్క పోతగా ఉన్నప్పుడు మెడ, చెవి వెనుక భాగం, ఛాతీ,చంకలు, మోకాళ్లు, మోచేతులు, పాదాలు, వేళ్ల మధ్య.. ఇలా కొన్ని ప్రదేశాల్లో చెమట ఎక్కువగా పడుతుంటుంది. అయితే ఆయా ప్రదేశాల్లో ఎక్కువ సమయం చెమట అలా నిలిచి ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ క్రమంలో యాంటీ ఫంగల్ సబ్బు ఉపయోగించి స్నానం చేయాలి. ఫలితంగా దుమ్ము, ధూళితో పాటు చర్మ సంబంధిత సమస్యలకు కారణమయ్యే బ్యాక్టీరియా సైతం సులభంగా తొలగిపోతుంది.



**తరచూ తలస్నానం వద్దు ..!** కాస్త చిరాకుగా అనిపిస్తే చాలు. చాలామంది మొదటగా చేసే పని తలస్నానం. ఇది మంచిదే అయినప్పటికీ తరచూ ఇలా చేయడం కూడా సౌందర్యపరంగా నష్టం వాటిల్లేలా చేస్తుంది. ముఖ్యంగా కుదుళ్ల వద్ద ఉండే సహజసిద్ధమైన నూనెలు కోల్పోవడం వల్ల జుట్టు పొడిబారి కళావిహీనంగా కనిపిస్తుంది. అలాగే జుట్టు రాలిపోయే సమస్య కూడా ఎక్కువవుతుంది. కాబట్టి వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు కేశాలకు సంబంధించి కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారానికి రెండుసార్లు షాంపూ చేసుకోవడం ద్వారా కేశాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు. ▯


# భూమిలో త్వరగా కలిసిపోయే ప్యాకింగ్

ఇంటికొచ్చే ఆర్డర్లపై అందరూ ఆసక్తి చూపిస్తే, హైదరాబాద్‌కు చెందిన రిషికా రెడ్డి వాటిని ప్యాక్ చేసిన ప్లాస్టిక్ మెటీరియల్‌నే చూసింది. భూమిలో త్వరగా కలిసిపోయే ప్యాకింగ్ గురించి ఆలోచించండి. పర్యావరణానికి అనుకూలమైన వాటిని తయారు చేసింది.

లాక్‌డౌన్‌లో ఎవరికీ ఇల్లు వదిలి బయటికెళ్లే అవకాశం లేదు. దీంతో ఆన్‌లైన్ ఆర్డర్లు ఎక్కువయ్యాయి. డోర్ డెలివరీలతో ప్రతి ఇంటా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్యాకేజింగ్ వ్యర్థాలు పెరిగాయి. చిన్నచిన్న వస్తువుల డెలివరీకీ... పెద్ద పెట్టెల్ని వినియోగించడమూ ఇందుకు కారణం. ఈ పరిస్థితిని ప్రత్యామ్నాయంగా ఏదైనా చేసింది. దీనికితోడు మా కుటుంబం ఎప్పటినుంచో ప్యాకేజింగ్ అండ్ ప్రింటింగ్ ఇండస్ట్రీలో ఉంది. మేమంతా మాట్లాడుకునేటప్పుడు ప్యాకేజింగ్ రంగంలో లోటు గురించి చర్చించుకునేలా. ఈ గ్యాప్



పూరించాలంటే... పర్యావరణానికి అనుకూలమైన ప్యాకేజింగ్ ఆవిష్కరణల అవసరం ఉందని అర్థమైంది. పరిష్కారంగా భూమిలో త్వరగా కలిసిపోయే ప్యాకేజింగ్ పెట్టెల్ని తీసుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. దాన్ని స్నేహితురాలు రియా కొఠారీతో పంచుకున్నా. ఇద్దరం కలిసి దీని గురించి శోధించడం మొదలుపెట్టా.



**విదేశీ సంస్థలూ....** పర్యావరణహిత ప్లాస్టిక్ పిలిచే మైసిలియం వినియోగం మా ఆవిష్కరణలో అత్యంత కీలకం. తేలికగా, మన్నికగా ఉండటం దీని ప్రత్యేకత. ఆయా సంస్థల ఉత్పత్తులకు తగినట్లుగా బాక్సులు డిజైన్ చేస్తున్నాం. ఆభరణాలు, ఉపకరణాలు ప్యాక్ కాఫీ, టొమాటో, అరటితొక్కల వ్యర్థాలతో చేసే అట్టలను ఉపయోగిస్తాం. ఇవి మట్టిలో త్వరగా కలిసి మొక్కలకు కంపోస్ట్‌గా మారతాయి. అమెరికా, ఇంగ్లండ్ తదితర దేశాల సంస్థలు మా ప్యాకేజింగ్‌కు పెద్దపీట వేస్తున్నాయి. డాటర్ ఎర్త్, జ్యూసీ కెమెస్ట్రీ, నో నాస్టీస్, ఆనెస్ట్ మిల్క్ వంటి ఆహారాలు, ఆభరణాలు, సౌందర్య ఔషధ సంస్థల ఉత్పత్తులకు మా ప్యాకింగ్ బాక్సులు అందజేస్తాయి. అభిరుచికి నచ్చేలా వినయంగా వినియోగదారు వీటిని రూపొందించారు. హైదరాబాద్ సహా ముంబయి, ఢిల్లీల్లో మా నెట్‌వర్క్ పనిచేస్తున్నాయి. సుమారు 70 రకాల బాక్సులు తయారుచేస్తున్నాం. ఇప్పటివరకు 5 లక్షలకుపైగా షిప్పింగ్ బాక్సులు అందించాం. ఇవి ఒకసారి వాడిన తర్వాత ఉపయోగపడతాయి. మట్టిలో కలవాల్సిందే. ఈ క్రమంలో ఎన్నో సవాళ్లూ ఎదుర్కొన్నాం. వినియోగదారుల నుంచి మొదట్లో సందేహాలెన్నో వచ్చేవి. అలాగే తొలి మూడు నెలల ఆర్డర్లే రాలేదు. కొన్నిసార్లు ఆరర్లు వచ్చినట్లే వచ్చి, చేజారేవి. అయినా నిరాశ చెందలేదు. పట్టుదలగా ముందడుగు వేసి విజయం సాధించాం. ఏడాదిలోపే రెండు రెట్లు కూడా అందుకుంటాం. ▯

# వంకాయతో చిలిపి చిత్రాలు

ఊదా రంగులో పొందిగ్గా ఉండే వంకాయ సొగసును వర్ణించగలమా? క్షణాల్లో మగ్గిపోయే బ్రింజాల్‌తో ఇగురు, పులుసు, పచ్చడి, మసాలా కూర.. ఏం చేసినా అదిరిపోతుంది. కూర తర్వాత చేయొచ్చులెమ్మనుకున్నారు కాబోలు.. వంకాయలతో చిలిపి చిత్రాలు రూపొందించారు. చూసి ఆనందించండి.

















# సంతోషాన్నిచ్చే సబ్బు బుడగలు !

సాధారణంగా ఒత్తిడి పెద్దల్లోనే ఉంటుందనుకుంటాం. కానీ, పిల్లల్లోనూ ఎక్కువే అంటున్నాయి పలు అధ్యయనాలు. దీన్ని తగ్గించడానికి పనిచేస్తుందో సరదా



ఆట. అదే సోప్ బబుల్ గేమ్. విన్నట్లే ఉంది కదూ! చిన్నప్పుడు మనం నీళ్లల్లో కాస్త సర్ఫ్ కలిపి బొప్పాయి ఆకుల గొట్టల సాయంతో బుడగల్ని సృష్టించి సంబరపడిపోయేవాళ్లం. ఇప్పుడు దాన్నే మీ చిన్నారికీ నేర్పించండి. ఇందుకోసం మూడు వంతుల నీళ్లు, ఒక వంతు సర్ఫ్ తీసుకోండి అందులోనే ఓ చెంచా గ్లిజరిన్ కూడా చేర్చి బాగా గిలకొట్టండి. అందులో రింగులాంటి దాన్నో, బొప్పాయి ఆకు కాడనో ముంచి తీసి వారిని బలంగా ఊదమనండి ఎన్ని బుడగలు వస్తాయో! గాల్లోకి ఎగిరే ఆ బబుల్స్‌ని పట్టుకోవడానికి ప్రయత్నించడంలో వారెంతో సంతోషపడిపోతారు. ఇలా ఉదయమో, సాయంత్రమో ఆరుబయటఆడితే.. బబుల్స్ కాస్తా కాంతి పరావర్తనం కారణంగా రంగుల్లోకి మారి ఆకట్టుకుంటాయి. మెదడుకీ తగినంత ఆక్సిజన్ అంది చురుగ్గా పనిచేస్తుంది. ఒంట్లో రక్త సరఫరా సక్రమంగా జరుగు తుంది. ముఖ్యంగా ఈ ఆట వల్ల ఆనందాన్ని కలిగించే హార్మోన్లు విడుదలై ఒత్తిడినీ తగ్గిస్తాయి. ▯

# దువ్వెన శుభ్రతకు వెనిగర్ !



దువ్వెనలో మురికి పేరుకుని నల్లగా కనిపిస్తే తప్ప దాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాసే ఉండదు కొందరికి. కానీ ఆ నిర్లక్ష్యం మనకి ఎంత చేటు చేస్తుందో తెలుసా? తల్లో చుండ్రు, ఇన్‌ఫెక్షన్లు రావడానికి ఈ మురికే కారణం. బేకింగ్ సోడాలో కాసిని నీళ్లు కలిపి ఈ మిశ్రమంలో దువ్వెనను కనీసం అరగంట నాననివ్వాలి. ఆపై టూత్ బ్రష్‌తో తేలిగ్గా శుభ్రం చేసేయొచ్చు. వెడల్పాటి గిన్నెలో కొద్దిగా షాంపూ వేసి, తగినన్ని నీళ్లు కూడా వేసి ఆ నీటిలో హెయిర్ బ్రష్‌ను ఓ ఐదు నిమిషాలు ఉంచాలి. మురికంతా పోయి దువ్వెన శుభ్రపడుతుంది. వెనగర్ సహజ క్రిమిసంహారకం. ఒక బౌల్‌లో కొద్దిగా వెనిగర్ వేసి తగినన్ని నీళ్లు కలిపి దువ్వెనలని ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. వెనిగర్‌కి బదులుగా నిమ్మరసాన్నీ ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. ఇవి మురికిని తొలగించడంతోపాటు చక్కని పరిమళాన్ని కూడా ఇస్తాయి. ▯

# అమ్మాయిలూ ఇవి పాటిస్తున్నారా?



చదువు, ఇతర వ్యక్తిగత పనుల హడావిడిలో పడిపోయి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోతే ఇటు శారీరకంగా, అటు మానసికంగా వివిధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. పైగా ఈ వేసవిలో నీటి ప్రభావం ఇంకాస్త ఎక్కువ ఉంటుంది. ఈ క్రమంలో కొన్ని టిప్స్ ఫాలో అయితే వేసవిలోనూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా గడిపేయచ్చు. మరి అవేంటో చూద్దాం..

**ఆ నొప్పికి దూరంగా..** నెలసరి సమయంలో చాలామంది కడుపునొప్పి, నడుంనొప్పి, ఒత్తిడి, చికాకు, ఇలా పలు రకాల సమస్యలతో సతతమవుతుంటారు. అలాగని నీరసపడిపోతారు నడవవడం, పరిగెత్తడం, ఆటలాడడం. వంటి వాటికీ ప్రాధాన్యమివ్వాలి. తద్వారా ఈ నొప్పుల నుంచి కాస్త ఉపశమనం పొందచ్చు. ఉత్సాంగానూ గడిపేయచ్చు. అలాగే ఎముకలు, వెన్నెముక, కండరాలు.. దృఢంగా మారడానికి ఇవి చక్కగా ఉపయోగపడతాయి.



**మచ్చలేని చర్మానికి...** వేసవి వచ్చిందంటే చాలామంది చల్లటి పానీయాల్ని ఆశ్రయిస్తుంటారు. ఇందులోనూ ముఖ్యంగా బయటికి వెళ్లినప్పుడైతే ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి కూల్‌డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. కానీ ఇవి శరీరానికి అస్సలు మంచివి కావు. కాబట్టి ఇంట్లో తయారు చేసుకొనే మజ్జిగ, పండ్ల రసాలు తాగడం ఇటు ఆరోగ్యానికి, అటు చర్మ ఆరోగ్యానకీ ఎంతో మంచిది. వీటితోపాటు కోకమ్ షర్బత్, ఆమ్ పన్నా, బెల్ షర్బతర్ వంటివి ఎక్కువగా తాగాలి. ఇవన్నీ శరీరంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు సహాయపడతాయి. అలాగే చక్కటి పోషణనందించి మచ్చలేని చర్మాన్ని సొంతం చేస్తాయి.



**లేటుగా వద్దు..** చక్కటి ఆరోగ్యాన్ని, సౌందర్యాన్ని సొంతం చేసుకోవాలంటే తగినంత నిద్ర కూడా ఎంతో అవసరం. కాబట్టి ఎలాంటి ఒత్తిడి లేకుండా కంటి నిండా నిద్రపోవాలి. ఈ క్రమంలో ఎప్పుడూ లేట్ నైట్ పార్టీ లంటూ నిద్రను త్యాగం చేయకుండా రోజూ రాత్రి పూట వీలైనంత త్వరగా పడుకోవాలి. దీనివల్ల హార్మోన్ల స్థాయులు అదుపులో ఉంటాయి. అలాగే మెదడు పనితీరు మరింతగా మెరుగుపడుతుంది. రోజూ కనీసం ఎనిమిది గంటలు నిద్రకు కేటాయించడం వల్ల ఒత్తిళ్లు, ఆందోళనలకు దూరంగా ఉండచ్చు. తద్వారా ఇటు శారీరకంగా, అటు మానసికంగా ఆరోగ్యంగా, దృఢంగా ఉండచ్చు. బరువునూ అదుపులో ఉంచుకోవచ్చు. ▯

# ప్రొటీన్ పౌడర్ ఎలా చేయాలంటే..

వాళ్లు, వీళ్లు అనే తేడా లేకుండా పిల్లలంతా తిండి దగ్గర పేచీ పెడుతుంటారు. మరి శరీరానికి అవసరమైన ప్రొటీన్లు ఏదో రూపంలో అందించాలి కదా! అందుకు తేలికైన మార్గం ప్రొటీన్ పౌడర్. దీన్ని ఇంట్లోనే సులువుగా చేసుకోవచ్చు.. ప్రొటీన్ పౌడర్ కోసం.. బాదం, పంచదార పొడి కప్పు చొప్పున, మిల్క్ పౌడర్, వాల్నట్స్, ఓట్స్ అరకప్పు చొప్పున, పిస్తా, జీడిపప్పులు పావుకప్పు చొప్పున, గుమ్మడిగింజలు, పుచ్చ గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, సబ్జాగింజలు 2 టేబుల్ స్పూన్ల చొప్పున, యాలకుల పొడి తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. కడాయిలో బాదంపప్పు వేయించి పళ్లెంలోకి తీయాలి. అదే కడాయిలో వాల్నట్స్, జీడిపప్పు, పిస్తాలను వేయించాలి. వాటి తర్వాత గుమ్మడి, పుచ్చ, పొద్దుతిరుగుడు గింజలను.. ఆపైన ఓట్స్‌ను వేయించి తీయాలి. వాటిలో సబ్జాగింజలు వేసి కలపాలి. అన్నీ చల్లారాక గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని జల్లించి.. బరకగా ఉన్నదాన్ని తీసేయాలి. మెత్తటిదాంట్లో మిల్క్ పౌడర్, పంచదార పొడి, యాలకుల పొడి చెంచా జతచేసి... తడిలేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి. వేడి పాలలో ఈ ప్రొటీన్ పౌడర్ కలిపి తాగితే రుచికి రుచి, బలానికి బలం. పిల్లలకెంతో నచ్చే ఈ పౌడర్‌ను పెద్దవాళ్లు కూడా న్యూట్రిషు సప్లిమెంట్‌గా తీసుకోవచ్చు. ▯



# సహజ సౌందర్యం



చైనాలో ఒక పురాతన జెన్ ఆలయం ఉంది. అది ఎంత పాతదో అంత చిన్నది కూడా. అందుకే దాని పక్కనే మరో పెద్ద మందిరం నిర్మించారు. ఆ పూజారి చెట్లను ప్రేమించే ఓ వ్యక్తికి తోట బాధ్యత అప్పగించాడు. ఏ మొక్కలను ఎలా సంరక్షి ంచాలో అతనికి బాగా తెలుసు. ఒకరోజు ప్రత్యేక అతిథులు వస్తున్నారని తెలిసి తోటమాలి మరింత జాగ్రత్తలు తీసుకున్నాడు. కలుపు తీశాడు. ఎగుడుదిగుడుగా ఉన్న మొక్కల తలలు తుంచి, ఒక పద్ధతిలో ఉండేట్లు చేశాడు. గుబురుగా పెరిగిన పొదలను కత్తిరించాడు. నేల మీద ఎక్కడా ఒక్క ఆకు కూడా లేకుండా బాగు చేశాడు. పనిలో అతని శ్రద్ధాసక్తులు పూజారికి ఎంతగానో నచ్చాయి. ప్రేక్షకుల కోసం మందిరం ముంగిట నిలబడిన పూజారి.. ఎదురుగా ఉన్న పురాతన ఆలయం వంక చూశాడు. అక్కడి వృద్ధ జెన్ మాస్టర్ ఈ తోటనే గమనించడం చూసి.. 'ఆవరణ ముచ్చటగా ఉంది కదా గురూజీ' అన్నాడు. తోటమాలిని మెచ్చుకుంటూ. 'అవును.. కానీ ఏదో వెలితిగా ఉంది. కొంచెం ఆసరా అందించింది.. నేను సరిచేస్తాను' అన్నాడు వృద్ధ జెన్ మాస్టర్. పూజారి సాయం చేయగా ఆయన మెల్లగా తోట మధ్యలో ఉన్న చెట్టు వద్దకు వెళ్లి, కొమ్మలను కదిలించాడు. ఆకులు జలజలా రాలిపడగా.. 'నన్నిక తీసుకెళ్లు.. ఇది అసలైన అందం' అన్నాడాయన. మొక్కలకు నీళ్లు పోయడం, చీడపీడలు రాకుండా చూడటం అవసరమే కానీ.. సహజత్వాన్ని తుంచేయకూడ దన్నది జెన్‌మాస్టర్ సందేశం. ▯

ఆధ్యాత్మికం

# సరదా తప్పులు..

వేయి సూక్తులు విన్నా చలించని వాళ్లు ఉంటారేమో కానీ, హాస్యాన్ని ఆస్వాదించని వారుండరంటే అతిశయోక్తి కాదు! అందుకే 'నవ్వని రోజు వృథా అయినట్టే'అని చార్లీ చాప్లిన్ అంటే, జీవితమంటే అలా బతికేయడమే కాదు, అందులో కొంత హాస్యం కూడా ఉండాలంటారు అమెరికా రచయిత్రి మయా ఏంజెలో అమ్మాయంటే ఇలానే నవ్వాలి. అనే రోజుల నుంచి హాస్యాన్నే తమ కెరియర్‌గా మలుచుకుంటోన్న అమ్మాయంటే ఇలానే నవ్వాలి.అనే రోజుల నుంచి హాస్యాన్నే తమ కెరియర్‌గా మలుచుకుంటోన్న అమ్మాయిలూ పెరిగారు. ఫటాఫట్ పంచులు వేసినా, స్టాండప్ కామెడీ చేసినా.. వారి అంతిమ లక్ష్యం ఎదుటివారి ముఖంలో నవ్వులు పూయించడమే. సాధారణంగా మనమెవరైనా తప్పులు చేశామనుకోండి అందులో ఫన్‌కి పెద్దగా ఆస్కారం ఉండదు. కానీ యూట్యూబర్లు, నటీనటులు, న్యూస్ రీడర్లు.. లాంటి వాళ్ల వీడియో రికార్డింగ్ చేసేటప్పుడు దొర్లే తప్పులు అవేనండీ బ్లూపర్స్.. అందరినీ కడుపుబ్బా నవ్విస్తాయి. సైకాజికల్‌గా చెప్పాలంటే.. ఇలా సరదా తప్పులకు నవ్వే పద్ధతిని బినైన్‌వయొలేషన్ థియరీ అంటారు. నిజానికి వాల్లు చేసే ఆ కార్యక్రమాన్ని ఎంతమంది చూస్తారో తెలియదు కానీ, ఆ బ్లూపర్ వీడియోలు మాత్రం తెగ వైరల్ అవుతుంటాయి. మిలియన్ల కొద్దీ వీక్షణలు సొంతం చేసుకుంటుంటాయి. ఉదాహరణకు ఓ న్యూస్ రీడర్ సీరియస్‌గా వార్తలు చదువుతున్నప్పుడు మధ్యలోవాళ్ల బాబు లేదా పాప వచ్చి డిస్టర్బ్ చేస్తే



ఏమవుతుందో ఒకసారి ఊహించుకోండి. లైవ్ ఆగి పోయిందనుకుని యాంకర్ మరేదో విషయం మాట్లాడుతుంటే నవ్వులే నవ్వులు. ▯

# 'లెవెన్' కంటెంట్‌ని నమ్ముకొని చేసిన సినిమా

## నవీన్ చంద్ర కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ అవుతుంది: ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సందీప్ కిషన్



**నవీన్ చంద్ర** హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసి యేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణి ధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. మే 16న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. సందీప్ కిషన్ చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో పీపుల్ స్టార్ సందీప్ కిషన్ మాట్లాడుతూ, సీజ్ ఫైర్ సమాచారం వచ్చిన తర్వాత ఈ వేడుకకు రావడం చాలా ఆనం దంగా ఉంది. మన కోసం ప్రాణం పెట్టి పోరాడుతున్న ఇండియన్ ఆర్మీకి బిగ్ సెల్యూట్. ఒక నటుడిగా సైనికులకి ఎంత సహాయం చేయగలనో అది చేస్తాను. మీరుకూడా మీ వంతు కుదిరిన సహాయం చేయాలని కోరుకుంటున్నాను. సినిమా విషయానికొస్తే.. ఈ వేడుకకు వచ్చే ముందు ఇది నవీన్ సినిమా. టైటిల్ లెవన్ ఇదొక్కటి మాత్రమే నాకు తెలుసు. నవీన్ నాకంటే సీనియర్. తన ప్రతిభను గుర్తించే అవకాశం వచ్చింది. నవీన్‌కి ఇది గుడ్ డే. ఈ సినిమా నవీన్‌కి చాలా మంచి సక్సెస్ ఇస్తుందని కోరుకుంటున్నాను. ఈ సినిమా ట్రైలర్ చూశాను ట్రైలర్లో క్రాఫ్ట్ చాలా బాగుంది. డైరెక్టర్ లోకేష్ చాలా అద్భుతంగా సినిమాని తీసాడు అనిపించింది. ఇది కథని కంటెంట్‌ని నమ్ముకుని చేసిన సినిమా. ఇమాన్ మ్యూజిక్‌అంటే నాకు చాలాఇష్టం. మే 16న ఈ సినిమా రాబోతుంది. నవీన్‌కి ఒక మంచి హిట్ రావాలని కోరుకుంటు న్నాను అన్నారు. హీరో నవీన్‌చంద్ర మాట్లాడుతూ.. మనల్ని రక్షించడానికి వీరోచితంగా పోరాడుతున్న మన సైనికులకి బిగ్ సెల్యూట్. జైహింద్. ఈ సినిమా విషయానికొస్తే.. మే 15న ఈ సినిమా పెయిడ్ ప్రీమి యర్స్‌ని ప్లాన్ చేశాం. పెయిడ్ ప్రీమియర్స్ నుంచి చూసి ఆడియన్స్ బయటకు వచ్చినప్పుడు నేను అక్కడే నిల్చుని ఉంటాను. ఒకవేళ మీకు సినిమా నచ్చకపోయి ఉంటే మీ టికెట్‌ని వెనక్కి అడిగే హక్కు మీకు ఉంది. నేను చేసే కథలు పాత్రలు బావుంటాయని ప్రేక్షకులు మొదటినుంచి ప్రశంసిస్తున్నారు. మే 16నసినిమా రిలీజ్ అవుతుంది. నా కథే నా బలం. ఖచ్చితంగా ఈ సినిమా మీకు నచ్చుతుంది. మా ట్రైలర్‌ని లాంచ్ చేసిన కమల్ హాసన్‌కి ధన్యవాదాలు. ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మే 16న ఈ సినిమా వస్తుంది. కచ్చితంగా ఈ సినిమా మీకు నచ్చుతుంది. ఈ సినిమా టైటిల్ లోనే చాలా క్లూస్ ఉన్నాయి. ఎవరైనా ఆ క్లూస్‌ని డీకోడ్ చేస్తే వాళ్ళకి చాలా మంచి గిఫ్ట్ ఇస్తాను. అన్నారు. డైరెక్టర్ లోకేష్ మాట్లాడుతూ, ఒక సినిమాకి స్టార్ కాస్ట్ సరిగ్గా సెట్ అయిందంటే ఆ సినిమా సగం గెలిచినట్లే. ఆ రకంగా ఈ సినిమా సగం గెలిచింది. ఇందులో నటించిన అందరూ కూడా మంచి పెర్ఫార్మర్స్. నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారు. తప్పకుండా సినిమా చూడండి అన్నారు. డైరెక్టర్ కరుణకుమార్ మాట్లాడుతూ..ఈ సినిమా వేడుకకు రావ డానికి కారణం నవీన్ చంద్ర ప్రతి సినిమాని ప్రతి క్యారెక్టర్ని తన సినిమా లాగా భావించి చేసే నటుడు మే 16న అందరూ థియేటర్స్ వచ్చి లెవన్ సినిమాని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. హీరో యిన్ రియా మాట్లాడుతూ, నన్ను బిలీవ్ చేసిన డైరెక్టర్ లోకేష్‌కి థాంక్యూ. నవీన్ అమేజింగ్ ఆయనతో కలిసి నటించడం చాలా ఆనందాన్నిచ్చింది. ఈ సినిమాని కూడా ఆడి యన్స్ పెద్దవిజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

# తొలిసారి తెలుగు పాట పాడిన యువన్ శంకర్ రాజా

**తండ్రి ఇళయరాజా** బాటలో నడిచి సంగీత దర్శకునిగా తనకంటూ ఓ ప్రత్యేకతను సొంతం చేసుకున్న యువన్ శంకర్ రాజా, గాయ కునిగా కూడా ఎన్నో సూపర్ డూపర్ హిట్ సాంగ్స్ పాడారు. ముఖ్యంగా ఇళయరాజా స్వర సారథ్యంలో కొన్ని తమిళ పాటలు పాడిన యువన్ శంకర్ రాజా, తొలిసారిగా 'షష్టి పూర్తి సినిమా కోసం డైరెక్ట్‌గా తెలుగులో పాట పాడారు. ఆ క్రెడిట్, ఆ లక్ తమకు దక్కడం పట్ల చాలా ఆనందం వెలిబుచ్చారు నిర్మాత రూపేష్, దర్శకుడు పవన్ ప్రభ. డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన ముఖ్య తారలుగా, రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరో యిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన 'షష్టిపూర్తి చిత్రం ఈ నెల 30న విడు దలకానుంది. ఇప్పటి వరకు ఈ సినిమాలోని రెండు పాటలను, టీజర్‌ను విడుదల చేయగా విశేష ఆదరణ లభిం చింది. ఇప్పుడు మూడో పాట రాత్రంతా రచ్చే- మరి నువ్వంటే పిచ్చే" పాటను విడుదల చేశారు. చైతన్య ప్రసాద్ రచించిన ఈ పాటను యువన్ శంకర్ రాజా, నిత్యశ్రీ ఆలపించారు. ఈ సంధర్భంగా యువన్ శంకర్‌రాజా మాట్లాడుతూ "మా నాన్న సంగీత దర్శక త్వంలో ఈతెలుగు పాటపాడినందుకు చాలా ఆనం దంగా ఉంది. మీ అందరికీ నచ్చుతుందనే అనుకుంటున్నాను. నేనుకూడా ఈ 'షష్టిపూర్తి టీమ్‌లో భాగమైనందుకు ఐ యామ్ వెరీ హ్యాపీ అని చెప్పారు. దర్శకుడు పవన్ ప్రభ, నిర్మాత, కథానాయకుడు రూపేష్ ఈ పాట గురించి వివరిస్తూ సరిగ్గా సినిమా ఓపెనింగ్ జరిగిన రోజునే ఈ ట్యూన్ ఇచ్చారు ఇళయరాజా. ఈ సిట్యుయేషన్‌కి, ఈ పాట మూడ్‌కి యువన్ శంకర్‌రాజా వాయిస్ అయితే పర్ఫెక్ట్ అని అనుకున్నాం. కానీ, ఇళయరాజా గారు వేరే కొత్త తమిళ సింగర్‌తో ఈ పాట పాడించేశారు. తర్వాత మేం పట్టుపట్టడంతో యువన్ శంకర్ రాజాతో పాడిం చారు. పాట వింటే మీకే అర్థమవుతుంది, యువన్ ఎంత బాగా పాడారో అని. ఇప్పటి వరకు విడుదలైన రెండు పాటలు ఒకెత్తయితే, ఈ పాట ఫుల్ రొమాంటిక్ జోష్‌తో ఉంటుందన్నారు.



**మాస్ కా దాస్** విశ్వక్సేన్ సినిమా పరిశ్రమలో తన వెర్సటాలిటీని నిరూపించుకుంటున్నారు. నటనతో మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పటికే ఫలక్‌నుమా దాస్, దాస్ కా ధమ్కీ సినిమాలతో దర్శకుడు, నిర్మాత, రచయితగా తన ప్రతిభను చాటారు. ఇప్పుడు ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ # CULT కోసం సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను తారక్ సినిమాస్, వన్మయే క్రియేషన్స్ బ్యానర్లపై కరాటే రాజు, సందీప్ కాకర్ల నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి విశ్వక్సేన్ దర్శకుడిగానే కాదు కథ కూడా స్వయంగా రాసుకున్నారు. ఇది మరొక ప్రత్యేకమైన క్రియేటివ్ జర్నీ. న్యూ ఏజ్ పార్టీ థ్రిల్లర్‌గా, వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న CULT ట్రెడిషనల్ ఫార్ములాలను చెరిపేసేలా ఉంది.

# CULT గ్రాండ్ లాంచ్



ఈ సినిమా పోస్టర్‌లో గోట్ మాస్క్ ధరించిన ప్రొటగనిస్ట్, వైబ్రెంట్ బ్యాక్ డ్రాప్, కంటైనర్లు కనిపించాయి. ఇవి సినిమా యూనిక్ నెస్‌ని సూచిస్తున్నాయి. ఈ సినిమా ఆడియన్స్‌కి నెవర్ బిఫోర్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతోంది.

ఈ సినిమా రామానాయుడు స్టూడియోలో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ కార్యక్రమానికి కోర్ టీమ్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఎస్ రాధాకృష్ణ (చిన్నబాబు) టైటిల్ లోగోను లాంచ్ చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ముహూర్తపు షాట్‌కు కెమెరా స్విచ్ ఆన్ చేశారు, అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. ప్రారంభోత్సవంతో పాటు రెగ్యులర్ షూటింగ్ కూడా నేడు ప్రారంభమైంది.

ఈ సినిమాలో విశ్వక్సేన్ 40 మంది కొత్త నటులను పరిచయం చేస్తున్నారు. ఆయన విజన్‌కి మద్దతు ఇస్తూ అనుభవజ్ఞులైన టెక్నీషియన్లు పని చేస్తున్నారు. ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ డైలాగ్స్‌ను అందించగా, రీబినీ, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని సమకూర్చు తున్నారు. సినిమాటోగ్రఫీ అర్విండ్ విష్వనాథన్, ఎడిటింగ్ రవి తేజ గిరిజాల, ఆర్ట్ డైరెక్షన్‌ను అర్విండ్ ములే నిర్వహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా CULT తెలుగు, హిందీ, జపనీస్, స్పానిష్ , ఇంగ్లీష్ భాషల్లో విడుదల కాబోతోంది.

# 'ప్రేమిస్తున్నా' టైటిల్ ఖరారు



**వరలక్ష్మి పప్పుల** ప్రెజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమాకు ప్రేమిస్తున్నా టైటిల్‌ను ఖరారు చేశారు. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లుగా నటించారు. అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది, లవ్‌లో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్‌తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భాను. యంగ్ జనరేషన్ మళ్లీ మళ్లీ చూడాలనుకునే అనేక ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి. సాలూరి రాజేశ్వర రావు కుటుంబం నుండి వస్తోన్న సిద్ధార్థ్ సాలూరి ఈ సినిమాకు అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా కోసం ఐదు సూపర్బ్ సాంగ్స్‌ను ఇచ్చారు. ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీ కాబోతోంది. ప్రముఖ రచయితలు సాహిత్యం అందించారు. భాస్కర్ శ్యామల ఈ సినిమాకు తనదైన స్టైల్‌లో సినిమాటోగ్రఫీ అందించారు, అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు ఆలోచింపజేసే విధంగా సంభాషణలు రాయడం జరిగింది, ఈ సినిమాకు నిర్వహణ మద్రి రవికుమార్, ఈ చిత్రంలో ఇద్దరు ప్రముఖ నటులు ముఖ్య పాత్రల్లో నటించారు, వారి వివరాలు త్వరలో తెలియనున్నాయి. సంగీతమే ప్రధానంగా సాగే ఈ ప్రేమకథలో సాత్విక వర్మ, ప్రీతి నేహా ఇద్దరూ పోటీపడి నటించారు, వీరిమధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఆసక్తికరంగా, నెక్స్ట్ ఏం జరుగుతుందో అనే సస్పెన్స్‌తో దర్శకుడు భాను రూపొందించారు.



మాళవిక మోహన్

# 'డ్యూడ్' నుంచి మమిత బైజు ఫస్ట్ లుక్ రిలీజ్

**వరుస విజయాలతో** మంచి ఊపు మీదున్న యంగ్ సెన్‌సేషన్ ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ఈ చిత్రం యువతకు నచ్చే ఎంటర్టైనర్ గా ఉండనుంది. ప్రదీప్‌కు జోడీగా "ప్రేమలు" ఫేమ్ మమిత బైజూ కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

ఇప్పుడు 'డ్యూడ్'పై ఎక్సైట్‌మెంట్ ఇంకాస్త పెరిగింది. ప్రదీప్ రంగనాథన్ ఫస్ట్‌లుక్ రిలీజైన తర్వాత ఇప్పుడు మేకర్స్ మమిత బైజూకు సంబంధించిన లుక్‌ను విడుదల చేశారు. 'ప్రేమలు'లో తన ఎనర్జిటిక్ పాత్రతో మెప్పించిన మమిత, ఈ పోస్టర్‌లో ప్రదీప్‌కు పర్ఫెక్ట్ జోడీగా నిలిచారు. ఒకవైపు ప్రదీప్ స్మైల్‌తో రిలాక్స్ అవుతుండగా, మమిత స్టైలిష్ దుస్తులు, గాగుల్స్‌తో ఫ్యాషన్ స్టేట్మెంట్ ఇస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కోసం టా్యలాంటడ్ టెక్నిషియన్స్‌ని ఎంపిక చేసింది. ఈ చిత్రానికి యంగ్ సెన్సేషన్ సాయి అభ్యాం కర్ మ్యూజిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్‌గా, భరత్ విక్రమన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. దీపావళికి సరైన ఎంటర్టైనర్‌ను అందించడానికి టీం వేగంగా పని చేస్తోంది. డ్యూడ్ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.



# రాజ్‌తరుణ్ ద్విభాషా చిత్రం


**తెలుగులో ఉయ్యాల జంపాల** చిత్రంతో కథానాయకుడిగా పరిచయమై తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకుని ఆ తరువాత కుమారి 21ఎఫ్, సినిమా చూపిస్తా మామ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో అందర్ని అలరించిన కథానాయకుడు రాజ్‌తరుణ్. సినిమా సినిమాకు వైవిధ్యాన్ని చూపెట్టే ఈ కథానాయకుడు. తమిళంలో కూడా అడుగుపెడుతున్నాడు. నేడు రాజ్‌తరుణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన నూతన చిత్రం విశేషాలను ప్రకటించారు. రాజ్ తరుణ్ కథానాయకుడిగా తమిళ, తెలుగు, భాషల్లో ద్విభాషా చిత్రంగా ఏకకాలంలో ఈ చిత్రం రూపొందనుంది. ఈ చిత్రానికి తమిళంలో టాప్ హీరోలు విజయ్, అజిత్ వంటి హీరోలు నటించిన చిత్రాలతో పాటు సుమారుగా నలభై మూడుకి పైగా సుప్రసిద్ధ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేయడంతో పాటు విక్రమ్, విజయ్ ఆంటోని, శివరాజ్‌కుమార్‌లు నటించిన చిత్రాలతో పాటు గోలీసోడా, గోలీసోడా2, గోలీసోడా రైజింగ్, భైరాగి, కడుగు వంటి చిత్రాలతో దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్న పాపులర్ సినిమాటోగ్రఫర్ అండ్ దర్శకుడు విజయ్ మిల్టన్ తాజాగా తన దర్శకత్వంలో రూపొందబోయే చిత్రంతో హీరోరాజ్ తరుణ్‌ను కోలీవుడ్‌కు హీరోగా పరిచయం చేస్తున్నాడు. గోలీసోడా ఫ్రాంఛైజీలో భాగంగా రాజ్‌తరుణ్‌తో ఈ చిత్రాన్ని ఆయన తెరకెక్కించబోతున్నాడు. రఫ్‌నోట్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా నిర్మాణం కానుంది. ఈ చిత్రంలో రాజ్ తరుణ్ కంప్లీట్ న్యూ అవతార్‌లో ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చే విధంగా పూర్తి వైవిధ్యమైనపాత్రలో కనిపిస్తాడని, న్యూ షేడ్ యాక్షన్ స్పోర్ట్స్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ఓ విభిన్నమైన కథతో, స్ట్రాంగ్ ఫ్రెండ్‌షిప్‌తో ఉంటుందని, ఈ చిత్రంలో కోలీవుడ్‌లోకి రాజ్ తరుణ్ ఎంట్రీ ఎంతో గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటుందని చెబుతున్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి.



# 'కథకళ్లి గ్రాండ్ లాంచ్

**బ్రహ్మాజీ, కమిటీ కుర్రోళ్ళు** యశ్వంత్ పెండ్యాల లీడ్ రోల్స్‌లో ప్రసన్న కుమార్ నాని దర్శకత్వంలో రూపొందనున్న ఇంటెన్స్ న్యూఏజ్ క్రైమ్ థ్రిల్లర్ 'కథకళ్లి మాన్యత ప్రొడక్షన్స్ బ్యానర్ పై రవికిరణ్ కలిదిండి నిర్మిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. నిహారిక కొణిదెల ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. హర్షిత్ రెడ్డి కెమరా స్విచాన్ చేశారు. బ్రహ్మాజీ స్క్రిప్ట్ అందించగా ఫస్ట్ షాట్‌కి డైరెక్టర్ ప్రసన్న కుమార్ నాని దర్శకత్వం వహించారు. మధు దామరాజు, మైమ్ మధు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. పవన్ మ్యూజిక్ అందిస్తుండగా, జితిన్ మోహన్ డీవోపీగా పని చేస్తున్నారు. నాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్. గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్‌గా 'కథకళ్లిప్రేక్షకులను సస్పెన్స్, భావోద్వేగాలు, రోలర్‌కోస్టర్ రైడ్ ఎక్స్ పీరియన్స్‌ని అందించనుంది. నటీనటుల్లో అనుభవజ్ఞుడైన బ్రహ్మాజీ, తన ఇంటెన్సిటీతో క్యారెక్టర్‌కి యూనిక్ నెస్ తీసుకోస్తున్నారు. గ్రౌండెడ్ పెర్ఫార్మెన్స్‌లకు పేరున్న యశ్వంత్ పెండ్యాల, అలాగే దామరాజు మధూ ప్రీత కూడా కథలో భావోద్వేగ, డ్రామాటిక్ లేయర్స్‌కు బలం జోడిస్తున్నారు. ప్రతి పాత్ర ప్రత్యేకమైన ఆర్క్‌తో రూపొందించబడుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది.

మూవీ లాంచింగ్ ప్రెస్ మీట్‌లో నిహారిక కొణిదెల మాట్లాడుతూ, కథాకళి టీంకి బిగ్ కంగ్రాట్యులేషన్స్. యశ్వంత్ మా కమిటీ కుర్రాళ్ళు సినిమాల్లో నటించాడు. తన కొత్త సినిమా ముహూర్తానికి నేను రావడం చాలా ఆనందంగా ఉంది. బ్రహ్మాజీ యశ్వంత్‌కి చాలా మంచి సపోర్ట్ ఇస్తారని భావిస్తున్నాను. ఈ సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ...కథాకళి టీం కి కంగ్రాజులేషన్స్. బ్రహ్మాజీకి కంగ్రాట్యులేషన్స్. ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ, మాన్యతా ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ ఈరోజు పూజా కార్యక్రమాలతో లాంచ్ అయింది. ఈ కథ నాకు చాలా నచ్చింది. ఈ సినిమాలో కథ హీరో. కాన్సెప్ట్ చాలా బాగుంది. నెక్స్ట్ మంత్ మీ బ్లెస్సింగ్స్ కావాలి అన్నారు.




డైరెక్టర్ ప్రసన్న కుమార్ నాని మాట్లాడుతూ, మంచి ఇంట్రెస్టింగ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ తో వస్తున్నాం నెక్స్ట్ మంత్ షూట్ స్టార్ట్ కాబోతోంది. అందరికీ థాంక్యు. ఈవెంట్ కి వచ్చిన అందరికీ థాంక్యు అన్నారు. నిర్మాత మాట్లాడుతూ.. ఈ లాంచింగ్ ఈవెంట్‌కి వచ్చిన అతిథులందరికీ థాంక్యూ సో మచ్. వారందరూ సపోర్ట్ చేయడానికి రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బ్రహ్మాజీ గారు ఇందులో చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేస్తున్నారు. చాలా మంచి టీంతో కలిసి సినిమా చేస్తున్నాంఅన్నారు. యశ్వంత్ మాట్లాడుతూ, ఈ సినిమాలో హీరోలు ఎవరు ఉండరు. ఈ సినిమాకి హీరో కథ. కథను నడిపించే పాత్రలు ఉంటాయి. నిహారిక గారు ఈ వేడుకకు రావడం చాలాఆనందాన్ని ఇచ్చింది అన్నారు.

# ఐపిఎల్-2025లో వరస్ట్ ప్లేయింగ్

## ఫ్లాప్ ప్లేయర్లుగా స్టార్స్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్‌లో సస్పెన్షన్ (వాయిదా) వరకు జరిగిన మ్యాచ్‌ల ఆధారంగా పలువురు ప్లేయర్లు ఫ్లాప్ 11 గా మిగిలిపోయారు. ఈ సీజన్‌లో 57 మ్యాచ్‌లు పూర్తవగా, 58వ మ్యాచ్ మధ్యలో ఆగిపోయింది. ఈ సమయంలో, చాలామంది ఆటగాళ్లు మంచి ప్రదర్శనలు ఇవ్వగా, కొందరు స్టార్ ఆటగాళ్లు మాత్రం వారి పేరుకు తగినట్టుగా రాణించలేకపోయారు. ఈ జాబితాలో స్టార్ క్రికెటర్లు రిషబ్ పంత్, గ్లెన్ మాక్స్‌వెల్, షిమ్రాన్ హెట్మైర్ వంటి వారు తమ స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయారు. బౌలింగ్ విభాగంలో షమీ, మోహిత్ శర్మ, రషీద్ ఖాన్ వంటి అనుభవజ్ఞులు నిరాశపరిచారు. భారీ ధరలకు కొనుగోలు అయినా, ఆటతీరులో ప్రదర్శన చూపకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ఓపెనర్ల విషయానికి వస్తే, డీసీ తరఫున ఆడిన ఆస్ట్రేలియా యువ ఆటగాడు జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ ఈ సీజన్‌లో పూర్తిగా విఫలమయ్యాడు. గత సీజన్‌లో మెరుపు లాంటి ఆటతీరుతో ఆకట్టుకున్న అతడు, ఈసారి ఆరు ఇన్నింగ్స్‌లలో కేవలం 55 పరుగులకే పరిమితమయ్యాడు. అతని సరసన ఓపెనింగ్ ప్లేస్ దక్కించుకున్న ఇషాన్ కిషన్ సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ఈ సీజన్‌లో ఓపెనర్‌గా ఆడకపోయినా అతడి ఆటతీరు నిరాశ కలిగించింది. 10 మ్యాచ్‌ల్లో కేవలం 196 పరుగులు చేయడం, తక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడడం వల్ల, హైదరాబాద్‌పై ఒత్తిడి పెరిగింది. అలాగే మిడిల్ ఆర్డర్‌లో అత్యంత నిరాశజనక ఆటగాళ్లుగా వెంకటేష్ అయ్యర్, రిషబ్ పంత్, నితీష్ కుమార్, గ్లెన్ మాక్స్‌వెల్, షిమ్రాన్ హెట్మైర్ నిలిచారు. వేంకటేష్ అయ్యర్‌ను మెగా వేలంలో రూ.23.75 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ, అతను ఒక్క అర్ధ సెంచరీ తప్పించి మిగిలిన మ్యాచ్‌లలో పూర్తిగా విఫలమయ్యాడు. ఇక లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన రిషబ్ పంత్, ఈ సీజన్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్నప్పటికీ, 100 కంటే తక్కువ స్ట్రైక్ రేట్‌తో కేవలం 128 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశ పరిచాడు. నితీష్ రెడ్డి, మాక్స్‌వెల్, హెట్మైర్ వంటి అంతర్జాతీయ క్రికెటర్లు తమ జట్లకు గెలుపు తేడా తేల్చే స్థాయిలో రాణించాల్సి ఉన్నా, పరిస్థితులకు తగినట్టుగా ప్రదర్శన ఇవ్వలేకపోయారు. మాక్స్‌వెల్ ఆరు ఇన్నింగ్స్‌లలో కేవలం 48 పరుగులు మాత్రమే చేయడం, అతనిపై పెట్టుకున్న ఆశలను పూడ్చలేకపోయినట్లు చూపిస్తుంది.

బౌలింగ్ విభాగంలో, స్పిన్, పేస్ విభాగాలలో కూడా పలువురు స్టార్ ఆటగాళ్లు ఫెయిల్ అయ్యారు. రషీద్ ఖాన్, గత ఐపీఎల్ సీజన్లలో ప్రభంజనం సృష్టించినవాడే అయినా, ఈసారి 11 ఇన్నింగ్స్‌లలో కేవలం 8 వికెట్లే తీసి, 9.09 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. ఆయన సహచరుడైన రవి బిష్ణోయ్ కూడా 10 మ్యాచ్‌లలో కేవలం 9 వికెట్లు మాత్రమే తీసి 10.41 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. పేస్ విభాగంలో మోహిత్ శర్మ, మహ్మద్ షమీ లాంటి అనుభవజ్ఞులు కూడా దారుణంగా విఫలమయ్యారు. మోహిత్ ఏడు మ్యాచ్‌లలో కేవలం రెండు వికెట్లే తీసి 10 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. షమీ, 9 మ్యాచ్‌ల్లో కేవలం ఆరు వికెట్లు తీసి సన్ రైజర్స్ పేలవ ప్రదర్శనకు ప్రధాన కారణం అయ్యాడు.

# ఛాంపియన్స్ లీగ్‌కు మార్సెయిల్లే, మొనాకో అర్హత



**న్యూఢిల్లీ:** మార్సెయిల్ కంటే ఒక పాయింట్ వెనుకబడి, మొనాకో తన 18వ విజయాన్ని నమోదు చేసుకుంది, లియాన్‌ను 2-0 తేడాతో ఓడించింది. అలాగే లెస్ ఫోసీన్స్ లీ హావ్రేపై విజయంసాధించింది. మార్సెయిల్ మరియు మొనాకో వచ్చేసీజన్‌లో యూనియన్ ఆఫ్ యూరోపియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్స్ (యుఇఎఫ్ఎ) ఛాంపియన్స్ లీగ్‌లో స్థానాలను ఖరారు చేసుకుంది. పారిస్‌లో ఆదివారం జరిగిన లీగ్ 1 ఛాంపియన్ పారిస్ సెయింట్ జర్మైన్ (పిఎస్‌జి) గొంకాలో రామోస్ హ్యాట్రిక్‌తో చివరి స్థానంలో ఉన్న మోంట్ పెల్లియర్‌ను 4-1తో ఓడించింది. రెండుసార్లు గోల్ చేయడంతో లీగ్ 1 జట్టు వచ్చే సీజన్ ఛాంపియన్స్ లీగ్‌లో స్థానం సంపాదించింది. సీజన్ చివరి మ్యాచ్ రోజున, 85వ నిమిషంలో మాసన్ గ్రీన్‌వుడ్ 19వ లీగ్ గోల్ చేయడంతో రెండవ స్థానంలో ఉన్న మార్సెయిల్ జట్టు కష్టాల్లో ఉన్న లెహావ్రేపై తిరిగి ఆధిక్యంలోకి వచ్చింది. అమీన్ గౌరి రెండు సార్లు గోల్ చేయగా, మార్సెయిల్ 3-1 తేడాతో గెలిచింది. మార్సెయిల్ కంటే ఒక పాయింట్ వెనుకబడి, మొనాకో తన 18వ విజయాన్ని, 2-0 తేడాతో లియోన్‌పై సాధించింది, టకుమి మినామినో మరియు డెనిస్ జకారియా గోల్స్ చేశాడు. ఇక హాఫ్ టైం తర్వాత మార్సెయిల్ జట్టుకు గౌరి ఓపెనర్‌గా గోల్ చేశాడు, వచ్చే సీజన్‌లో అగ్రస్థానంలో కొనసాగాలని పట్టుదలతో, లె హావ్రే ఈక్వలైజర్ కోసం తీవ్రంగా ప్రయత్నించాడు మరియు జోసు కాసిమిర్ సహాయంతో ఇస్సా సౌమారే గోల్ కీపర్ గెరోనిమో రుల్లిని ఓడించినప్పుడు ఆ గోల్ సాధించాడు. బాక్స్ వెలుపల నుండి గ్రీన్‌వుడ్ చేసిన అద్భుతమైన కర్ల్ స్ట్రైక్ తిరిగి ట్రాక్‌లోకి తెచ్చింది మరియు విరామ సమయంలో అదనపు సమయంలో గౌరి విజయానికి మరింత మెరుపును అందించాడు. కాగా ఛాంపియన్స్ లీగ్ యొక్క గ్రూప్ దశలకు మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్టు అర్హత సాధిస్తుంది. మరియు నాల్గవ జట్టు అర్హత రౌండ్లలో స్థానం సంపాదించుకుంటుంది.



### ఇటాలియన్ ఓపెన్‌లో..

# స్వియాటెక్ నిష్క్రమణ

## డేనియల్ కాలిన్స్ చేతిలో వరల్డ్ నంబర్ టు ఓటమి

**న్యూఢిల్లీ:** ఇటాలియన్ ఓపెన్ 2025లో ప్రపంచ నెంబర్ టు స్వియాటెక్ మూడో రౌండ్‌లోనే నిష్క్రమించింది. అద్భుతమైన రికార్డును కలిగి ఉన్న పోల్స్ క్రీడాకారిణికి స్వియాటెక్ ముందస్తు నిష్క్రమణ పెద్ద షాక్.ఆదివారం రోమ్‌లో జరిగిన ఇటాలియన్ ఓపెన్ నుంచి ఇగా స్వియాటెక్ షాక్‌తో ఎలిమినేట్ అయింది. ప్రస్తుత రోమ్ ఛాంపియన్ డేనియల్ కాలిన్స్ చేతిలో 6-1, 7-5 తేడాతో ఓడిపోయింది. ప్రపంచ నంబర్ టూ స్వియాటెక్ ఫోరో ఇటాలికోలో నాల్గవ టైటిల్ కోసం వేటాడుతోంది. కానీ ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు జరిగిన చివరి ప్రధాన టోర్నమెంట్‌లో మూడవ రౌండ్‌ను దాటలేకపోవడం పెద్ద సంచలనం అయింది. గత సంవత్సరం మయామిలో గెలిచిన తర్వాత ప్రపంచ 35వ ర్యాంక్ క్రీడాకారిణి రెండవ డబ్ల్యూటిఏ-1000 టైటిల్‌ను గెలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నందున, కాలిన్స్ ఇప్పుడు చివరి 16లో ఎలినా స్విటోలినా లేదా తోటి అమెరికన్ హేలీ బాప్టిస్ట్‌తో తలపడనుంది. కాగా ఈ నెల ప్రారంభంలో జరిగిన మాడ్రిడ్ ఓపెన్ సెమీఫైనల్లో కోకో గౌఫ్ చేతిలో వరుస సెట్లలో ఓడిపోవడంతో ఆమె ఓటమి పాలైన తీరు రోలాండ్ గారోస్ కంటే ఆందోళన కలిగించే సంకేతం. నాలుగు ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్న క్రీడాకారిణి స్వియాటెక్ మొదటి సెట్‌లో నాలుగుసార్లు బ్రేక్ చేయబడింది. ఈ సారి ఆధిపత్యం సాధించలేని స్వియాటెక్, గతంలో తొమ్మిది సమావేశాలలో ఎనిమిదిసార్లు కాలిన్స్‌తో తలపడింది.

# ముగిసిన ఆర్చరీ ప్రపంచ కప్..

## దీపిక, పార్థ్‌కు కాంస్యాలు.. భారత్ ఖాతాలో మొత్తం 7 పతకాలు



**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ 2 టోర్నీలో రెండు స్వర్ణాలు, ఒక రజతం మరియు నాలుగు కాంస్య పతకాలతో భారత్ తన ప్రచారాన్ని ముగించింది. షాంఘైలో ఆదివారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ 2లో చివరి రోజున వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్లలో దీపికా కుమారి, పార్థ్ సలుంఖే కాంస్య పతకాలను సాధించారు. సెమీఫైనల్లో దీపిక కొరియాకు చెందిన లిమ్ సిహియోన్ చేతిలో 1-7 (26-27, 28-28, 28-30, 28-29) తేడాతో ఓడిపోయింది. అయితే, 30 ఏళ్ల భారత క్రీడాకారిణి కాంస్య పతక పోరులో మరో కొరియా మరియు మాజీ ప్రపంచ ఛాంపియన్ కాంగ్ చైయంగ్‌ను 7-3 (27-27, 28-27, 27-30, 30-29, 29-28) తేడాతో ఓడించింది. ఆర్చరీ ప్రపంచ కప్ దశలో నాలుగుసార్లు ఒలింపియన్ మరియు రెండు సార్లు ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత అయిన దీపికకు ఇది 12వ వ్యక్తిగత పతకం కాగా, మొత్తం మీద 31వ పతకం కావడం విశేషం. ఇక పురుషుల రికర్వ్ వ్యక్తిగత సెమీఫైనల్లో, పార్థ్ తీవ్రంగా పోరాడి 4-6 (26-27, 28-30, 28-27, 29-28, 25-28) తేడాతో ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ కొరియాకు చెందిన కిమ్ వూజిన్ చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఈవెంట్‌లో మధుర ధమన్ గోంకర్ బంగారు పతకాన్ని గెలుచుకోగా, కాంపౌండ్ టీమ్ విభాగంలో అభిషేక్ వర్మ, రిషబ్ యాదవ్ మరియు ఓజాస్ డియోటలేలతో కూడిన భారత పురుషుల త్రయం పోడియంలో అగ్రస్థానంలో నిలిచింది. మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో వెన్నం జ్యోతి సురేఖ, తనిపర్తి చికిత, మధురలతో కూడిన మహిళల జట్టు రజతం సాధించింది. 2028లో జరిగే లాస్ ఏంజిల్స్ గేమ్స్‌లో కాంపౌండ్ ఆర్చరీ ఒలింపిక్ అరంగేట్రం చేసే కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మధుర మరియు అభిషేక్ కూడా కాంస్యం గెలుచుకున్నారు. పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ ఈవెంట్‌లో రిషబ్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. అయితే, దీపిక లాగే, పార్థ్ కూడా ఫ్రెంచ్ ఆటగాడు బాప్టిస్ట్ అడిస్‌పై 6-4 (30-28, 28-28, 25-25, 27-30, 29-28) తేడాతో విజయం సాధించి కాంస్యం సాధించగలిగాడు. 21 ఏళ్ల ఈ భారతీయుడు తన తొలి ప్రపంచ కప్ పతకాన్ని గెలుచుకున్నాడు. ఇక ప్రపంచ కప్ యొక్క మూడవ దశ జూన్ 3 నుండి 8 వరకు అంటాల్యలో జరుగనుంది.

# భారత్‌దే ట్రై సిరీస్

## శ్రీలంకపై 97 రన్స్ తేడాతో విక్టరీ

## శతకంతో చెలరేగిన స్మృతి



**న్యూఢిల్లీ:** మహిళల 3జట్ల వన్డే ట్రై సిరీస్ ఫైనల్లో భారత మహిళల జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీలంక వేదికగా కొలంబో (ఆర్పిఎస్) స్టేడియంలో శ్రీలంక మహిళల జట్టుతో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 97 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 342 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి తన తడాఖా చూపించి రెచ్చిపోయింది. ఆమె 101 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సులతో చెలరేగి 116 పరుగుల అద్భుత శతకం బాదింది. ఆమెకు తోడుగా హర్లీన్ డియోల్ 56 బంతుల్లో 4 ఫోర్లతో 47 పరుగులు, హర్మన్‌ప్రీత్ కౌర్ 30 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 41పరుగులు, జెమీమారోడ్రిగ్స్ 29బంతుల్లో 4 ఫోర్లతో 44 పరుగులు చేసి సత్తా చాటారు. చివర్లో దీప్తి శర్మ 14 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులు చేసి నాటౌట్‌గా ఫినిషింగ్ టచ్ ఇచ్చింది. ఇక శ్రీలంక బౌలింగ్లో మాల్కి మదారా, దెవ్మి విహంగా, సుగంధిక కుమారి తలో రెండు వికెట్లు తీశారు. ఇక 343 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక మహిళలు 48.2 ఓవర్లలో కేవలం 245 పరుగులకే ఆలౌట్ అయ్యారు. కెప్టెన్ చమారి అటపట్టు 66 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 51 పరుగులు, నీలక్షి క డి సిల్వా 58 బంతుల్లో 5 ఫోర్లతో 48 పరుగులు చేసి రాణించారు, మిగతా ఆట గాళ్లు పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. వంశీ గుణరత్నే 41బంతుల్లో 36 పరుగులు, హర్షిత సమరవిక్రమ 32 బంతుల్లో 26 పరుగులు, అనుష్క సంజీవని 41 బంతుల్లో 28 పరుగులుతో జట్టు స్కోరును పెంచారు. ఇక భారత్ బౌలింగ్లో స్నేహ రానా 9.2 ఓవర్లలో 38 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అమన్జోత్ కౌర్ 3 వికెట్లు తీయగా, శ్రీ చరణి ఒక వికెట్ తీసింది. దీనితో 97 పరుగుల తేడాతో భారత మహిళా జట్టు వన్డే ట్రై సిరీస్ ను కైవసం చేసుకుంది. ఇక ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ గా స్మృతి ఎంపిక అవ్వగా, ప్లేయర్ అఫ్ ది సిరీస్ గా స్నేహ రానా ఎన్నికైంది. ఇక ఈ మ్యాచ్ లో స్మృతి మంధాన సెంచరీ చేయడంతో వన్డేలలో అత్యధిక సెంచరీలు చేసిన మూడో మహిళగా రికార్డ్ సాధించింది.

# విజయానికి వారెన్ బఫెట్ చెప్పిన 5 సూత్రాలు

**ముంబై, మే 11:** మన కళ్ల ముందే విజయాలు సాధించిన వ్యక్తులు మనకు ఆదర్శంగా నిలుస్తారు. వారిలో అమెరికాకు చెందిన వ్యాపారవేత్త వారెన్ బఫెట్ ఒకరు. ఆయన పెట్టుబడిదారుడు, పరోపకారి, బెర్క్ షైర్ హాత్ వే కంపెనీ చైర్మన్. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరు. మంచి పెట్టుబడులు పెట్టాలంటే తెలుసుకోవాల్సిన ఐదు విషయాలను ఆయన వెల్లడించారు. ఆ విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. మూలధనాన్ని రక్షించుకోవడం పెట్టుబడిదారుల ప్రధాన బాధ్యతని బఫెట్ తెలిపారు. డబ్బును



పోగొట్టుకుంటే మీరు రేసులో వెనుకబడిపోతారు. దాని నుంచి కోలుకోవడం కష్టంగా మారుతుంది. ఒక స్టాక్ లో 50 శాతం నష్టపోతే, మరో దానిలో లాభాలు సంపాదించాలి. ముఖ్యంగా పెట్టుబడి లో నష్టాలను నివారించడానికి కష్టబడి పనిచేయడమే సరైన మార్గమని ఆయన నమ్మకం. ఎక్కువ డబ్బులు పెట్టి ఒక మంచి కంపెనీని కొనడం కంటే, తక్కువ డబ్బులతో మధ్యస్త కంపెనీ కొనడం ఉత్తమమని బఫెట్ చెబుతారు. దీని వల్ల తక్కువ ధరకు నాణ్యత కలిగిన కంపెనీలో పెట్టుబడి పెట్టే అవకాశం కలుగుతుంది. ఇది వ్యాపార రంగంలో పెద్ద మార్పును తీసుకువస్తుంది. దీర్ఘకాలంలో లాభాల బాటలో పయనించే అవకాశం కలుగుతుంది. భావోద్వేగాలను దూరంగా ఉండడం పెట్టుబడి దారుడి ప్రధాన లక్షణం. దీనినే బఫెట్ వ్యతిరేక పెట్టుబడి కళగా అభివర్ణించారు. మార్కెట్ బాగున్నప్పుడు ధరలు పెరుగుతాయి. దీని వల్ల నష్టాలు కలుగుతాయి. అయితే భయాందోళనలు తలెత్తినప్పుడు స్టాక్ ల ధరల తగ్గే అవకాశం ఉంది. ఆ సమయంలో మంచి డీల్‌లను అందుకోవచ్చు. పెట్టుబడిదారుడికి ఓర్పు అనేది చాలా అవసరం. పెట్టుబడి పెట్టిన వెంటనే లాభాల కోసం ఆలోచించడం సరికాదు. మంచి కంపెనీలో ఏళ్ల తరబడి డబ్బులను నిల్వ ఉంచాలి. అసహనంగా ఉండే వారు తరచూ అధిక ధరలకు స్టాక్‌లను కొనుగోలు చేసి, మార్కెట్లు పెరిగినప్పుడు తక్కువ ధరకు అమ్మేస్తారు. తద్వారా ఓపికతో వేచి ఉండే ఇన్వెస్టర్లు లాభాలు పొందుతారు. డబ్బులను సంపాదించడానికి నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఒక రకంగా చెప్పాలంటే నిద్ర పోతున్నప్పుడు కూడా డబ్బు సంపాదించడానికి మార్గం ఆలోచించాలి. లేకపోతే మీరు చనిపోయే వరకూ పని చేస్తూనే ఉంటారని వారెన్ బఫెట్ చెప్పారు. అంటే స్టాక్‌లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో డబ్బులను ఇన్వెస్ట్ చేయాలి. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా అవి పెరుగుతూనే ఉంటాయి. కొత్త మార్గాలను అన్వేషించడం పెట్టుబడి దారుడికి చాలా అవసరం.

# యుద్ధంలో మరణిస్తే బీమా క్లెయిమ్ చేసుకోవచ్చు..

**ముంబై, మే 11:** ఉగ్రవాదం ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యగా మారింది. ప్రపంచంలోని సగానికి పైగా ప్రజలు ప్రతిరోజూ ఈ సంక్షోభాన్ని చూస్తున్నారు. కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన కాల్పుల్లో 29 మంది మరణించగా, చాలా మంది గాయపడ్డారు. 26/11 ముంబై ఉగ్రవాద దాడుల్లో దాదాపు 166 మంది అమాయకులు మరణించారు. ఆ తరువాత కూడా దేశంలోని వివిధ ప్రదేశాలలో ఉగ్రవాద దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఇలాంటి దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి లేదా గాయపడిన వారికి జీవిత బీమా పాలసీ వర్తిస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. నిజానికి, గత కొన్ని సంవత్సరాలుగా ఇన్సూరెన్స్ నిబంధనలలో మార్పులు వచ్చాయి. దీంతో ఉగ్రవాదం వల్ల కలిగేనష్టాలు ఎక్కువగా జీవిత బీమా పాలసీలో కవర్ అవుతున్నాయి, అంటే బీమా క్లెయిమ్ చేసుకోవచ్చు అని. కానీ దీనికి కొన్ని షరతులు ఉన్నాయి. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకారం, ఇప్పుడు జీవిత బీమా పాలసీలలో ఉగ్రవాదం కారణంగా మరణాలు కూడా కవర్ చేస్తాయి. అంటే, ఒక వ్యక్తి ఉగ్రవాద బుల్లెట్ కారణంగా మరణిస్తే అతను లేదా ఆమె సాధారణ ఇన్సూరెన్స్ పరిధిలోకి వస్తారు. కానీ ఒక వ్యక్తి ఉగ్రవాద దాడుల్లో మరణిస్తే ప్రమాదవశాత్తు మరణానికి పేర్కొన్న అదనపు మొత్తం లభించదు. ఉదాహరణకు, ఒక వ్యక్తి రూ.50 లక్షల బీమా తీసుకొని ప్రమాదం జరిగితే రూ.10 లక్షల అదనపు బీమా ఉంటే ఆ వ్యక్తి ఉగ్రవాద దాడిలో మరణిస్తే కుటుంబానికి రూ.50 లక్షల బీమా మాత్రమే చెల్లిస్తారు. ఈ ప్రమాదాలకు అదనపు బీమా 10 లక్షల రూపాయల వర్తింపు ఉండదు. చాలా బీమా కంపెనీలు సాధారణ జీవిత బీమా పాలసీలలో ఉగ్రవాద దాడుల నుండి ఆర్థిక రక్షణ కూడా అందిస్తాయి. ఈ రోజుల్లో జీవిత బీమాతో పాటు ప్రజలు ఆరోగ్య బీమా, ఇల్లు ఇంకా ఆస్తి బీమా పై కూడా దృష్టి పెట్టాలి. చాలాసార్లు, ఉగ్రవాద దాడుల్లో మొత్తం ఇళ్ళు కూడా ధ్వంస మవడం ఇంకా వాహనాలు కూడా కాలిపోతం టాయి. మీరు మీ ఇంటికి ఇంకా కారుకు బీమా చేస్తే మీరు క్లెయిమ్ చేసిన వెంటనే మీకు మొత్తం లభిస్తుంది. డాకుమెంట్స్ గురించి మాట్లాడుకుంటే బాధితుడి కుటుంబానికి బీమా క్లెయిమ్‌ల కోసం ఎక్కువగా పోలీసు రిపోర్ట్, డెత్‌సర్టిఫికెట్ అవసరం. ఉగ్రవాదదాడిలో మరణిస్తే ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసే పద్ధతి చాలా ఈజీ.




# వాణిజ్యం

# పాత పన్ను విధానం నుంచి కొత్త పన్నుకు మారాలంటే..

**న్యూఢిల్లీ, మే 11:** భారతదేశంలో ఆదాయపు పన్ను రిటర్న్ ఫారం డిఫాల్ట్‌గా కొత్త విధానానికి వర్తిస్తుంది. అయితే పన్ను చెల్లింపుదారుల సెక్షన్ 115 బీఏసీ ద్వారా మళ్లీ పాత విధానాన్ని ఎంచుకునే సౌలభ్యం ఉంటుంది. ఈ మేరకు ఆదాయపు పన్ను మార్గదర్శకాలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. జీతం పొందే పన్ను చెల్లింపుదారులు తమ పన్ను రిటర్న్‌ను దాఖలు చేసేటప్పుడు పాత లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. ఒకవేళ మీ మీ యజమాని పాతపథకంపై పన్ను తగ్గించిన మీరు మీ రిటర్న్‌ను దాఖలు చేసే సమయంలో కొత్త విధానాన్ని పొందే అవకాశం మీకుఉంటుంది. అలాగే పాత పథకం నుంచి పన్నును తగ్గించుకునే అవకాశం కూడా మీకు ఉంటుంది. కొత్త పన్ను విధానం నుంచి పాత పన్ను విధానంలోకి మారాలంటే మీరు కచ్చితంగా గడువు తేదీకి లేదా అంతకు ముందు మీ ఐటీఆర్ దాఖలు చేస్తేనే పాత పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. మీరు గడువును కోల్పోయి ఆలస్యంగా రిటర్న్ దాఖలు చేస్తే, ఆదాయపు పన్ను పోర్టల్ పాత పన్ను విధానాన్ని ఎంచుకోవడానికి మిమ్మల్ని అనుమతించదు. అప్పుడు మీ ఐటీఆర్ డిఫాల్ట్ కొత్త పన్ను విధానం కింద ప్రాసెస్ చేయబడు తుంది. సెక్షన్ 115 బీఏసీ అనేది ఆదాయపు పన్ను చట్టంకొత్త పన్ను విధానం కింద పన్ను స్లాబ్లు, నిబంధనలతో వ్యవహరిస్తుంది. ఈ నిబంధన ద్వారా తక్కువ పన్ను రేట్లను అందిస్తుంది. కానీ చాలా తగ్గింపులు, మినహాయింపులను తీసివేస్తుంది. మీ ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే తేదీ మీరు పన్ను చెల్లింపుదారుల రకాన్ని బట్టి మారుతుంది. ఆడిట్ చేయాల్సిన అవసరం లేని ఖాతాలు లేని సాధారణ వ్యక్తులు, హెచ్‌యూఎఫ్‌లు, ఏఓపీలు, బీఓఐల కోసం, ఐటీఆర్ దాఖలు చేయడానికి గడువు తేదీ జూలై 31గా ఉంది. ఖాతాలను ఆడిట్ చేయాల్సిన సంస్థలు, కంపెనీలు




అక్టోబర్ 31 లోపు తమ ఐటీఆర్‌ను దాఖలు చేయాలి. సెక్షన్ 92ఈ కింద ఉన్నవారికి నవంబర్ 30 వరకు సమయం ఉంటుంది. మీరు ఈ గడువు తేదీలోపు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయకపోతే మీరు డిసెంబర్ 31 లోపు ఆలస్యమైన లేదా సవరించిన ఐటీఆర్ సమర్పించవచ్చు. అలాగే సంబంధిత అసెస్మెంట్ సంవత్సరం ముగిసినప్పటి నుంచి నాలుగో సంవత్సరం మార్చి 31 వరకు సవరించిన రిటర్న్‌ను సమర్పించవచ్చు.

# రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స..

**న్యూఢిల్లీ, మే 11:** భారతదేశం అంతటా రోడ్డు ప్రమాదబాధితులు నియమించిన ఆసుపత్రుల్లో మొదటి ఏడు రోజులు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందేందుకు అర్హత ఉంటుందని కేంద్ర స్పష్టం చేసింది. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం మే 5, 2025 నుంచి అమల్లోకి వచ్చిందని పేర్కొంటూ రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఇటీవల ఓ నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల సమయంలో వైద్యం అందించడానికి జరిగే జాప్యం కారణంగా ఎక్కువ మరణాలు నమోదు అవుతున్నాయి. దేశంలోని ఏదైనా రహదారిపై మోటారు వాహనాల వల్ల ప్రమాదానికి గురైన ఏ వ్యక్తి అయినా ఈ పథకానికి సంబంధించిన నిబంధనలకు అనుగుణంగా నగదు రహిత చికిత్సకు అర్హత ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం రాష్ట్రరోడ్డు భద్రతామండలి ఆ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతానికి పథకాన్ని అమలు చేయడానికి నోడల్ ఏజెన్సీగా ఉంటుంది. అలాగే ఆసుపత్రులను ఆన్బోర్డింగ్‌చేయడానికి, బాధితులకు చికిత్స చేయడానికి, నియమించిన ఆసుపత్రికి చికిత్స, సంబంధిత విషయాలపై చెల్లింపు కోసం పోర్టల్‌ను స్వీకరించడం, ఉపయోగించడం కోసం జాతీయ ఆరోగ్య అథారిటీతో సమన్వయం చేసుకునే బాధ్యతను కలిగిఉంటుంది. ఈపథకం అమలును పర్యవేక్షించడానికి ప్రభుత్వం రోడ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 11 మంది సభ్యుల స్టీరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో నేషనల్ హెల్త్ అథారిటీ సీఈఓ, ఎంఒఆర్‌టీహెచ్ అదనపు కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. 2023లో 4.80 లక్షల రోడ్డు ప్రమాదా లు జరిగాయని ఫలితంగా 1.72లక్షల మంది మరణిం చారని రోడ్డు రవాణా,రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల పేర్కొన్నారు. అయితే ఆయన వ్యాఖ్యలు తర్వాత ఈ పథకం అమల్లోకి రావడం గమనార్హం.



# ఇన్‌కమ్ టాక్స్ ఫైల్ చేసేటప్పుడు చేసే తప్పులు ఇవే..

**న్యూఢిల్లీ, మే 11:** ఐటీఆర్ ఫైలింగ్ గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. అయితే త్వరలోనే ఉద్యోగులకు ఫారం16 నింపాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటిఆర్) ఫెయిల్ చేసేటప్పుడు తప్పులు లేకుండా చూసు కోవడం ముఖ్యం. ఇంకా చివరి తేదీకి ముందే ఐటీఆర్ ఫైల్ చేయడం ద్వారా జరిమానాలు, పన్ను నోటీసులు లేకుండా చూసుకోవచ్చు. 2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి మీరు పే స్లిప్, వడ్డీ సర్టిఫికేట్, పెట్టుబడి సంబంధిత పేపర్స్ వంటి డాకుమెంట్స్ రెడీ చేసుకోవాలి. ఐటీఆర్ ఫైల్ చేయ డం అంటే కేవలం ఫామ్ నింపడం కాదు, కొన్నిసార్లు చిన్న చిన్న తప్పులకి కూడా పెనాల్టీ కట్టాల్సి రావొచ్చు. ఇలా తప్పులు లేకుండా ఉండాలంటే కొని విషయాలు గుర్తుంచుకోవాలి. చాలా మందికి ఐటీఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ జూలై 31. మీరు ఈ డేట్ మిస్ అయితే రూ. 5 వేల వరకు జరిమానా కట్టాల్సి రావచ్చు. ఇంకా ఆలస్యం చేయడం వల్ల కొన్ని ట్యాక్స్ బెనిఫిట్స్ కోల్పోవచ్చు. ఈ సమస్యలన్నీ నివారించడానికి మీ ఐటీఆర్ టైంకి ముందే ఫైల్ చేయాలి. సరైన ఐటిఆర్ ఫామ్ సెలెక్ట్ చేసుకోక పోతే మీ ఐటీఆర్ క్యాన్సల్ కావచ్చు లేదా ప్రాసెసింగ్ ఆలస్యం కావచ్చు. ఉదా హరణకు మీకు జీతం వస్తుందా, రూ.50 లక్షల కంటే తక్కువ సంపాదిస్తున్నారా, షేర్స్‌పై ఇన్వెస్ట్ చేస్తుంటారా అయితే ఐటిఆర్1 ఫామ్ తీసుకోవాలి. ఈసారి, స్టాక్ మార్కెట్ నుండి ఉద్యోగులతో పాటు డబ్బు సంపాదించే వారు కూడా ఐటిఆర్-1 ఫామ్ నింపాల్సి ఉంటుంది. మీకు ఎ రకమైన ఆదాయం ఉన్న అంటే చిన్న మొత్తమైన లేదా పెద్ద మొత్తమైన ఐటీఆర్ ఫామ్‌లో ప్రకటించాలి. ఇందులో సేవింగ్స్ అకౌంట్, ఎఫ్‌డి డిపాజిట్లపై వడ్డీ, అద్దె ఆదాయం, డివిడెండ్‌లు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్ల లాభాలు తెలియజేయాలి. మీ ఆదాయం గురించి దాచడం లేదా మర్చిపోవడం చేస్తే పన్ను శాఖ మీకు నోటీసు జారీ చేయవచ్చు ఇంకా మీకు పెనాల్టీ విధించవచ్చు. ఐటీఆర్ ఫెయిల్ చేసే ముందు ఫారం 26ఎఎస్, అన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్మెంట్ (ఎఐఎస్) చెక్ చేయండి. ఈ ఫామ్ మీ సంస్థ లేదా బ్యాంక్ తగ్గించిన పన్నులు ఇంకా ఏడాదిలో ఆర్థిక లావాదేవీల గురించి సమాచారాన్ని అందిస్తుంది. దీనికి ఇంకా మీ ఐటీఆర్ మధ్య ఏదైనా తేడా ఉంటే ముందుగా చెక్ చేసుకోండి. ఈ చిన్న తప్పులు లేకుండా ఐటీఆర్ ప్రాసెసింగ్‌లో లోపాలు, జాప్యాలను తగ్గిస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.